18-9Pg1exHMNWJQEB.qxd:18-9Pg1exHMNWJQEB.qxd 1/1/02 7:28 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 231 పేజీలు: 12 వెల: 6.50



సిబిఐ నిద్రపోవడం లేదు.. కొంత టైం ఇద్దాం: సుప్రీం

మయన్మార్‌లో భారీ తుఫాన్: 226 మంది మృతి 4లో


# మహిళలకోసం ఒడిశాలో 'సుభద్ర యోజన'



**పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించిన ప్రధాని మోడీ**

**భువనేశ్వర్, సెప్టెంబరు 17:** ప్రధానిమోడీ పుట్టినరోజునాడు ఒడిశాలో పలు అభివృద్ధికార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. భువనేశ్వర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేటాయించిన ఇళ్లను ఆయన స్వయంగా సందర్శించారు. అక్కడి మహిళలతో మాట్లాడారు. ప్రధానిని ఒడిశాప్రజలు సాంప్రదాయ రీతిలో ఘనస్వాగతం పలికారు. వారి ఇంట్లోప్రధానమంత్రి పూజచేసారు. వారందించిన జగన్నాథుడి చిత్రపటాన్ని పాయసాన్ని స్వీకరించారు. ప్రధానివెంట ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝీ కూడా ఉన్నారు. మోడీ తన జన్మదినం రోజునే ఒడిశా మహిళలకోసం అక్కడి సర్కారు ప్రారంభించిన సుభద్ర యోజన పథకం ప్రారంభించారు. ఈ పథకం కింద ఎంపికయిన లబ్ధిదారులకు ఏటా రెండు వాయిదాల్లో ఐదువేల చొప్పున మొత్తం పదివేల రూపాయలు చెల్లిస్తారు. ప్రతి ఏటా రాఖీ పండగ రోజు ఒకసారి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మరోసారి ఈ చెల్లింపులు జరుగుతాయి. 21 సంవత్సరాలనుంచి 60 ఏళ్లలోపు మహిళలు ఈ పథకం కింద అర్హులు. ఈ పథకం కింద ఇప్పటికే 50 లక్షలమంది మహిళలు తమ పేర్లు నమోదుచేసుకున్నారు. గ్రామపంచాయతీ పట్టణ స్థానిక సంస్థల పరిధిలో అత్యధిక డిజిటల్ లావాదేవీలు నిర్వహించే వందమంది లబ్ధిదారులకు అదనప్రోత్సాహకంగా ఐదువందలు చొప్పున చెల్లిస్తారు. తన పర్యటనలో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన లబ్ధిదారులతో ప్రత్యేకించి ముచ్చటించారు. మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడిన ప్రధానిమోడీ వారి జీవితప్రయాణాలను ఆసక్తితో విన్నారు. ఒచిన్నారి ప్రధానిమోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పింది.

# దేశానికి ఇంధన స్టోరేజి కేపిటల్‌గా ఎపి

## సౌర, పవన విద్యుత్‌కు అధిక ప్రోత్సాహం

### ప్రజలకు నిర్విరామ విద్యుత్ ప్రభుత్వ లక్ష్యం: మంత్రి గొట్టిపాటి



మంగళవారం రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో మంత్రి గొట్టిపాటి

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిని దేశంలో ఎనర్జీ ఉత్పాదక రంగంలో ముందంజన ఉంచుతామని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రెన్యువబుల్ ఇన్వెస్టర్స్ మీట్ - 2024 లో గొట్టిపాటి పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం జాతీయ అంతర్జాతీయ ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు మానవ వనరుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ఎపిలో పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్‌ను అందించడమూ లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాము కీలక లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. దీనితో పాటు విద్యుత్ స్టోరేజి సాంకేతికత కూడా వినియోగిస్తామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 3.0 సంస్కరణలు అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ స్టోరేజి విధానంపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు. విద్యుత్ స్టోరేజికి ఆంధ్రప్రదేశ్‌ను కేరాఫ్ అడ్రెస్‌గా నిలిపే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను ఎనర్జీ క్యాపిటల్‌గా గుర్తింపు తీసుకొస్తామన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున బ్యాటరీ స్టోరేజి విదానం, పంప్డ్ హైడ్రో స్టోరేజి ఇతర అభివృద్ధి చెందిన విద్యుత్ స్టోరేజి సాంకేతికతను వినియోగిస్తామని చెప్పారు. రూఫ్‌టాప్ సోలార్, డీ-సెంట్రలైజ్డ్ మైక్రో గ్రిడ్ల ఏర్పాటుతో విద్యుత్ ఉత్పత్తిని ప్రజలకు మరింత చేరువచేసి, క్షేత్రస్థాయిలో ఇందన భద్రత పెంచుతామని వివరించారు.

# అక్టోబరు 1 నుంచి కొత్త మద్యం విధానం

## మంత్రివర్గ ఉపసంఘంతో చర్చించిన సిఎం చంద్రబాబు

## పేదవారికి ప్రయోజనం కలిగించే రీతిలో మద్యం పాలసీ

## లాటరీద్వారా ఆన్‌లైన్‌లో షాపుల లైసెన్స్‌ల జారీ



మంగళవారం కొత్త మద్యం విధానంపై మంత్రులతో సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన మద్యం విధానం అక్టోబరు నెల1 వతేది నుంచి అమలవుతుందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎపిలో నూతన మద్యం విధానంపై చర్చించేందుకు సిఎం చంద్రబాబుతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ విధానంపై మంత్రులు తమ అభిప్రాయాన్ని సిఎంకు వివరించారు. పేద వారికి ప్రయోజనం కలిగించే రీతిలో ఈ పాలసీ ఉంటుందన్నారు. గత ప్రభుత్వం మద్యం విధానం వలన అనేక మంది ప్రాణాలు కొల్పోయారన్నారు. ఇక గత ప్రభుత్వ విధానం ఇకపై ఉండదన్నారు. రాష్ట్రంలో నూతన మద్యం పాలసీని అమలు చేసే దిశలో ఆలోచన చేస్తూ, ఇందుకు సంబంధించిన పూర్వరంగం సిద్ధం చేసింది. ఈ క్రమంలో పలు ప్రతిపాదనలు వెలుగులోకి వచ్చాయి. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించి ఆన్‌లైన్‌లో లాటరీ ద్వారా షాపుల లైసెన్సులు జారీ చేయనునున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత ప్రభుత్వంలో మద్యం ప్రభుత్వం నిర్వమించారు. ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అవకాశం ఉంది. అటు ఇప్పటికే తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో కొత్తగా మద్యం విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిదమైంది. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించిన విధి విధానాలు కూడ ఖరారుచేసింది.

ఈ క్రమంలో బుధవారం మంత్రి మండలి సమావేశంలో కొత్త లిక్కర్ పాలసీపై పూర్తి స్థాయిలో చర్చించింది, నిర్ణయం తీసుకుంది. రేపు జరిగే మంత్రి వర్గ సమావేశంలో ఆ అంశంపై చర్చించి ఈ నెల 19వ తేదీని దీనికి సంబంధించిన ప్రకటన విడుదల చేయనున్నది కొత్త మద్యం పాలసీకి సంబంధించి ఇప్పటికే దశలవారీగా సమీక్షా సమావేశాలు గతంలో నిర్వహించారు. నేటి సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీపై మంత్రులకు, అధికారులను సమాచారం తీసుకున్నారు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రల్లో అమలులో ఉన్న మద్యం విధానాలపై అధ్యయనం చేశారు. అక్కడ ఏయే రకాల బ్రాండులు అమ్ముతున్నారు, ధరలు ఏ విధంగా ఉన్నాయి, మద్యం షాపుల నిర్వహణ ఎలా ఉంది తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరిగింది. అక్టోబర్ 1వ తేదీ నుండి రాష్ట్రంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీలో అమలు చేసిన విధి విధానాలను పూర్తిగా రద్దు చేసే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లో లాటరీద్వారా మద్యం షాపులు ప్రైవేటు వ్యక్తులకు కేటాయించే విధానాన్ని చంద్రబాబు సర్కార్ తీసుకురానుంది.

గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించింది. ప్రభుత్వమే సొంత మద్యం బ్రాండ్లనుతయారుచేసింది వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను ఉన్నతాధికారులు తెలిపారు. ఆరు రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారాన్ని అందజేశారు. పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై సిఎం పలు సూచనలు చేసినట్లు సమాచారం. అక్టోబరు 1 నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారంలోపు దీనిపై ప్రకటన వచ్చే అవకాశముంది. క్యాబినెట్ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం నూతన మద్యం విధానాన్ని ఖరారు చేయనున్నారు. అనంతరం అక్టోబర్ 1 నుంచి ఏపీలో కొత్త మద్యం విధానం అమలు కానుంది. కొత్త మద్యం విధానంపై కీలక విషయాలను మంత్రివర్గ

>>2



# బుల్డోజర్లు ఆపండి

## అక్టోబర్ దాకా కూల్చివేతలు వద్దు

## ప్రభుత్వ, రైల్వే ఆస్తులు, ఫుట్‌పాత్‌లు, జలవనరుల ఆక్రమణలను తొలగించ వద్దు

### -సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 17:** అప్పటికప్పుడు బుల్డోజర్ న్యాయంచేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇటీవలి కాలంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విచారణలో ఉన్న నేరగాళ్ల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను నడిపించే విషయంలో బాధితులకు ఉపశమనం ఇవ్వడం దేశస్థాయిలో మార్గదర్శకాల తయారీపై నేడు న్యాయస్థానం విచారణ చేపట్టింది. జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ వాదనలను విన్నతర్వాత అనధికారికంగా జరిపే ఇటువంటి బుల్డోజర్ చర్యలు

>>2

# వరద బాధితులకు ప్రత్యేక ప్యాకేజి

## ఇళ్లు కోల్పోయినవారికి తిరిగి కట్టిస్తాం

## ప్రతి ఇంటికి రూ. 25 వేలు ఆర్థిక సాయం

### విపక్షాలు విషం చిమ్మడం విచారకరం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపత్కర పరిస్థితులను, ఆర్థిక ఇబ్బందులను ఎదర్కొంటూ ముందుకు వెళ్తున్నామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. వరద బాధితులకు, ప్రభావితులకు ప్రత్యేక ప్యాకేజీని ఇస్తున్నామన్నారు. విశాఖ స్టీల్ ప్రాజెక్టు ఆంధ్రుల హక్కు అన్నారు. ఈ ప్రాజెక్టును కాపాడుకుంటామన్నారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. 179 సచివాలయాల పరిధిలో భారీ వర్షాలు కారణంగా ఇళ్లు కొల్పోయిన వారికి ఇళ్లు కట్టిస్తామన్నారు. ప్రతి ఇంటికి రూ. 25వేలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మొదటి అంతస్తులో ఉండే వారికి రూ. 10వేలు, ఇళ్లలోకి నీళ్లు వచ్చిన వారికి రూ. 10వేలు, చిరు వ్యాపారులకు రే. 25వేలు, చొప్పున ఇస్తామన్నారు. ఫిషింగ్ బోట్, నెట్ పాక్షికంగా డ్యామేజీ అయితే రూ. 9వేలు, పూర్తి డ్యామేజీ అయితే 20వేలు ఇస్తామన్నారు. సేరి కల్చర్‌కు రూ. 6వేలు, పశువులకు రూ. 50వేలు, వరికి ఎకరాకు రూ. 10వేలు ఇస్తామన్నారు. చెరుకు రూ. 25వేలు, డ్రాగెన్ ఫ్రూట్‌కు రూ. 35000 ఇస్తామన్నారు. అరటికి రూ35వేలు, పసుపుకు రూ. 35వేలు, కూరగాయలకు రూ. 25వేలు, బిటిల్‌వైన్(ద్రాక్ష)కు రూ. 75 వేలు, యామ్‌కురూ. 35వేలు, మిర్చికి రూ. 35వేలు, బొప్పాయికి రూ. 25వేలు, టమోటాకు రూ. 25 వేలు, జామకు రూ. 25వేలు, పూదోటలకు రూ. 25 వేలు, ఉల్లికి రూ. 25 వేలు, నిమ్మ, మామిడితోలకు రూ. 35వేలు, కాఫీ తోటలకు రూ. 25వేలు పరిహారం అందిస్తారు. ఇవి కాక పలు పంటలకు ప్యాకేజీ ప్రకటిస్తున్నామన్నారు. రూ. 40లక్షల టర్నోవర్ కంటే తక్కువ ఉన్న ఎంఎస్‌ఎంఇలకు రూ. 50వేలు ఇస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. రూ. 40లక్షల నుంచి 1.50కోట్లు టర్నోవర్ ఉన్న వాటికి రూ. లక్ష అందిస్తామన్నారు. వరదల్లో నష్టపోయిన చిన్న షాపుల యాజమానులకు రూ. లక్ష అందిస్తామన్నారు. అంతకన్నా ఎక్కువ టర్నోవర్ వున్న వాటికి రూ. 1.50లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు.

టూ వీలర్లకు రూ. 3వేలు, ఆటోలకు రూ. 10వేలు, ఎంతఖర్చయిన తోపుడు బండ్లకు కొత్తవి ఇస్తామన్నారు. చేనేత కార్మికులకు రూ. 25వేలు, పాక్షికంగా నష్టపోతే రూ. 10వేలు ఇవ్వనున్నామన్నారు. చేపల చేరువులు నష్టపోతే హెకార్టుకు రూ. 15వేలు అందిస్తామన్నారు. 10రోజుల్లో విజయవాడ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకుని వచ్చామన్నారు. విజయవాడను ఫైల్ ప్రాజెక్టుగా తీసుకుంటామన్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో బోట్ల ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించే కుట్రకు కొందరు ప్రయత్నించారు. వారికి చట్టం,

>>2



మంగళవారం హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా సాగిన గణేశుని శోభాయాత్ర దృశ్యం

# హైదరాబాద్‌లో వైభవంగా గణేశ నిమజ్జనం

**హైదరాబాద్ (పంజాగుట్ట) ,సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** వెళ్లిరావయ్య గణపయ్య, మళ్ళీ రావయ్యా లంబోదరా అంటూ ఖైరతాబాద్ సప్తముఖ మహాగణపతిని భక్తులు గంగమ్మ ఒడికి సాగనంపారు. అశేషభక్తుల పూజలందుకున్న బడా గణేషుడి నిమజ్జనం దిగ్విజయంగా పూర్తి చేశారు. శోభాయాత్ర అద్యంతం కనులవిందుగా సాగింది. మహాగణపతికి అడుగడునా భక్తులకు నీరాజనం పలికారు. భారీ విఘ్రానాధితిని హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయడంతో మహాఘట్టం సంపూర్ణమైంది. గత పదకొండు రోజుల నుండి లక్షలాదిగా భక్తులు కొలిచిన ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా, ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఒక ప్రణాళిక ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు

>>2

# భారీ వర్ష సూచన

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మళ్లీ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తాజాగా వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళా ఖాతం ఆగ్నేయ దిశగా వాయుగుండం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. నేడు, రేపు, ఎల్లుండి, ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వానలు పడతాయని ప్రకటించింది.

పలుచోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వాన పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 30-40 కి.మీల వేగంతో ఈదురు గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు అలర్ట్‌గా ఉండాలని స్పష్టం చేశారు. ఇప్పటికి శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుడి అతి తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి.

## ప్రకాశం బ్యారేజ్

# ఇంకా బయటకురాని బోట్లు

## తొలగింపు పనులు పరిశీలించిన మంత్రులు అనిత, నిమ్మల

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్ల తొలగింపును మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత పరిశీలించారు. ఇంజనీర్లను బోట్ల తొలగింపు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన బోటు తొలగింపు విధానాలను హోంమంత్రి వంగలపూడి అనితకి వివరించారు నిమ్మల. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ జత్వానీ కేసులో ఎవరినీ బలిపశువులను చేయడం లేదు. గత ప్రభుత్వంలో బలి పశువులను చేసారు. బోట్ల తొలగింపునకు అన్నిరకాల సహకారం అందిస్తాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను వినియోగించుకోవచ్చు. అనలిస్టులు టివిల ముందు మాట్లాడేటప్పుడు ఆలోచించారు. వందల బోట్లు కట్టేసి ఉంటే ఈ మూడు ఎందుకొచ్చాయని వ్యాఖ్యానించారు. ఇక జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఇంజినీర్లుతీవ్రంగా శ్రమిస్తున్నా బోట్లు భారీగా ఉండటంతో బోటు బయటకు రావడం లేదు.

తొలుత క్రేన్లతో ఎయిర్ బెలూన్లతో లేపేందుకు యత్నించినా ఫలితం రాలేదు. బోట్లు భారీగా ఉండటంతో డైవింగ్ టీంతో కట్ చేసేందుకూ సాధ్యపడటం లేదు. అబ్బులు టీం సైతం పలు విధాలుగా ప్రయత్నించినా బోటు బయటకు రాలేదు. సిఎం చంద్రబాబు, లోకేష్ సమీక్షిస్తూ ఏజన్సీకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి వెలికి తీయాలని ఆదేశించారని, ఒక్కో బోటు 80-100 టన్నుల బరువు ఉంటుందని నిపుణులు చెప్పినట్లు ఆయన అన్నారు. అధికారులు, ఇంజినీర్లు చేసే కొత్త ప్లాన్‌తో ఇవాళ బోట్లు వెలికితీత కొలిక్కి వస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బిసి పారిశ్రామికవేత్తలకు చేయూత

**వారి వత్తినైపుణ్యాలు మెరుగు పరచడానికి విశ్వకర్మ పథకం**

**బిసిల ఆర్థికాభివద్ధికి సమగ్ర ప్రణాళిక**

**బిసి కొర్పోరేషన్‌కు పునరుద్ధరణ చర్యలు**

**-సిఎం చంద్రబాబు**

**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** బిసిల నుంచి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకుని వస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. సచివాలయంలో మంగళవారం బిసి సంక్షేమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంటర్‌ప్రైనర్ డెవలప్‌మెంట్ ప్రోగామ్స్‌ను రూపొందిస్తామన్నారు. బిసి-ఎలో ఉన్నత అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధికి స్కీమ్ ఫర్ ఎకానిమిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ డీనోటిఫైడ్. సెమినోమాడిక్ ట్రైబ్స్(సీడ్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. కేంద్రం ప్రభుత్వం అనుసంధానంతో చేపట్టామన్నారు. బిసిల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచి పిఎం- విశ్వ కర్మ పథకం వర్తింపచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కులాల వారిగా తలసరి ఆదాయం ఆధారం బిపిఎల్ కుటుంబాలను గుర్తించి వారి ఆర్థికాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో 68 కాపుభవనాలకు అనుమతులు మంజూరు చేయగా, వాటిలో నిర్మాణం చేట్టి అసంపూర్తిగా నిలిచిపోయిన 2 భవనాలను పూర్తి చేయడానికి రూ. 2.36కోట్లు విడుదల చేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. మిగిలిన 66 కాపు భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. జాతీయ బిసి కార్పోరేషన్ నుంచి ఏటా రూ. 100కోట్లు రాబట్టడానికి అవసరమైన మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తామన్నారు. బిసి ఉపకులాల, ఎక్కడెక్కడ నివసిస్తున్నారు. వంటి వివరాలను తెలుసుకునేందుకు సర్వే నిర్వహిస్తామన్నారు. బిసి కార్పోరేషన్‌ను పునరుద్ధరించే ఆలోచన చేస్తున్నారు. అనుసరణ జౌళీ, చేనేత రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తామన్నారు. జౌళీ, చేనేత రంగాల అబివృద్ధికి ఆర్థిక రాయితీలతో పాటు. ఆయా రంగాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తామన్నారు.

**బిసిలకు పెద్దపీట : మంత్రి సవిత**

బిలకు పెద్దపీట వేయనున్నట్లు రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళీ శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. మంగళవారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో బిసిలు పూర్తిగా చితికిపోయారన్నారు. సిఎం నారా చంద్రబాబు రాకతో బిసిలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సచివాలయంలో బిసి కారొ ్రేషన్, ఈడబ్ల్యూఎస్‌పై సమీక్షా సమావేశం జరిగిందన్నారు. ఈ సందర్భంగా

>>2



మంగళవారం న్యూఢిల్లీలో 8వ జలవరోత్సవాలను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## దండి కుటీర్‌ను సందర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్రతో ఏర్పాటు చేసిన దండి కుటీర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ - 2024 లో పాల్గొనేందుకు గుజరాత్ లోని గాంధీనగర్ కు వెళ్లిన సిఎం చంద్రబాబును దండి కుటీర్‌ను సందర్శించాలని ప్రధాని మోడీ సూచించారు. మహాత్మా గాంధీ జీవిత విశేషాలను అత్యాధునిక టెక్నాలజీతో, అరుదైన చిత్రాలతో ఏర్పాటు చేసిన దండి కుటీర్ గురించి ప్రధాని మోడీ ద్వారా తెలుసుకున్న సిఎం చంద్రబాబు రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అనంతరం సందర్శించి కాసేపు అక్కడ గడిపారు. సందర్శకుల పుస్త కంలో తన అభిప్రాయాలను సీఎం చంద్రబాబు రాశారు. గాంధీజీని స్మరించుకుని ఆయన స్మృతికి నివాళులర్పించారు. దండి కుటీర్ సందర్శన తన జీవితంలో మరపురాని ఘటనగా గుర్తిండి పోతుందని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు.

గాంధీజీ జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలు తెలుసుకునేలా దండికుటీర్ ఉందని అభిప్రాయపడ్డారు. అనంతరం సిఎం చంద్రబాబు గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్ ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో తేనేటి విందుకు హాజరయ్యారు. భారతదేశపు రాజకీయాల్లో విజనరీ లీడర్‌గా అభివృద్ధి పాలకుడిగా చంద్రబాబు నాయుడు తనకు ఎప్పటి నుండో స్ఫూర్తిగా ఉన్నారని గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ కొనియాడారు. భూపేంద్ర పటేల్ ఆతిధ్యానికి సిఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వానికి సంబంధించి పలు ప్రభుత్వ పాలసీలపై గుజరాత్ సిఎంతో ఎపి సీఎంతో చర్చించారు. అనంతరం అమరావతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బయలుదేరారు.

## ప్రభుత్వానికి 100 రోజులు పూర్తి

### నేడు ఎన్డీఎ శాసనసభా పక్ష సమావేశం

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశం గురువారం మంగళగిరిలోనిసీకే కన్వెన్షన్ లో జరగనుంది. ఈ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి హాజరయ్యే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, లోటు పాట్లపై చర్చించనున్నారు. ఎన్డీఏ శాసనసభా పక్ష నేతలు. ఈ నెల 20 నుంచి 26 వరకు ఎమ్మెల్యేలు ఇంటింటికి వెళ్లి తమ పాలనను ప్రజలకు వివరించడంపై ఆలోచన చేయనున్నారు. రేపు సికె కన్వెన్షన్ మంగళగిరిలో నిర్వహిస్తున్న ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి 164 మంది ఎన్డీఏ మిత్ర పక్ష శాసన సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 875796
2nd Prize Rs.7000/- 55592
3rd Prize Rs.3500/-
13585 22526 22986 27122 43880
53731 66497 73234 85123 88025
4th Prize Rs.200/-
1115 1261 1946 3486 4551
7206 7705 7770 9490 9675
5th Prize Rs.100/-
0301 0460 1211 2876 5917
6046 7528 7952 8194 9238
6th Prize Rs.50/-
0016 1045 2151 3928 5576 7509
0096 1068 2478 3949 5643 7754
0130 1216 2534 4011 5831 7811
0143 1317 2669 4215 5882 8751
0177 1338 2772 4297 5952 8865
0208 1400 2788 4321 5992 9067
0278 1446 2836 4428 6313 9106
0284 1457 2862 4457 6360 9119
0305 1465 2904 4584 6538 9130
0428 1570 3092 4707 6674 9180
0494 1595 3117 4791 6681 9425
0806 1647 3187 4849 6976 9486
0808 1776 3236 5055 7011 9566
0821 1867 3462 5143 7259 9608
0867 2064 3588 5230 7271 9774
0909 2118 3609 5256 7411
0958 2136 3713 5413 7426

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 030874
2nd Prize Rs.7000/- 93161
3rd Prize Rs.3500/-
05788 10644 14324 30181 55076
59356 61998 67036 78807 80901
4th Prize Rs.200/-
0542 2437 4567 4669 5503
5714 6313 7491 8114 9812
5th Prize Rs.100/-
1116 1185 1760 3056 3976
6035 7477 8735 9505 9917
6th Prize Rs.50/-
0002 2019 3828 5401 6932 8651
0060 2093 3847 5959 7227 8685
0268 2141 3865 5990 7304 8692
0335 2289 3870 6116 7320 8701
0400 2432 3898 6117 7593 8848
0625 2440 3955 6131 7611 9178
0767 2629 3990 6133 7679 9230
0807 2659 4052 6143 7700 9253
0844 2678 4114 6159 7811 9444
1192 2937 4177 6223 7826 9666
1206 2972 4204 6228 7917 9695
1486 3058 4721 6479 8230 9743
1518 3409 4765 6526 8277 9762
1743 3654 4766 6534 8301 9980
1805 3690 5072 6828 8324 9990
1824 3733 5095 6884 8384
1985 3790 5157 6905 8602

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 058649
2nd Prize Rs.7000/- 01950
3rd Prize Rs.3500/-
04109 06728 13062 14418 21796
22668 34075 34991 37277 94265
4th Prize Rs.200/-
2041 3285 3445 3964 6987
7394 7945 8145 9104 9470
5th Prize Rs.100/-
0056 0934 1299 4376 4479
5252 5714 7347 8029 8230
6th Prize Rs.50/-
0017 2000 3446 5277 6547 8108
0042 2078 3657 5284 6582 8125
0111 2111 3790 5362 6809 8147
0122 2125 3794 5469 6863 8158
0175 2139 3833 5492 7028 8300
0376 2168 4114 5551 7058 8926
0465 2178 4509 5842 7268 9478
0541 2268 4640 5941 7408 9526
0780 2286 4713 6231 7453 9611
0984 2484 4838 6282 7485 9644
1072 2540 4895 6296 7525 9747
1089 2705 4980 6303 7619 9837
1522 2834 5085 6318 7622 9937
1600 2851 5102 6355 7642 9941
1617 3178 5138 6378 7850 9956
1762 3268 5201 6386 7851
1764 3298 5241 6405 8009

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 446851
2nd Prize Rs.7000/- 60240
3rd Prize Rs.3500/-
00875 30919 31519 32111 38925
41423 45484 67140 79782 86678
4th Prize Rs.200/-
1464 1837 2443 3844 3891
4653 7514 7663 8530 8940
5th Prize Rs.100/-
1634 1747 2803 4725 4808
5054 9208 9378 9537 9587
6th Prize Rs.50/-
0017 1891 3213 4204 6230 8663
0064 1904 3457 4240 6308 8665
0229 2008 3466 4312 6309 8765
0594 2218 3564 4409 6574 8832
0749 2397 3577 4535 6585 8871
0914 2400 3581 4609 6870 9097
0974 2429 3619 4610 7059 9117
0985 2710 3644 4866 7159 9354
1138 2746 3774 5188 7303 9523
1227 2859 3834 5237 7324 9569
1311 2878 3904 5281 7376 9689
1404 2945 4063 5385 7483 9753
1760 2965 4086 5391 7645 9845
1860 3016 4128 5659 7763 9910
1868 3049 4149 5871 7992 9958
1871 3121 4181 5882 8265
1887 3135 4188 6039 8301

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 829768
2nd Prize Rs.7000/- 90530
3rd Prize Rs.3500/-
01778 08154 13118 16244 53272
65081 65749 67980 79510 91546
4th Prize Rs.200/-
0018 0634 0948 0994 1615
2083 2307 4027 4620 6283
5th Prize Rs.100/-
1419 5398 5553 5715 7090
7182 9033 9435 9751 9756
6th Prize Rs.50/-
0031 1995 4043 5254 6493 8369
0169 2146 4099 5372 6495 8628
0182 2259 4135 5530 6608 8779
0313 2271 4242 5602 7098 8784
0317 2305 4257 5606 7139 8948
0366 2426 4268 5659 7203 9004
0383 2682 4317 5673 7211 9021
0395 2697 4326 5674 7232 9094
0506 2768 4439 5689 7296 9096
0537 2918 4487 5751 7513 9135
0733 2999 4505 5757 7550 9523
0829 3113 4581 5799 7721 9612
0848 3464 4593 5958 7760 9675
1269 3605 4816 6239 7819 9676
1509 3865 4933 6329 7856 9745
1600 3991 5047 6363 8042
1732 4014 5244 6483 8263

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 566113
2nd Prize Rs.7000/- 02966
3rd Prize Rs.3500/-
00568 11493 15448 15882 16315
37254 71907 79992 85224 85607
4th Prize Rs.200/-
0071 0874 1623 3046 3949
5427 6277 7575 7785 9674
5th Prize Rs.100/-
1873 1999 2476 2829 3068
3363 6318 6778 8649 8872
6th Prize Rs.50/-
0041 1996 3744 5298 7155 8615
0131 2319 3798 5403 7242 8643
0132 2490 4065 5435 7272 8645
0162 2569 4146 5505 7293 8703
0223 2744 4243 5519 7297 8796
0424 2794 4286 5662 7463 8848
0450 2826 4336 5789 7578 9242
0739 2944 4362 6030 7625 9307
0886 2963 4405 6213 7745 9322
1149 3023 4508 6242 7783 9384
1210 3042 4553 6299 7828 9550
1234 3096 4726 6311 7908 9620
1354 3266 4784 6699 7934 9709
1393 3434 4840 6969 7969 9713
1673 3435 4941 6979 7974 9921
1683 3703 5113 7005 8163
1701 3718 5258 7104 8495

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 772616
2nd Prize Rs.7000/- 98751
3rd Prize Rs.3500/-
07869 16058 20829 21120 60085
62452 62456 75238 81552 90159
4th Prize Rs.200/-
0013 2565 3966 4009 4600
4625 6427 6632 7759 8573
5th Prize Rs.100/-
0594 2751 4929 5825 6191
7037 7467 7751 9439 9884
6th Prize Rs.50/-
0180 2140 3212 4700 5844 8034
0199 2145 3219 4775 5915 8117
0222 2308 3224 4820 6009 8254
0382 2448 3290 4832 6121 8302
0384 2536 3338 4853 6139 8392
0411 2697 3382 4911 6213 8630
0452 2702 3409 4991 6318 8836
0484 2821 3464 5059 6438 8884
0536 2829 3706 5263 6475 9046
0823 2874 3820 5365 6936 9129
0981 2895 3827 5429 7024 9370
1228 2941 4135 5522 7274 9404
1366 2970 4232 5568 7394 9493
1576 2978 4398 5582 7456 9746
1667 2999 4499 5643 7530 9910
1691 3025 4585 5730 7665
1917 3114 4609 5792 7679

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 175198
2nd Prize Rs.7000/- 65932
3rd Prize Rs.3500/-
02366 07892 08890 11255 26533
56812 59926 71203 77404 96921
4th Prize Rs.200/-
0294 0614 1391 5604 5795
6249 7287 7383 8543 8825
5th Prize Rs.100/-
0019 1429 2075 5570 6377
7562 7744 8016 8467 9362
6th Prize Rs.50/-
0022 1961 3606 5024 6164 7885
0051 2102 3614 5044 6577 8098
0404 2135 3661 5068 6639 8127
0486 2153 3852 5201 6658 8310
0682 2158 4015 5239 6966 8575
0828 2213 4030 5256 7005 9168
0888 2246 4136 5316 7099 9312
0960 2543 4445 5436 7124 9328
1134 2550 4450 5441 7329 9372
1337 2589 4562 5539 7346 9380
1424 2871 4574 5576 7408 9511
1457 3039 4651 5664 7460 9605
1553 3110 4730 5687 7483 9811
1652 3247 4755 5740 7571 9941
1762 3334 4806 5799 7574 9977
1801 3345 4989 5832 7708
1892 3586 5017 5886 7758

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 957239
2nd Prize Rs.7000/- 67863
3rd Prize Rs.3500/-
09594 09783 18842 31389 32171
49675 52890 53432 94504 97838
4th Prize Rs.200/-
3285 4826 4960 5386 5509
5744 7295 8298 9541 9554
5th Prize Rs.100/-
0590 1963 3260 3900 4574
5448 5865 6144 7678 9139
6th Prize Rs.50/-
0015 1832 3305 4685 5964 7336
0221 1869 3333 4743 6040 7378
0380 2003 3360 4881 6047 7448
0837 2020 3395 4911 6088 7841
0891 2099 3556 5148 6107 8146
1057 2102 3751 5280 6168 8188
1114 2130 3823 5327 6342 8633
1144 2145 3837 5343 6563 8760
1250 2223 3844 5373 6630 8784
1292 2251 3860 5374 6678 9057
1615 2306 3888 5502 6795 9119
1665 2438 4165 5646 7002 9553
1691 2446 4181 5676 7049 9641
1698 2563 4342 5686 7144 9914
1704 2850 4356 5710 7217 9942
1767 3183 4462 5898 7264
1822 3294 4616 5939 7285

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 657246
2nd Prize Rs.7000/- 81245
3rd Prize Rs.3500/-
13940 24383 24691 35554 46862
57675 68432 79154 81620 92355
4th Prize Rs.200/-
1031 1825 2029 2976 3145
4275 5016 8194 8743 9909
5th Prize Rs.100/-
0448 3192 3542 5137 5446
5682 6353 7923 9077 9558
6th Prize Rs.50/-
0018 1884 3923 5635 7689 8789
0199 2026 4283 5639 7713 9055
0229 2386 4348 5867 7807 9089
0273 2434 4502 5873 7808 9284
0549 2448 4613 6162 7810 9357
0703 2555 4618 6199 7868 9436
0803 2664 4672 6525 7931 9439
0999 3075 4746 6576 8007 9450
1033 3172 4813 6658 8067 9607
1208 3233 4844 6944 8172 9749
1236 3379 5038 7000 8324 9912
1284 3496 5056 7006 8397 9940
1448 3571 5113 7241 8427 9947
1532 3610 5204 7259 8538 9987
1681 3675 5430 7269 8704 9995
1830 3825 5525 7461 8752
1866 3921 5571 7536 8766

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 745797
2nd Prize Rs.7000/- 56932
3rd Prize Rs.3500/-
12407 23204 23729 34276 45219
56504 67291 78407 89263 91251
4th Prize Rs.200/-
1587 1931 6533 6569 7701
7788 8646 9376 9478 9605
5th Prize Rs.100/-
1076 1359 2041 2199 2937
4189 4341 5232 6875 8021
6th Prize Rs.50/-
0168 1833 3148 4845 6205 8152
0285 1989 3185 5210 6592 8165
0375 2113 3284 5284 6692 8192
0417 2272 3302 5295 6832 8261
0475 2305 3703 5405 6857 8298
0527 2350 3796 5411 6968 8420
0550 2351 3840 5504 7049 8628
0656 2370 3843 5641 7167 8641
0792 2686 3850 5705 7244 9001
0903 2825 3888 5803 7354 9019
1103 2946 4006 5804 7378 9258
1172 2953 4008 5857 7385 9267
1194 3051 4215 5921 7591 9309
1478 3058 4290 5943 7691 9645
1622 3061 4345 5966 7971 9834
1652 3095 4715 6009 8027
1687 3116 4742 6034 8072

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 127608
2nd Prize Rs.7000/- 71579
3rd Prize Rs.3500/-
00804 10465 11579 12214 19719
37391 54780 84475 92613 98628
4th Prize Rs.200/-
0595 1131 3831 4968 6764
7503 7796 9088 9943 9962
5th Prize Rs.100/-
1779 2188 2765 2973 4121
6010 7071 8114 8381 8696
6th Prize Rs.50/-
0059 1629 3044 4974 7004 8786
0143 1702 3148 5263 7077 8823
0256 1756 3594 5617 7103 8854
0319 1801 3655 5716 7499 9094
0380 1908 3941 5749 7507 9123
0437 1983 4035 5913 7615 9184
0500 2205 4062 5968 7749 9305
0618 2240 4143 6144 7777 9311
0666 2385 4227 6173 7811 9352
0763 2531 4336 6196 7852 9382
1149 2545 4402 6217 7885 9425
1271 2636 4634 6445 8108 9495
1301 2643 4744 6585 8159 9510
1375 2782 4833 6623 8311 9741
1395 2946 4855 6901 8456 9846
1431 2949 4913 6922 8522
1587 3036 4957 6966 8669


# కొత్త మద్యం విధానం

>> ఉపసంఘం మీడియా సమావేశంలో వెల్లడించింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులైన మంత్రులు కొల్లురవీంద్ర నాదెండ్ల మనోహర్, సత్యప్రసాద్, కొండవల్లి శ్రీనివాస్‌లు సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. 6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించామని వారు తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు ఇస్తామన్నారు. కొత్త మద్యం పాలసీని రేపు కేబినెట్ ముందుపెడతామన్నారు. గత ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. మద్యం రేట్ పెరగడంతో పేదలు గంజాయికి అలవాటుపడ్డారన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తామని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది. ఏపీలో మద్యం విధానంపై ఏర్పాటైన సబ్ కమిటీ అయిదుగురు మంత్రులతో సిఎం ఏర్పాటు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గతంలో మద్యం వ్యవస్థను వారి గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేశారని ఆయన అన్నారు. 70 శాతం మందితో ఎస్ఇబి అని పెట్టి ఎన్‌ఫోర్స్ మెంట్ లేకుండా చేశారన్నారు. ప్రభుత్వ షాపుల్లో జే బ్రాండ్‌లను మాత్రమే అందుబాటులో నుంచి విచ్చలవిడిగా దోచేశారని ఆరోపించారు. మద్యపాన నిషేధం అని దశలవారీగా ఎత్తేస్తామని చెప్పి పదేపదే మాటమార్చరన్నారు. విపరీతమైన రేట్లు పెట్టి సామాన్యులను అప్పులు పాలు చేశారని సామాన్యుల ఆధాయాన్ని దోపిడీ చేశారని విమర్శించారు. ఈ దోపిడీ ఆదాయం వారి జేబుల్లో వెళ్లిపోయిందని అర్హత లేని వ్యక్తిని డిప్యూటేషన్‌పై తెచ్చి దోచేశారని ఆరోపించారు. నాశిరకం అయిన బ్రాండ్స్ తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకున్నారని, చాలామంది అనారోగ్యం పాలయ్యి చాలామంది మృత్యువాత పడ్డారని అన్నారు. డిస్టలరీల వ్యవస్థను మొత్తం వారి చేతుల్లోకి తీసుకున్నారు. షాపులలో రూ 150ది ఉందా, రూ. 200ది ఉందా అని అడగాల్సి వచ్చింది.

నాసిరకం మద్యంతాగలేక నాటుసారా, ఎన్‌డీపీఎల్ లకువెళ్లిపోయారు తెలంగాణ, తమిళనాడు, ఒడిశా నుండి ఎక్కువ మద్యం రాష్ట్రానికి వచ్చింది. 1994 తరువాత ఎపిలో పాలసీ దేశానికే ఆదర్శం అయ్యింది. ఇప్పుడు ఆరు రాష్ట్రాలకు వెళ్లి అక్కడ పాలసీ, టాక్సేషన్ విధానంపై అధ్యయనం చేశాం. కల్లుగీత కార్మికులకు 10 శాతం షాపులు ఇస్తామని చెప్పాము. ఈరోజు నాల్గవ సమావేశం అయ్యింది. రేపు క్యాబినెట్ ముందు మా ప్రతిపాదనలను సరసమైన ధరలకు నాణ్యంమైన మద్యం అందించాలని నిర్ణయించాం. రేట్లు పెంచడం వల్ల చాలా మంది గంజాయికి, డ్రగ్స్‌కు డైవర్ట్ అయ్యారు. మరోవైపు మద్యం నియంత్రణకు కొంత ఫండింగ్ ఇవ్వాలని నిర్ణయించాం. అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో వైభవంగా గణేశ నిమజ్జనం

>> తీసుకోవడంతో అనుకున్న సమయానికే నిమజ్జనం గావించారు. వేలాది మంది భక్తులు జయజయధ్వానాలు చేస్తుండగా ఎన్టీఆర్ మార్గ్‌లోని 4వ నంబర్ క్రేన్‌వద్ద బడా గణేశుడి నిమజ్జనం చేశారు. అంతకు ముందు ఉత్సవ కమిటీ సభ్యులు ఉదయం ఆరు గంటలకే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆతర్వాత ప్రారంభమైన మహా గణపతి శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది. మార్గమధ్యంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చేయడంలో అధికారులు సఫలీకృతమవడంతో మధ్యాహ్ననికే హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకుంది. శోభాయాత్ర మార్గమధ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హుసేన్‌సాగర్‌లో నీరు ఎక్కువగా ఉండడంతో తొలిసారి ఖైరతాబాద్ మహా గణపతి పూర్తిగా నిమజ్జనం కావడాన్ని భక్తులు కళ్లారా తిలకించారు. శోభాయాత్ర మొత్తం 7 గంటల 40 నిమిషాల్లో పూర్తయింది.

ఈ ఏడాది ఖైరతాబాద్ గణపతి ఏర్పాటు దగ్గర నుంచి నిమజ్జనోత్సవం వరకు ఎన్నో రికార్డులు సృష్టించిందని చెప్పవచ్చు. మొట్ట మొదటిసారిగా 70 వసంతాలు పూర్తి చేసుకోవడం, ప్రపంచ వ్యాప్తంగా మరెక్కడా చేయనివిధంగా 70 అడుగుల మట్టి వినాయకుడిని నిమజ్జనం చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఈసారి సంపూర్ణంగా నిమజ్జనం కావడం మరో విశేషమైతే 1982 లో నిమజ్జనంలో అప్పటి సిఎం టంగుటూరి అంజయ్య హెలికాప్టర్‌లో పూలవర్షం కురిపించగా ఇన్ని ఏళ్ళ తర్వాత 2024లో సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పాల్గొనడం మరో విశేషంగా భక్తులు గుర్తు చేసుకున్నారు.

## ప్రత్యేక ప్యాకేజి

>> కాలం గట్టి సమాధానం చెబుతుందన్నారు. ప్రజలు టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. రాబోయే మన జీవితంలో టెక్నాలజీ వలన మార్పులు వస్తాయన్నారు.అందుకే ప్రతి ఒక్కరు సెల్ ఫోన్ వాడకం ద్వారా తమ పనులన్ని అయ్యే విధంగా శ్రీకారం చూడతామన్నారు.

## రహదార్లను 100రోజుల్లో గుంతలు లేకుండా తీర్చిదిద్దండి

### - సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

**సచివాలయం,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రహదార్లను గుంతలు లేని రహదార్లుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆర్ అండ్ బి శాఖాధికారులను ఆదేశించారు, విద్య,ఉన్నత విద్య,మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, అటవి, పర్యావరణ,శాస్త్ర సాంకేతిక, గృహ నిర్మాణం, మహిళా శిశు, గిరిజన, యువజన సంక్షేమ శాఖల్లో 100రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన ఆశాఖల కార్యదర్శులతో సమీక్షించారు.ఆర్ అండ్ బి శాఖపై జరిగిన సమీక్షలో 100రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద అన్ని రహదార్లను గుంతలు లేని రహదార్లుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.రోడ్లపై గుంతలు సరిచేశాక సంబంధిత ఎఇ,డిఇఇ,ఇఇ,ఎస్ఇల నుండి వారి ప్రాంతంలోని రహదార్లుకు సంబంధించి గుంతలు లేవని సర్టిఫికేట్లు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు.రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ టెండర్ల ప్రక్రియను ప్రారంభించి టెండరు ఖరారు కాగానే గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 100రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద లక్షా 25వేల గృహాలను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ వర్చువల్‌గా పాల్గొని చెప్పారు.

అనంతరం పౌర సరఫరాలు,గిరిజన,మహిళా శిశు సంక్షేమ,యువజన సంక్షేమ శాఖలకు సంబంధించి 100రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌ఆయా శాఖల కార్యదర్శులతో చర్చించారు.సమావేశంలో రాష్ట్ర ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్,పౌర సరఫరాల శాఖ కమీషనర్,సెర్ప్ సీఈఓ వీరపాండ్యన్,ఎంఎయుడి జాయింట్ సెక్రటరీ రామ్‌మోహన్ పాల్గొన్నారు.అటవీ పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, గిరిజన,మహిళా శిశు సంక్షేమ శాఖల కార్యదర్శులు కె.కన్నబాబు, సూర్యకుమారి,శాఫ్ ఎండి గిరిషా వర్చువల్‌గా పాల్గొన్నారు.

## బుల్డోజర్లు ఆపండి

>> అక్టోబరు ఒకటవ తేదీవరకూ నిలిపివేయాలని వెల్లడించింది. మరోవైపు వీటిని ఆపితే ఆక్రమణల తొలగింపు ఆలస్యమవుతుందన్న ప్రభుత్వ భయాలను కొట్టిపారేసింది. వచ్చే విచారణ తేదీవరకూ మీ చర్యలను ఆపమని మేం కోరినంతమాత్రాన కొంపలేమీ మునిగిపోవు అని జస్టిస్ బిఆర్‌గవాయి, కెవివిశ్వనాథన్ వ్యాఖ్యానించారు. ఈనెలలో ఇప్పటికే రెండుసార్లు వివిధ రాష్ట్రాలుచేపట్టిన బుల్డోజర్ చర్యలపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ ప్రాక్టీస్‌ను హీరోయిజంగా చూపే ప్రయత్నంచేయవద్దని హెచ్చరించింది. తమ అనుమతులు లేకుండా ఎటువంటి కూల్చివేతలు చేపట్టవద్దని తేల్చిచెప్పింది. దీనిపై ఎన్నికల కమిషన్‌కు కూడా నోటీసులు జారీచేస్తామని తెలిపింది. మహారాష్ట్ర, జార్ఖండ్, జమ్ముకాశ్మీర్, హరియాణాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో ఈసీకి నోటీసులు ఇస్తామని చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ రాష్ట్రాల్లో చాలాచోట్ల బిజెపి అధికారంలో ఉంది. అదే సమయంలో బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు నీటివనరుల ఆక్రమణల తొలగింపు విషయంలోమాత్రం తమ ఆదేశాలు వర్తించవని తెలిపింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే పియుసింగ్‌లు వాదనలు వినిపించారు. ఇప్పటికే ఈనెల 2వ తేదీ జరిగిన వాదనల్లో దేశంలో ఎక్కడా ఈతరహా చర్యల్లో మార్గదర్శకాలను పాటించడంలేదని పేర్కొన్నారు. ఈకేసులో ప్రధాన పిటిషనర్‌గా జమాత్ ఉలేమా హింద్ వ్యవహరిస్తోంది. కూల్చివేతలకు ముందు కనీసం 40 నుంచి 60 రోజులు ముందుగా నోటీసులు జారీచేయాలని చట్టవనయతిరేక కూల్చివేతలకు సదరు అధికారులను బాధ్యులను చేయాలని ఆ సంస్థ సుప్రీంకు నివేదించింది. యుపి ప్రభుత్వం తరపునసొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

## పారిశ్రామికవేత్తలకు చేయూత

>> పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న రూ.110కోట్ల డైట్ చార్జీల బకాయిలు విడుదలకు నిర్ణయం,రూ.20.52కోట్ల కాస్మోటిక్ చార్జీల బకాయిల విడుదల నిర్ణయం,వసతి గృహాల్లో సాధారణ మరమ్మత్తులకు రూ.10కోట్లు విడుదల .. ప్రీ మెట్రిక్,పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల నిమిత్తం కేంద్రం వాటా రూ.133.78కోట్లతో పాటు రాష్ట్ర వాటాగా రూ.89.18కోట్లు విడుదల నిర్ణయం.చట్ట సభలో బిసిలకు ప్రాతినిద్యం పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.100మంది అభ్యర్ధులతో ఐఎఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు,రాష్ట్రంలోని అన్ని బిసి గురుకుల విద్యాలయాల్లో సిసీ కెమెరాలు ఏర్పాటు సీసి కెమెరాలను ఆర్టీజిఎస్‌కు అనుసంధానంచేసి నిరంతరం మోనటరింగ్‌చేస్తాం. రాష్ట్రంలో 5చోట్ల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటుచేస్తాం...ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన గురుకుల విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికోర్సులునేర్పిస్తామని మంత్రి సవిత తెలిపారు.




హ్యాక్‌థాన్ పోస్టర్ను ఆవిష్కరించిన ఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్

### స్టార్ట్ ఆప్ సంస్థలను ప్రోత్సహిస్తూ.... నవంబర్ 24న

## విశాఖలో హ్యాక్ ఎపి హ్యాక్ థాన్

**విశాఖపట్నం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్ట్ ఆప్ సంస్థలను ప్రోత్సా హించే ఉద్దేశ్యంతో నిర్వహించే హ్యాక్ ఎపి హా ్యక్‌థాన్ కార్యక్రమం నవంబర్ 24వ తేదీన ఆంధ్రాయూనివర్సిటీ వేదికగా జరుగుతుందని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు. ఏ హబ్- ఇపిడిసిఎల్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే 13వ ఎడిషన్ హ్యాక్ ఎపి హ్యాక్‌థాన్ వేడుక ఆవిష్కరణల ప్రక్రియలో సవాళ్లను ఎదుర్కొని పరిష్కారాలను ప్రదర్శించే ఆవిష ్కర్తలకు కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వాహకులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిఎండి పృథ్వీతేజ్ మాట్లా డుతూ విద్యుత్ పంపిణీ వ్యవస్థలోని సమస్య లకు పరిష్కారాలు ఆవిష్కరించే స్టార్ట్ ఆప్ సంస్థ లను హ్యాక్‌థాన్‌లో పాల్గొనేందుకు ఆహ్వాని స్తున్నామని పేర్కొన్నారు. ఈవెంట్లో పాల్గొనే స్టార్ట్ ఆప్ సంస్థలకు అద్భుతమైన అవకాశాలను అందించడంతో పాటు వారి ఆలోచనలు పరి ష్కారాలకు 6లక్షల విలువ గల బహుమతులు అందజేస్తామని వెల్లడించారు.

స్టార్ట్ ఆప్ సంస్థలతో పాటు విద్యార్థులు వ్యవస్థా పకుడు నిపుణులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సహా ఈవెంట్లో పాల్గొనవచ్చని వారిలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సమస్యలకు పరిష్కారాన్ని చూపుతూ హ్యాక్ ఎపి హ్యాక్‌థాన్ కార్యక్రమం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.

వివరాలు కోసం రిజిస్టర్ చేసుకోవడానికి హెచ్‌టిటిపిఎస్://డాక్స్.గూగుల్.కమ్/ఫార్మ్స్/డి/ఈ/1ఫాలాఫ్‌క్యూఎల్.సాడ్‌బి16యాక్స్‌ఎన్‌పిజెడిపిఆర్3ఏఅడిఎఫెన్‌జె3ఎఫ్91డిఎంజెఎన్3ఇంటు9క్యూక్స్8యుక్యూజెడ్-పిఎన్‌వైపి6ఎక్స్‌ఎస్‌డిడబ్ల్యు/వ్యూఫామ్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. నవంబర్ 13వ తేదీ రాత్రి 9గంటల వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 21నుంచి మోడీ మూడు రోజుల అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 17:** ప్రధానిమోడీ ఈనెల 21నుంచి 23వ తేదీవరకూ మూడురోజులపాటు అమెరికా పర్యటనకు వెళుతున్నారు. అక్కడ క్వాడ్ దేశాల నేతల సదస్సులో పాల్గొంటారు. 21వ తేదీ మోడీ డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో జరిగే క్వాడ్ నేతల సదస్సులో పాల్గొంటారు. ఈసదస్సును వచ్చే ఏడాది భారత్ అధ్యక్షతన నిర్వహిం చేందుకు కేంద్రం అంగీకరించింది. అమెరికావైపు నుంచి వచ్చిన విజ్ఞప్తికి భారత్ సమ్మతించింది. గత ఏడాదికాలంలో క్వాడ్‌దేశాలు సాధించిన ప్రగతిపై సమీక్ష జరుపుతారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలోని దేశాలకు అన్నిరంగాల్లోను సహక రించడం, వాటి ఆకాంక్షలకు అనుగుణంగా అభి వృద్ధిలో సాయంచేయడం వంటివి అజెండాగా ఉన్నాయి. ఇక 22వ తేదీ ప్రధానమంత్రి న్యూయార్క్‌లో భారత సంతతి కుటుంబాలతో ముఖాముఖి నిర్వహిస్తారు. అదేరోజు భారత్‌లోని అగ్రగామి కంపెనీల సిఇఒలతో సమావేశం అవుతారు. ఆతర్వాత 23వ తేదీ ఐక్యరాజ్యసమితిలో నిర్వహించే భవిష్యత్తు సదస్సులో పాల్గొంటారు. రేపటి మంచికోసం అంతర్జాతీయ పరిష్కారాలు అన్న థీమ్‌తో ఈసదస్సు జరుగుతోంది.

### వారం - వర్జ్యం

తేది : 18-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పౌర్ణమి ఉ.8.04, పాడ్యమి తె.4.19
పూర్వాభాద్ర ఉ.11.00
వర్జ్యం : సా.7.25-8.49
దు.ఉ.11.46-12.35
శుభసమయం : మహాలయ పక్షాలు ప్రారంభం
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వాహన సౌఖ్యం.

**వృషభం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. వాహనాల విషయంలో మెలుకువ అవసరం.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** స్థిరాస్తి వివాదాలు, సోదరుల సాయంతో పరిష్కారించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కోపతాపాలకు దూరంగావుండండి.

**కన్య :** భూముల క్రయవిక్రయాలలో లాభాలుపొందుతారు. ప్రముఖులతో పరిచయాలు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. వస్తు, వస్త్రాల కొనుగోలు.

**వృశ్చికం:** సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. వాహనాల కొనుగోలు.

**ధనుస్సు:** పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**మకరం:** నూతన వస్తు, వస్త్రాలు, విలువైన ఆభరణాలు కొనుగోలుచేస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. శుభవార్తలు వింటారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహ కరంగా ఉంటుంది. పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-9Pg3exHMNWJQEK.qxd:18-9Pg3exHMNWJQEK.qxd 1/1/02 6:44 AM Page 1



## వివేకా కుమార్తె సునీత ఫిర్యాదు, సానుకూలంగా స్పందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత దంపతులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌తో పాటు తమపై అక్రమ కేసు పెట్టారని సీఎం దృష్టికి తెచ్చారు. కృష్ణారెడ్డి ఫిర్యాదులో నిజానిజాలపై విచారణ చేయించాలని కోరారు. రాంసింగ్‌పై కేసు వంటి అంశాలపై విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. సీఐడీ విచారణ ద్వారా వాస్తవాలు బయటకు తేవాలని కోరారు. సునీత విజ్ఞప్తి పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. తనకు అన్ని విషయాలు తెలుసని విచారణ చేయిస్తానని హామీ ఇచ్చారు.

## జనసేన పార్టీ నుంచి జానీ సస్పెన్షన్

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తనపై లైంగిక వేధింపులుచేశాడంటూ ఓ లేడీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై పెట్టిన కేసు ఇప్పుడు జానీ మాస్టర్ పై జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ యాక్షన్ తీసుకునేలా చేసింది. 21 ఏళ్ల లేడీ కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని రాయదుర్గం పోలీసులు ప్రముఖ కొరియా గ్రాఫర్ జానీ మాస్టర్ పై కేసునమోదు చేశారు. గతంలోనూ జానీ మాస్టర్ పై చాలా ఆరోపణలు ఉన్నాయి. 2024 ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ జనసేన పార్టీలో చేరిన జానీ మాస్టర్ ఆ తరువాత పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. రీసెంట్ గా వరద ప్రభావిత ప్రాంతాల్లోనూ జానీ పర్యటించాడు. జనసేన తరపున మాట్లాడే జానీ పై లేడీ కొరియోగ్రాఫర్ ఫిర్యాదు చెయ్యడంతో కేసు నమోదయ్యింది. దానితో జనసేనాని పవన్ కల్యాణ్ ఎలాంటి యాక్షన్ తీసుకుంటారా అని ఈరోజు ఉదయం నుంచి చాలామంది వెయిట్ చేస్తున్నారు. జానీ మాస్టర్ పై యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు కావడంతో జనసేన అధ్యక్షుడు డిప్యూటీ, సీఎం పవన్ కల్యాణ్ జానీ ని జనసేన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలి, ఇకపై జనసేన పార్టీకి జానికి ఎలాంటి సంబంధం ఉండబోదని జనసేన నుంచి ప్రెస్ నోట్‌ను విడుదల చేశారు. జానీ మాస్టర్ పై జనసేన పార్టీ ఇమ్మిడియట్ గా యాక్షన్ తీసుకోవడం పట్ల పలువురు పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నారు.

## బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలి:

### సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ డిమాండ్ చేసారు. విజయవాడ ప్రకాశం బ్యారేజి నుండి కాలువ ద్వారా ఏలూరు వెళ్ళే నీళ్ళు ఒక వైపు,దాని దిగువ భాగాన బుడమేరు పారుతోంది.ఈ రెండు విడివిడిగానే వెళ్ళాల్సి ఉంది. 1902లో బ్రిటిష్ వాళ్లు కట్టిన దానిని ఇప్పటి అవసరాలకనుగుణంగా ఎత్తు లేపాల్సి ఉంది. తద్వారా ఏలూరు వెళ్ళే నీళ్ళు విడిగా,బుడమేరు నీళ్ళు అండర్ గ్రౌండ్‌గా పారాల్సి ఉందని,దీని ఎత్తు పెంచకుండా చంద్రబాబు నాయుడు రాత్రిపూట కూడ బోట్లెక్కి తిరగడం వల్ల ప్రయోజనం ఉండదు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన బుడమేరు పాత యూటీని తీసివేసి,ఎత్తు పెంచి నిర్మించకపోతే రాబోయే రోజుల్లో ముప్పు తప్పదని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు.

## బిసిల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### - బిసి ఇడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత, జౌళి మంత్రి సవిత



విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవంలో మంత్రి సవిత

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, టిడిపి ప్రభుత్వానికి బీసీలు బ్యాక్ బోన్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత అని తెలిపారు. విజయవాడ నగరం గొల్లపూడిలోని బీసీ భవన్‌లో మంగళవారం నిర్వహించిన విశ్వకర్మ జయంత్యోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటం వద్ద ప్రత్యే పూజలు నిర్వహించారు. అనంతరంనిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. ప్రపంచ తొలి వాస్తు శిల్పిగా సృష్టికర్తగా విశ్వకర్మ పేరుగాంచారన్నారు. చేతి వృత్తులకు ఆద్యుడిగానూ విశ్వకర్మను ఆరాధిస్తున్నామన్నారు. విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు. ఈ మేరకు జీవోను కూడా విడుదల చేశారన్నారు. ఆయనే స్వయంగా విశ్వకర్మ జయంత్యోత్సవంలో పాల్గొనాలని భావించారన్నారు. అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయారన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల పార్టీగా ముద్ర పడిందన్నారు. అన్న ఎన్టీరామారావు బీసీల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు బీసీలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందేలా ఎన్నో కార్యక్రమాలను పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నెట్టెం రఘురామ్,బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలీ భాస్కర్ విశ్వకర్మ కార్పొరేషన్ జేఎండీ తనూజరాణి, జె. ఎం.డి జి. రమాదేవి హైకోర్టు అడ్వకేట్ చేవూరి స్వామి , బిసి సెల్ జనరల్ సెక్రటరీ వీరంకి గురుమూర్తి నాయకులు తాత జయప్రకాశ్ నారాయణ, సింహాద్రి కనకాచారి సహా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

**- ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంత్యుత్సవం**

## పరిశుభ్రమైన భారతావని సాధించడమే రైల్వే లక్ష్యం

### - రైల్వే స్వచ్ఛత పక్షోత్సవం ప్రారంభ కార్యక్రమంలో డిఆర్ఎం విజయ్‌కుమార్..



రైల్వేలో జరిగిన స్వచ్ఛత ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధీ కలలుకన్న పరిశుభ్రమైన భారతావని సాధించడమే రైల్వే ప్రధాన లక్ష్యమని డిఆర్ఎం ఎం.విజయ్‌కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛ భారత్-స్వచ్ఛ రైలు కార్యక్రమం పదవ వార్షికోత్సవం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైల్వే డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచ్ఛ రైలు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహిసేవ-24 కార్యక్రమం రాయలసీమ జిల్లాలతోపాటు గుంతకల్లు రైల్వే డివిజన్ అంతటా ప్రారంభించామన్నారు. ముందుగా డిఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఎం ఎం.విజయకుమార్ రైల్వే సిబ్బందిచే స్వచ్ఛతాహీ సేవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కంట్రోల్ కార్యాలయంలో మొక్కలు నాటారు. స్టేషన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ మురారి లాల్ మీ నా, ఆయా డిపోల ఇన్‌చార్జులు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఎంఎం డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మణికుమార్, ముఖేష్‌కుమార్ నగార్, మనోహర్, శ్రావణ్‌కుమార్, జయశంకర్ చౌహాన్, పగడాల వి.రామిరెడ్డి, టి.మురళీకృష్ణ, శ్రీనివాస్ సి.వీరయ్య, సుదర్శన్‌రెడ్డి శ్రీనివాస్ రైల్వే ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది, రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛతాహీ సేవ-24 షెడ్యూల్ :** ఈ సందర్భంగా సంబంధిత ఉన్నతాధికారులు స్వచ్ఛతాహీ సేవ-24 కార్యక్రమం 10వ వార్షికోత్సవం పూర్తి చేసుకుంటున్న తరుణంలో మంగళవారం నుంచి గాంధీ జయంతి వరకు ప్రతి రోజు చేపట్టే కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ నెల 17న మంగళవారం స్వచ్ఛత అవగాహన, స్వచ్ఛమైన సంభాషణ, 18, 19 తేదీల్లో బుధ, గురువారాల్లో స్వచ్ఛమైన రైల్వే స్టేషన్‌లు, 20, 21 తేదీల్లో శుక్ర, శని వారాల్లో స్వచ్ఛమైన రైలు బండి, 22న ఆదివారం స్వచ్ఛమైన రైలు మార్గం, 23న సోమవారం స్వచ్ఛమైన రైల్వే పరిసరాలు, 24, 25 తేదీల్లో మంగళ, బుధవారాల్లో స్వచ్ఛమైన ఆహారం, 26న గురువారం స్వచ్ఛమైన త్రాగునీరు, 27న శుక్రవారం స్వచ్ఛమైన జలాశయాలు, పార్కులు, 28న శనివారం స్వచ్ఛమైన శౌచాలయాలు, పర్యవరణం, 29న ఆదివారం స్వేచ్ఛా అంశంపై వ్యాసరచన పోటీలు, ఈ నెల 30న సోమవారం ప్లాస్టిక్ వినియోగం, నిషేదం, అక్టోబర్ 01న మంగళవారం స్వచ్ఛరైలు నిర్వహణపై సమీక్ష, సంవివరణ, స్వచ్ఛ అవగాహన ర్యాలీ, 02న బుధవారం స్వచ్ఛ దినోత్సవం ముగింపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలను రైల్వేలో అన్ని విభాగాల సిబ్బంది రైల్వే పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ రైలు కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో పవిత్రోత్సవాల ముగింపు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పవిత్రోత్సవాలు ఐదు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు మంగళవారంతో ముగిసాయి.ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించి ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి మాట్లాడుతూ శివయ్య సేవలో పాల్గొనే అవకాశం తమకు శివయ్య కల్పించాడన్నారు. తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత గ్రామోత్సవాలు జరిపించే భాగ్యం కల్గిందన్నారు. ఇక పవిత్రోత్సవాలు ప్రారంభించినప్పటి నుంచి అప్పటి వరకు వేసవిని మరిపిస్తూ ఎండలు కాస్తున్నాయన్నారు. వర్షానికి మృత్యుంజయ అభిషేకాలుల నిర్వహించాల్సి ఉందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు సంప్రదాయాలకు ప్రతీకగా సంస్కృతిని భావి తరాలకు అందించే రీతిలో నిర్వహించినట్లు తెలిపారు. ఆలయంలో ఏడాది పాటు నిర్వహించిన పూజలు,సేవల్లో ఏదైనా తెలిసి తెలియ తప్పిదాలు జరిగి ఉంటే క్షమించు స్వామీ! అంటూ వేడుకున్నామని ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి తెలిపారు. ఉత్సవాలను సమయ పాలనతో ప్రతి రోజూ వేదమంత్రాలతో నివృత్తి కోరుకున్నామన్నారు. ఐదు రోజుల నుంచి ఆలయంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుందన్నారు. సిబ్బంది మాత్రమే కాకుండా పవిత్రోత్సవాలను వచ్చిన భక్తులు కూడా దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారని ఇఓ వివరించారు. పవిత్రాలను దేవతా మూర్తులనే కాకుండా గోపురం వెలుపలి మరియు పైభాగాన ఆకాశ వినాయక స్వామి,స్వామి అమ్మవార్ల గోపురాల శిఖరాలకు కూడా పవిత్రాలను సమర్పించామన్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని చుట్టుపక్కల పల్లెసీమలు పచ్చగా ఉండాలని,రైతులకు గిట్టుబాటు ధరలు లభించాలని ఆలయంలో పూజల సందర్భంగా శివయ్యను వేడుకున్నామని వివరించారు. పవిత్రోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి దేవుని ఆశీస్సులు ఉండాలని పూజలు జరిపామన్నారు.



పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## కోటి నారు మొక్కల ఉత్పత్తితో దేశంలోనే కుప్పం ముందంజ

### - ఉద్యానవనశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు - కుప్పంలో జాతీయ స్థాయి శిక్షణ తరగతులు

**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** ఉద్యానవన శాఖ పరిధిలో చేపట్టే ఆధునిక వ్యవసాయ విధానాలను గ్రామాల్లో రైతుల దరిచేర్చాలని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఉద్యానవన శాఖ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో కూరగాయల నారు అంట కట్టే విధానంపై ఉద్యానవనశాఖ, ఇండో ఇజ్రాయిల్ అధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే కూరగాయల నారు అంటకట్టే విధానం కుప్పం హబ్‌లోనే ఉందన్నారు. తద్వారా ఎపి, కర్ణాటక, తమిళనాడు రైతులు లబ్ధి పొందుతున్నారు. ఏటా ఇక్కడ కోటి నారు మొక్కలు ఉత్పత్తి చేస్తూ దేశంలోనే ముందంజలో ఉందన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన సాంకేతిక అధికారులకు అంటు మొక్కల ఉత్పత్తిపై కుప్పంలోనే శిక్షణ ఇస్తామన్నారు. కుప్పంలో హార్టికల్చర్ హబ్‌లో అన్ని రకాల నారు మొక్కలు లభ్యమవుతాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. తక్కువ నీటి ద్వారా అధిక వ్యవసాయ దిగుబడులు సాధించేందుకు బిందు సేద్యం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇందుకు గాను ప్రభుత్వం రాయితీలు అందిస్తోందన్నారు. ఐదెకరాలలోపు పొలం కలిగిన రైతులకు బిందుసేద్యంతో రాయితీకింద తొంభైశాతం, ఐదునుంచి పది ఎకరాలు కలిగిన రైతులకు 75శాతం మేర రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో ఉద్యానవన శాఖ పరంగా చేపట్టే విజన్ డాక్యుమెంట్ 2029 గురించి క్లుప్తంగా వివరించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పంలో ఉద్యానవన పంటల సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు మూడు రోజుల పాటు ఉద్యానవనశాఖచే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసులు పిబినత్తం, కమతమూరు, చెల్దిగానిపల్లి, దాసేగానూరు, శెట్టిబళ్ల తదితర గ్రామాలను సందర్శించారు. ఈసందర్భంగా రైతులు సాగు చేస్తున్న ఉద్యానవన, పట్టు పంటను పరిశీలించి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అధికారులు, జిల్లా ఉద్యానవన అధికారి పాల్గొన్నారు.

## నీరు - చెట్టు పెండింగ్ నిధుల విడుదలకు సిఎం ఆదేశం

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** నీరు - చెట్టు పెండింగ్ నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. నీరు - చెట్టు పెండింగ్ బిల్లులపై మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్‌లు సభ్యులుగా ఉన్న మంత్రివర్గ ఉపసంఘం సీఎంను కలిసి పరిస్థితులు వివరించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నీరు చెట్టు బిల్లుల విడుదలపై ఈ సందర్భంగా సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులకు దశల వారీగా నిధులు విడుదల చేయాలని ఆర్థికశాఖను సీఎం ఆదేశించారు. తొలి విడతలో రూ.259 కోట్లు విడుదల చేయాలని సూచించారు.నీరు, చెట్టు కార్యక్రమాన్ని కొనసాగించాలని చంద్రబాబు ఆదేశించారు. వనాలు అభివృద్ధిని ఒక లక్ష్యంగా తీసుకోవాలన్నారు.ఇది పర్యావరణ హితంగా అందరు గుర్తించే విధంగా చర్యలుండాలన్నారు.

ఈ పథకం పరిధిలో పూర్తి స్థాయిలో బిల్లు విడుదలకు చర్యలు చేపడతామన్నారు.గత ప్రభుత్వ అక్రమాలకు.
అవినీతి నీరు చెట్టు కార్యక్రమాన్ని తీవ్రంగా నష్టం చేసిందన్నారు.

## ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ 19 నుంచి !

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచిత ఇసుక విధానంలో భాగంగా ప్రజలు ఇంటి వద్దనుంచే నేరుగా బుక్ చేసుకునేందుకు వీలుగా ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని ఈ నెల 19 నుంచి అందుబాటులోకి తెచ్చేందుకు గనులశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్ , యాప్‌ను అధికారులు సిద్ధం చేశారు. వివిధ శాఖలను చెందిన అన్ని జిల్లాల ఉద్యోగులకు శిక్షణ కూడా ఇచ్చారు. వాస్తవానికి ఈ నెల 11 న ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభించాల్సి ఉంది. అయితే భారీ వర్షాలు, విజయవాడలోని వరద సహాయ కార్యక్రమాల్లో గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా, సంచాలకులు ప్రవీణ్‌కుమార్ బిజీగా ఉండటంతో సాధ్యం కాలేదు. ఈ నెల 18 న మంత్రి మండలి సమావేశం జరగనుంది. తర్వాత రోజు నుంచి ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ మేరకు గనులశాఖ ఉన్నతాధికారులు అన్ని జిల్లాల అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇసుక డోర్ డెలివరీకి రవాణా ఛార్జీలను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల నుంచి నదుల్లోకి రీచ్‌ల్లో తవ్వకాలు మొదలుకానున్నాయి. దీంతో ఉచిత ఇసుక దారి మళ్లకుండా ఇతరులు అధిక ధరలను అమ్ముకుండా నిఘా ఉంచేందుకు జిల్లాల వారీగా టాస్క్‌ఫోర్స్ బృందాలనే ఏర్పాటు చేయనున్నారు. ఏ జిల్లాకు ఆ జిల్లా కలెక్టరే ఇందులోని అధికారులను నియమిస్తారు.

# తిరుమల సమాచారం

## పద్మావతి అమ్మవారికి పవిత్రమాలలు



**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో రెండవరోజు మంగళవారం ఉదయం అమ్మవారికి పవిత్రాలను సమర్పించారు. ఎంతో భక్తితో నూలుదారాలతో తయారుచేసిన పవిత్రమాలలను మూలవిరాట్టు అమ్మవారికి, ఉత్సవమూర్తులకు, అమ్మవారి గోపురానికి, ఉప ఆలయాల్లోని దేవతామూర్తులకు అలంకరింపజేశారు. అంతకు ముందు అమ్మవారి ఉత్సవమూర్తికి పసుపు, చందనం, పాలు,తేనె, కొబ్బరిజలంతో విశేష అబిషేకం చేశారు. అలంకరణ చేసి గృహస్థ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని ,పద్మావతిఅమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఆలయ ఎఇఒ రమేశ్, అర్చకుడు బాబుస్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత

### - హోటళ్ల యజమానులతో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారభద్రత చట్టాలను, ప్రమాణాలను పాటిస్తూ తిరుమలలోని హోటళ్ళు,ఫాస్ట్‌పుడ్ కేంద్రాల్లో భక్తుల ఆరోగ్యంకోసం పరిశుభ్రతను పాటించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు హోటళ్ళ యాజమాన్యంకు ఆదేశించారు. అన్ని తినుబండారాల దుకాణాలు,ముఖ్యంగా ఫాస్ట్‌పుడ్ సెంటర్లు ఆహారభద్రతా చట్టాలను పాటించాలన్నారు. లేకుంటే ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. తిరుమలలోని హోటళ్ళ యజమానులకు ఫుడ్‌సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం తిరుమలలోని ఆస్థానమండపంలో హోటళ్ళు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాల యజమానులు, సిబ్బందికి ఆహార భద్రత, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్య పద్ధతులు, చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు ఆశాజ్యోతి, వెంకటేశ్వర్లు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదనప్రసాద్, విఎస్ఒ అల్లం సురేంద్ర, ఫోస్టాక్ ట్రైనర్ ఆంజనేయులు, తిరుమల ఆహారభద్రత విభాగం అధికారి జగదీష్, హోటళ్ళ ప్రతినిధులుపాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా అనంతపద్మనాభ వ్రతం

**తిరుమల,సెప్టెంబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** భాద్రపద శుక్లచతుర్థశి సందర్భంగా తిరుమలలో మంగళవారం ఉదయం అనంత పద్మనాభవ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్య కైంకర్యాలు పూర్తిచేసిన తరూవాత సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్ళి వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామిపుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేదోక్తంగా చక్రస్నానమహోత్సవం నిర్వహించారు. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంతపద్మనాభవ్రతం నిర్వహించడం ఆనవాయితీ. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరిరోజు, వైకుంఠద్వాదశి, రథ సప్తమి,అనంతపద్మనాభవ్రతంరోజుల్లో మాత్రమే చక్రస్నానం జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గోన్నారు. భక్తులు గోవిందనామస్మరణలతో పుణ్యస్నానాలాచరించారు.



## యాత్రికులకోసం నిరీక్షణ హాల్

### - భక్తులకు క్యూలైన్లలో సకల సదుపాయాలు
### - ఆకస్మిక తనిఖీల్లో టిటిడి ఇఒ,అదనపు ఇఒ

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవడంతో వసతికోసం సిఆర్ఒ వద్ద నిరీక్షించే భక్తులకోసం వెయిటింగ్ హాల్ ఏర్పాటుచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. సిఆర్ఒ వద్ద యాత్రికుల సమాచార కౌంటర్‌లో మరింతగా సేవలందించాలని సూచించారు. వసతి, ఇతర సౌకర్యాలపై తాజా సమాచారం అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. పెరటాసిమాసం రావడంతో వరుసగా వచ్చే శనివారాలు తమిళ భక్తులతో మరింత రద్దీగా తిరుమల మారనుంది. ఈ నేపథ్యంలో వరుససెలవులు, పెరటాసిమాసం రావడంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్ లేని భక్తులు సాధారణ సర్వదర్శనానికి దాదాపు 20నుండి 24గంటల సమయం దర్శనానికిపడుతోంది. ఈ నేపథ్యంలో భక్తుల క్యూలైన్ కూడా ఆలయం వెలుపల చేరడంతో మంగళవారం మధ్యాహ్నం నారాయణగిరి ఉద్యానవనాల్లోని షెడ్లను ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, పి.హరీంద్రనాథ్, విఎస్ఒ అల్లంసురేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆకస్మిక తనిఖీలు చేశారు. సిఆర్ఒ జనరల్, నారాయణగిరిషెడ్లు, క్యూలైన్‌లు తనిఖీ చేసి బయట క్యూలైన్లలో వేచివున్న భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు. పాలు, టీ.కాఫీలను టిటిడి యాజమాన్యం అందించేందుకు ఏర్పాట్లు చేసిందన్నారు. భక్తుల సౌకర్యార్థం నిరంతరాయంగా పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులను నియమించి భక్తులకు అసౌకర్యం లేకుండా చూస్తున్నామన్నారు. రానున్న నెలరోజులు పెరటాసి శనివారాలు కావడం, భక్తుల రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున భక్తులు సంయమనంతో స్వామివారి దర్శనానికి రావాలని ఇఒ శ్యామలరావు కోరారు. క్యూ లైన్లలో భక్తులకు పంపిణీచేస్తున్న అన్నప్రసాదాలను స్వయంగా స్వీకరించి రుచి, నాణ్యత పరిశీలించారు.



## తప్పుడుప్రచారాన్ని నమ్మొద్దు

### - ఆ వీడియో తిరుమలలోది కాదు: టిటిడి

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలలో నాగిని డ్యాన్స్‌చేశారని సామాజికమాధ్యమాల్లో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని, తిరుమల అతిధిగృహం కాదని టిటిడి స్పష్టం చేసింది, కొందరు పనిగట్టుకుని మంత్రి, మరికొందరి పేర్లతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అంతేగాక తిరుమల పవిత్రతను కాపాడటంలో చిత్తశుద్ధితో ఉన్నామని టిటిడి పేర్కొంది. ఈ తప్పుడుప్రచారాన్ని నమ్మవద్దని, వీడియో పోస్టుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి వెల్లడించింది. సాలూరు టిడిపి నాయకులు తిరుమలలోని గెస్టుహౌస్‌కు రాలేదని, ఇలాంటి వీడియో తిరుమలది కాదన్నారు.

18-9Pg5.qxdo/p:18-9Pg5.qxd 1/1/02 5:51 AM Page 1



# వైద్యుల డిమాండ్లలో 99% ఆమోదం

**● కోల్‌కతా కమిషనర్ బదలీ ● నగర ఉత్తర డిసిపి, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల బదలీ ● ఆందోళన విరమించనున్న కోల్‌కత్తా ఆర్జీకర్ వైద్యులు**



**కోల్‌కత్తా, సెప్టెంబరు 17:** ట్రైనీడాక్టర్ హత్యాచారం కేసులో న్యాయంచేయాలని కోరుతూ నిరవధిక దీక్ష చేస్తున్న వైద్యులతో జరిపిన చర్చల్లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధిక శాతం వారి డిమాండ్లకు ఆమోదం తెలిపారు. వాటిలోభాగంగానే కోల్‌కత్తా కమిషనర్ వినీత్ గోయల్‌ను బదలీచేసారు. ఆయన స్థానంలో మనోజ్‌కుమార్ వర్మను నియమించారు. 1998 బ్యాచ్ అధికారి అయిన వర్మ ఇప్పటివరకూ శాంతిభద్రతల విభాగం అదనపు డైరెక్టర్ జనరల్‌గా పనిచేసారు. అప్పటివరకూ ఆస్థానంలో జావేద్ షమీమ్ ఫనిచేసారు. వాస్తవానికి షమీమ్ కోల్‌కత్తా కమిషనర్ అని భావించారు. కానీ అందుకువిరుద్ధంగా వర్మ నియమితులయ్యారు. వినీత్ గోయల్ 1994 బ్యాచ్ అధికారి 2021 డిసెంబరు నుంచి ఆయన కోల్‌కత్తా పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఆయన బదలీకాగా ప్రస్తుతం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అదనపు డిజిపిగా నియమితులయ్యారు. కమిషనర్‌తోపాటే మరో నలుగురు పోలీస్ అధికారులను కూడా బదలీలు చేయాలని వైద్యులు డిమాండ్‌చేసారు. ఆర్జీకర్ ఆసుపత్రి కళాశాల పరిధిలోని ఉత్తర డివిజన్ డిసిపి, అభిషేక్ గుప్తాను బదలీచేసి ఆయన స్థానంలో దీపక్ సర్కార్‌ను నియమించారు. ట్రైనీ డాక్టర్ తల్లితండ్రులకు గుప్తా సొమ్ములు ఆఫర్ చేసారన్న ఆరోపణలు చేయడంతో ఆయనపై బదలీ వేటుపడింది. చర్చలకుముందే కమిషనర్ గోయల్ అనేకసార్లు రాజీనామాచేస్తానని చెప్పారని, నిరసనతెలిపే వైద్యులు దుర్గాపూజ ఉన్నందున వేచిఉండాలనికూడా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.


కానీ వైద్యులు పట్టుబట్టడంతో ఆమె సోమవారం కోల్‌కత్తా కమిషనర్‌ను బదలీచేస్తామని ప్రకటించారు. డిప్యూటికమిషనర్ నార్త్ డివిజన్, మరో ఇద్దరు ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను కూడా బదలీచేస్తామని వెల్లడించారు. చర్చల అనంతరం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ 99శాతం వైద్యుల డిమాండ్లు పరిష్కరించామని వారంతా తమ యువసోదరులేనని ఆమె ప్రకటించారు. సిబిఐ కళాశాలప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, ఆసుపత్రి పరిధిలోకి వచ్చే తాలా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఒ అభిజిత్‌మోండల్‌లను అరెస్టుచేసిన తర్వాత వైద్యులు తమ నిరసనను మరింత పెంచారు. వారివల్లనే సాక్ష్యాలు మొత్తం తారుమారు అయ్యాయని వారు ఆరోపించారు. ఈకేసును సవ్యదిశలో దర్యాప్తుచేయలేదని, కోల్‌కత్తాపోలీసులు తమ తప్పులను కవర్‌చేసుకోడానికే ప్రయత్నించారని చెప్పారు. దీనికితోడు సిబిఐకూడా వారినే తప్పుపట్టింది. దీనితో వైద్యులు తమ నిరసనను మరింత ఉధృతం చేసారు. అయితే 39రోజులుగా నిరసనలు చేస్తున్న వైద్యులు చర్చల అనంతరం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించిందని, అయితే ప్రభుత్వం వారిచ్చిన హామీలు అమల యిన తర్వాతనే తమ ఆందోళన ఉపసంహారించుకుంటామనిస్పష్టంచేసారు.



## మయన్మార్‌లో తుఫాను బీభత్సానికి 226 మంది మృతి!

### మరో 77 మంది గల్లంతు

**నేపిడావ్, సెప్టెంబరు 17:** మయన్మార్ భారీ వర్షాలకు కకావికలమైంది. ఈ క్రమంలోనే యాగీ తుపాను విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి. పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో దాదాపు 226 మంది మృతి చెందారు. మరో 77 మంది గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది. లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాదాపు 6.30 లక్షల మంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు ఇవేనని పేర్కొంది. ఇప్పటికే అంతర్యుద్ధంతో సతమతవుతున్న మయన్మార్‌లో వరదల ధాటికి.. వేల ఎకరాల్లో పంట నాశనమైంది. రాజధాని నేపిడావ్ ప్రాంతం తీవ్రంగా ప్రభావితమైంది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు ఆహారం, తాగునీరు, సరైన ఆశ్రయం లేక అల్లాడుతున్నట్లు ఐక్యరాజ్య సమితి తెలిపింది. రహదారుల వంటి మౌలిక సౌకర్యాలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొంది. ఈ క్రమంలోనే తమ దేశాన్ని ఆదుకోవాలని అక్కడి సైనిక పాలక వర్గం జుంటా విదేశీ సాయాన్ని అభ్యర్థించినట్లు తెలుస్తోంది. వియత్నాం, థాయ్‌లాండ్, లావోస్‌లలోనూ యాగీ తుపాను విధ్వంసం సృష్టించింది. ఒక్క వియత్నాంలోనే 300 మందిని బలి తీసుకుంది.



## సూపర్‌బగ్స్ సమస్యతో వచ్చే పాతికేళ్లలో నాలుగు కోట్లమంది మరణం

### లాన్సెట్ అధ్యయన నివేదికలో వెల్లడి

**న్యూయార్క్, సెప్టెంబరు 17:** మానవాళిపైనా, జంతువుల్లోను యాంటిబయాటిక్స్ మితిమీరిన వినియోగం, దుర్వినియోగం వల్లనే సూపర్‌బగ్స్ ఉత్పన్నంతో లక్షలాదిమందికి ప్రాణాపాయం ఏర్పడుతున్నట్లు లాన్సెట్ నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. యాంటీ మ్యూక్రోబియల్ ఔషధాలు ఆధునిక ఆరోగ్యసంరక్షణలో కీలక పాత్రపోషిస్తాయి. అయితే వాటినికూడా ఎదుర్కొనేందుకు బ్యాక్టీరియా శిలీంధ్రాలుచేసే ప్రయత్నం ఆందోళన కలిగిస్తోందని వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ టీమ్ లీడర్ మెహసేన్ నాగవి వెల్లడించారు. చిక్సిత్సకు అందని సూపర్‌బగ్స్ బారినపడి 2050 నాటికిప్రపంచ వ్యాప్తంగా నాలుగుకోట్లమంది మరణించే ముప్పు ఉందని అంతర్జాతీయ పరిశోధనల్లో తేలినట్లు లాన్సెట్ జర్నల్‌లో వెలుగుచూసింది. 1990 నుంచి 2021 మధ్య ఈ యాంటీమైక్రోబియల్ రెసిస్టెంట్ కారణంగా పదిలక్షలమంది చనిపోయినట్లు తెలిపింది. ఈ సమస్యకుతక్షణం పరిష్కరించకుంటే ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అధ్యయనం ఆందోళన వ్యక్తంచేసింది. బ్యాక్టీరియా, శిలీంధ్రాలను చంపేందుకు మనం వాడే యాంటీ బయాటిక్స్‌ను ఎదుర్కొనే క్రమంలో ఇవి యాంటీమైక్రోబియల్ రెసిస్టెంట్ (ఎఎంఆర్)గా రూపాంతరం చెందుతున్నట్లు గుర్తించారు. ఫలితంగా ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం కష్టంగా మారుతోందని, అంతేకాకుండా సర్జరీ కేన్సర్ ట్రీట్‌మెంట్స్‌ను క్లిష్టతరంగా మారుస్తుందని తెలిపారు.

# ప్రధానికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ




మంగళవారం భువనేశ్వర్‌లో పిఎం ఆవాస్ యోజన లబ్ధిదారులు ప్రధాని మోడీకి అభివాదం చేస్తున్న దృశ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రధాని నరేంద్రమోడీ తన 74వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు, సన్నిహితులు అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపారు. మీ వ్యక్తిత్వం పని బలంతో అసాధారణ నాయకత్వంతో దేశశ్రేయస్సు, ప్రతిష్టను పెంచారని, వినూత్న ప్రయత్నాలతో భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చే మీ కలలు సాకారం కావాలని కోరుకుంటున్నామన్నారు. ఎల్లప్పుడూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలని తెలిపారు. అవిశ్రాంతమైన కృషి పట్టుదల దూరదృష్టితో దేశప్రజల జీవితాల్లో పలు మార్పులను తీసుకొచ్చారని, ప్రజాసంక్షేమంపై ధృఢ సంకల్పంతో అసాధ్యమైన ఎన్నింటినో సుసాధ్యంచేసి పేదల సంక్షేమంలో సరికొత్త రికార్డులు సృష్టించారన్నారు. భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలనే సంకల్పంలో దేశప్రజలను భాగస్వాములను చేసారని, మీ నాయకత్వంలో దేశప్రతిష్టను అంతరిక్షంవరకూ పెంచి ప్రపంచ వ్యాప్తంగా శాంతి,కరుణ, సానుభూతికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. మీ మార్గదర్శకంలో దేశానికి సేవ చేయడం నా అదృష్టం అని కేంద్ర మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తన శుభాకాంక్ష సందేశాలు చెపుతూ దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

అంత్యోదయ అనే మంత్రంతో ప్రతిక్షణాన్ని దేశానికి దేశ ప్రజలకు అంకితంచేసి విజయవంతమైన ప్రధానిగా నిలిచారని అభినందించారు. సేవ, సుపరిపాలన అభివృద్ధితో భారత్‌ను అభివృద్ధి చెందినదేశంగా మార్చాలనే మీలక్ష్యం అసామాన్యమని కొనియాడారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతు ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన రాజకీయ నాయకుడని వన్ ఇండియా బెస్ట్ ఇండియా దర్శనికుడయిన ప్రధానిమోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలన్నారు. మీనాయకత్వంలో ప్రజాస్వామ్యం రోజురోజుకూ బలపడుతున్నదని, మీరు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షతో ఉండాలని శ్రీరాముడిని ప్రార్థిస్తున్నట్లు ఆదిత్యనాథ్ చెప్పారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు చెపుతూ మీ బలమైన నాయకత్వం దేశంతో పాటు ప్రపంచం మొత్తంచూసిందని, పేదల సంక్షేమంతోపాటు సమాజంలోని ప్రతివ్యక్తి సంక్షేమంపై శ్రద్ధవహించారని అందుకు మీరు ఎంతో అంకితభావంతో పనిచేసారన్నారు. మీ ధైర్యం, విశ్వాసం అలుపెరుగని మీ కృషి ప్రయత్నాల ఫలితంగా నేడు దేశం కొత్తశిఖరాలను తాకేందుకు వెళుతోందని, మీరు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు రాజ్‌నాథ్ అన్నారు. ప్రపంచంలోని ప్రధాన ఆర్థికవ్యవస్థలు క్షీణిస్తున్న సమయంలో దేశానికి ప్రధానిగా పటిష్టమైన నాయకత్వం వహిస్తున్నారని, ధృఢమైన స్థూల ఆర్థిక మూలాధారాలతో భారత్‌ప్రపంచంలోనే అతివేగంగా అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోందని అన్నారు. మీరు ఆయురారోగ్యాలతో దేశాన్ని ఇలాగే ముందుకు నడిపించాలని కోరుకుంటున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వికసిత్‌భారత్‌వైపు దేశాన్ని తీసుకెళ్లడంలో మీనాయకత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని మా విదేశాంగవిధానం మీ దార్శనికతను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని విదేశాంగమంత్రి జైశంకర్ అన్నారు. కేంద్ర మంత్రి పియూష్‌గోయాల్; నితిన్‌గడ్కరీ, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, సినీనటుడు మాజీ కేంద్ర మంత్రి కొణిదెల చిరంజీవి తదితరులు ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# కుట్రలు ఎక్కువ రోజులు దాగవు..

## వరుస రైలు ప్రమాదాలపై హోం మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** దేశంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల వెనుక ఏదైనా కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. కుట్రలు ఎక్కువ రోజులు దాగి ఉండవని వ్యాఖ్యానించారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు తీసుకొంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పనితీరును ఆయన వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించానని అమిత్ షా పేర్కొన్నారు. రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూలకారణాలపై దర్యాప్తు చేస్తాం. కారణం ఏదైనా ప్రభుత్వం వీటిపై దృష్టి పెడుతుంది. ఇది కుట్ర అయితే ఎక్కువ కాలం కొనసాగదు. ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేస్తాం. ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టుకుని బలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొంటున్నాం. మోడీ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో 38 రైలు ప్రమాదాలు జరిగాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను అమిత్‌షా కొట్టిపారేశారు. అవి మొత్తం చిన్న ఘటనలని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో రైల్వే ప్రాజెక్టులను ఆమోద ముద్ర వేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులతో దాదాపు 4.42 కోట్ల మానవ పనిదినాల ఉపాధి లభిస్తుందని కేంద్ర హోం మంత్రి వెల్లడించారు. ఇటీవల కొందరు దుండగులు పట్టాలపై ఎల్‌పిజి సిలిండర్లు, సైకిళ్లు, ఇనుపరాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి రైలు ప్రమాదాలు జరిగేలా దుశ్చర్యలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. గత ఏడాది జూన్ నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారత రైల్వే కొన్నాళ్ల క్రితం నివేదికలో వెల్లడించింది. అందులో ఆగస్టులో 15, సెప్టెంబరులో 3 ఘటనలను గుర్తించారు. అత్యధికంగా ఉత్తరప్రదేశ్, తర్వాత పంజాబ్, ఝార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలం గాణలో ఈ కుట్రపూరిత యత్నాలు బయట పడ్డాయి. ఆగస్టులో కాన్పూర్ సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ 20 బోగీలు పట్టాలు తప్పాయి. ట్రాక్‌పై ఉంచిన ఓ వస్తువు కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంపై అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత కాన్పూర్, రాజస్థాన్‌లోని అజ్మీర్ లోను ఈ తరహా ఘటనలు వెలుగుచూశాయి.

# నాకూ సిఎం కావాలని ఉంది

## అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు



**ముంబయి, సెప్టెంబరు 17:** అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర సిద్ధం అవుతోన్న తరుణంలో ఎన్‌సిపి చీఫ్ అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎం పదవిపై మౌనం వీడారు. తనకు సిఎం కావాలని ఉందంటూ తన ఆసక్తిని బయటపెట్టారు. ప్రతిఒక్కరు తమ నాయకుడిని సిఎంగా చూడాలని అనుకుంటారు. ఎవరైనా సిఎం కావాలని అనుకుంటే వారు మెజారిటీ నంబర్‌కు చేరుకోవాలి. ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేరవు. ప్రతి ఒక్కరు వారు కోరుకున్నది పొందలేరు. అదంతా ఓటర్ల చేతిలో ఉంటుంది. 288 స్థానాలకుగాను 145 సీట్లు దక్కించుకోవాలి అని ఈ డిప్యూటీ సిఎం వ్యాఖ్యలు చేశారు. దగ్డూషేఠ్ హల్వాయ్ గణపతి ఆలయంలో పూజల అనంతరం ఆయన ఈ విధంగా స్పందించారు.

రానున్న ఎన్నికలకు మా కూటమి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో ఎదుర్కోనుందని పవార్ వెల్లడించారు. మా కూటమిని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన తర్వాత అంతా కలిసి చర్చించుకుని తదుపరి సిఎంను ఎంచుకుంటాం అని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏక్‌నాథ్ శిండేను ముఖ్యమంత్రిని చేయాలంటూ శివసేన నేతలు డిమాండ్ చేస్తోన్న తరుణంలో పవార్ స్పందించడం గమనార్హం. దేవేంద్ర ఫడ్నవీస్‌ను మరోసారి సిఎం పీఠంపై కూర్చోబెట్టాలని బిజెపి నేతలు ఆకాంక్షిస్తున్నారు. మరోపక్క ప్రత్యర్థి వర్గం మహావికాస్ అఘాడీలో కూడా సిఎం ఆశావహులు చాలామందే ఉన్నారు. సిఎం అభ్యర్థి ఎవరనేది ప్రకటించకుండానే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లేందుకు ఆ కూటమి సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ నేపథ్యంలోనే మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే మాట్లాడుతూ తనకు ముఖ్యమంత్రి కావాలనే కోరిక లేదన్నారు. కూటమిలో ఎవరిని సిఎం అభ్యర్థిగా నిలబెట్టినా మద్దతు ఇస్తానన్నారు. ఎంవిఎ తన సిఎం అభ్యర్థిని ప్రకటించాల్సిన అవసరం లేదని, ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయనే దాని ఆధారంగా ఎవరనేది నిర్ణయిస్తామని ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్ గతంలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.



# సిబిఐ నిద్ర పోవడం లేదు కొంత టైం ఇద్దాం..

## వైద్యురాలి హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు వ్యాఖ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా హత్యాచారఘటనపై సుప్రీంకోర్టు మరోసారి విచారణ జరిపింది. కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ నిద్రపోవడంలేదని, నిజాన్ని వెలికితీసేందుకు వారికి కొంత సమయం ఇవ్వాలని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అలాగే బాధితురాలి ఫొటో, పేరును వికిపీడియా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతాను ఆదేశించింది. సుప్రీంకోర్టు గత ఆదేశాల మేరకు ఈ కేసును సంబంధించి స్టేటస్ రిపోర్ట్‌ను సిబిఐ తాజాగా సమర్పించింది. దానిలో పేర్కొన్న విషయాలు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించాయని న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటివరకు గుర్తించిన వివరాలను బయటపెట్టడం వల్ల దర్యాప్తుపై ప్రభావం పడొచ్చని పేర్కొంది. వాస్తవాలను వెలికితీయడం దర్యాప్తు లక్ష్యమని వెల్లడించింది. ప్రిన్సిపల్, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను అరెస్టు చేశారని, దర్యాప్తు పూర్తయ్యే వరకు వేచి చూద్దామని తెలిపింది. ఘటన జరిగిన అయిదు రోజుల తర్వాత సిబిఐకి కేసు అప్పగించడం వల్ల పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, కేసులో పురోగతి పరిమితంగా ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. హత్యాచార ఘటన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళా వైద్యులకు నైట్ షిఫ్ట్ లేకుండా చూసుకోవాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ నోటిఫికేషన్‌ను వెంటనే సవరించుకోవాలని ఆదేశించింది. మహిళలు రాత్రిపూట పనిచేయకూడదని మీరు ఎలా చెప్తారు? వారికి ఈపరిమితులు ఎందుకు? వారు మినహాయింపులు ఏమీ అడగలేదు. ఆ షిఫ్టుల్లో పనిచేయడానికి వారు సిద్ధంగానే ఉన్నారు. వారికి భద్రత కల్పించడమే దీనికి పరిష్కారం. అదే మీ విధి. పలు విభాగాల్లో మహిళలు రాత్రివేళ విధులు నిర్వరిస్తున్నారు అని బెంగాల్ ప్రభుత్వం చర్యను న్యాయస్థానం విమర్శించింది. ఏ రూపంలో కూడా బాధితురాలి వివరాలు బయటకు వెల్లడించకూడదు. ఈ ఘటనలో ఆమెకు సంబంధించిన ఫొటో, ఆమె గుర్తింపు వెల్లడిచేసే ఏ వివరాలనైనా సరే వికిపీడియా వెంటనే తొలగించాలి అని కోర్టు ఆదేశించింది. కొన్ని మీడియా సంస్థలు బాధితురాలి ఫొటో, పేరును ప్రచురించడంపై గత విచారణలోనూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అలాగే ఆర్జీకర్‌లో ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ వచ్చిన ఆరోపణలపై మరో స్టేటస్ రిపోర్టు సమర్పించాలని ప్రస్తుత విచారణ సందర్భంగా సిబిఐని ఆదేశించింది. నిరసన తెలుపుతున్న వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని బెంగాల్ ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది.

# అతిశి డమ్మీ సిఎం.. ఢిల్లీని దేవుడే కాపాడాలి

## విమర్శలు గుప్పించిన ఆప్ ఎంపి స్వాతిమలివాల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు17:** దేశ రాజధాని ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీపార్టీ నాయకురాలు, మంత్రి ఆతిశి ఎంపికయ్యారు. ఈ మేరకు జరిగిన ఆప్ శాసనసభాపక్ష నేతల సమావేశంలో ఆమె పేరును ఏకగ్రీవంగా ఆమోదించారు. అయితే ఈ నిర్ణయంపై పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అతిశి డమ్మీ సిఎం అంటూ మండిపడ్డారు. ఢిల్లీకి ఇది విచారకరమైన రోజు. ఉగ్రవాది అఫ్జల్ గురును కాపాడేందుకు యత్నించిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తికి ముఖ్యమంత్రి పగ్గాలు అప్పగించారు. అఫ్జల్ గురుకు ఉరిశిక్ష పడినప్పుడు, అతడిని రక్షించేందుకు అతిశి కుటుంబం సుదీర్ఘకాలం పోరాడింది. అతడు అమాయకుడని, రాజకీయ కుట్రకు బలయ్యాడని చెబుతూ క్షమాభిక్ష ప్రసాదించాలని అప్పటి రాష్ట్రపతికి విజప్తి కూడా చేసింది. ఇప్పుడు అతిశి డమ్మీసిఎం అయినప్పటికీ ఆమె ఎంపిక దేశ భద్రతకు ఆందోళన కలిగించే అంశం. ఇక ఢిల్లీని దేవుడే కాపాడాలి అని స్వాతి తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. అటు భారతీయ జనతా పార్టీ కూడా దీనిపై స్పందించింది. నాయకత్వం మారినంత మాత్రాన ఆమ్ ఆద్మీ పార్టీ ప్రవర్తనలో మార్పు ఉండదు. అవినీతికి ఆ పార్టీ కేంద్ర బిందువు. సిఎం పదవిలో కేజ్రీవాల్ ఉన్నా, అతిశీ ఉన్నా వారి అవినీతి కార్యకలాపాలకు బాధ్యత వహించాల్సిందే. ఈ అంశమే ప్రధానంగా వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు ఉంటుంది అని బిజెపి ఢిల్లీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ విమర్శించారు. కాగా స్వాతి మలివాల్ వ్యాఖ్యలపై ఆప్ నేత దిలీప్ పాండే తీవ్రంగా మండిపడ్డారు. ఆమె పార్టీని వీడాలని డిమాండ్ చేశారు. ఆప్ సభ్యురాలిగా ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. కానీ ఇప్పుడు బిజెపికి వంతపాడుతున్నారు. అతిశి ఎంపిక నిర్ణయం ఆమెకు నచ్చకపోతే రాజ్యసభ ఎంపిగా రాజీనామా చేయాలని అని పాండే విమర్శించారు.

# ఆయనకు నైతికత ఉంటే ఆరోపణలు వచ్చినప్పుడే రాజీనామా చేసుండేవారు: రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రివాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంపై రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. ఆయనకు నైతికత ఉంటే ఆరోపణలు వచ్చిన రోజునే రాజీనామా చేసి ఉండేవారని విమర్శించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'కేజ్రీవాల్‌కు నైతిక విలువలు ఉంటే.. తనపై ఆరోపణలు వచ్చిన రోజే సిఎం పదవికి రాజీనామా చేసి ఉండేవారు. నిజం తేలేవరకు జైల్లోనే ఉండేవారు.

కానీ, ఆయన అలా చేయలేదు. ఇప్పుడు ఆయన ప్రజా న్యాయస్థానాన్నిఎదుర్కోవాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం' అని రాజ్‌నాథ్‌సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. 'విదేశాలకు వెళ్లిన రాహుల్‌గాంధీ భారత్ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు. బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. అయినప్పటికీ, ప్రజల్లో మాత్రం మోడీ సర్కార్‌పై విశ్వాసం పెరుగుతూనే ఉంది' అని పేర్కొన్నారు.



# యుఎస్ జలాల్లోకి రష్యా సబ్‌మెరైన్

## నిశితంగా గమనిస్తున్నాం: అమెరికా

**వాషింగ్టన్, సెప్టెంబరు 17:** ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో అమెరికా, రష్యాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అగ్రరాజ్య జలాల్లోకి మాస్కో సబ్‌మెరైన్లు ప్రవేశించాయి. అలస్కా తీరంలో బఫర్‌జోన్‌ను దాటి ఇవి ప్రవేశించినట్లు అమెరికా కోస్ట్‌గార్డ్ వెల్లడించింది. వీటి కదలికలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపింది.

రష్యా మిలటరీ వెజిల్ బృందంలో రెండు సబ్‌మెరైన్లు, ఒక ఫ్రిగేట్, ఒక టగ్‌బోట్ ఉన్నట్లు అమెరికా తీరభద్రత దళం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇవి సముద్ర సరిహద్దును దాటి 30 మైళ్ల లోపలికి వచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం అమెరికా ప్రాదేశిక జలాలను పరిధికి వెలుపల ఉన్న యుఎస్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో ఇవి ప్రయాణిస్తున్నట్లు పేర్కొంది.

సముద్రంలో మంచు ఫలకాలను తప్పించుకోవడం కోసం రష్యా నేవీబృందం ఈ మార్గంలో ప్రయాణించి ఉంటుందని యుఎస్ కోస్ట్‌గార్డ్ తెలిపింది. అంతర్జాతీయ నిబంధనలకు లోబడే వీటి ప్రయాణం ఉన్నప్పటికీ.. వీటి కదలికలను తాము నిశితంగా గమనిస్తున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది. బేరింగ్ జలసంధి వద్ద అమెరికా సముద్ర సరిహద్దుల్లో కోస్ట్‌గార్డ్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో వీటిని గుర్తించినట్లు తెలిపింది.



## శ్రీగీతా ప్రచార సమితి 'యెందూరి కృష్ణమూర్తి' ఇకలేరు

జగదాంబ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

శ్రీగీతా ప్రచార సమితి గౌరవాధ్యక్షులు భగవద్గీత ప్రచారకులు యెందూరి కృష్ణమూర్తి (94) సోమవారం ఉదయం 10 గంటలకు రామ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నారు. వన్‌టౌన్ ఏరియాలో భగవద్గీతాశ్రమం ఏర్పాటుచేసిన శ్రీగీతా ప్రచారసమితికి గత 50 సంవత్సరాలకు పైగా విశేషమైన ఆధ్యాత్మిక సేవలు అందించారు.ద్వారకానగర్ పద్మగల వారి స్వగృహం నుండి అంతిమయాత్ర నిర్వహించి కాన్వెంట్ జంక్షన్‌లో గల చావులమదుంలో దహనసంస్కారాలు నిర్వహించారు.ఆయన అకాల మృతికి శ్రీగీతాప్రచారసమితిఅధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎవిరాజశేఖర్, ఉపాధ్యక్షులు పి.జగన్మోహనరావు,కార్యదర్శి వనజాదేవి, కోశాధికారి జీవికే ప్రసాద్ సంతాపం వ్యక్తంచేసారు.

## లోక కళ్యాణార్ధం చండీ సహిత సుదర్శన యాగం

ఆరిలోవ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



లోక కళ్యాణార్ధం చండీ సహిత సుదర్శన యాగం తొటగరువు ఎర్నిమ్మవారి ఆలయ ప్రాంగణంలో సహస్రాధిక దేవాలయ ప్రతిష్ఠాపకులు శ్రీమ శ్రీ రామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పురోహిత కార్యకర్తలు వెల్లడించారు. ఈ మేరకు మంగళ వారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో యాగానికి సంబంధించిన వివరాలను సంఘం అధ్యక్షులు జోష్యుల కామేశ్వర శర్మ వెల్లడించారు. ఐదు రోజులు పాటు ఈ యాగం జరుగుతుందని, ప్రతి రోజూ విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, గోపూజ, తులసీరాధన, సూర్య నమస్కారాలు, చండీ పారాయణ, చండీ హోమంతో పాటు రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదులో భక్తులను భాగస్వాములు చేస్తూ ప్రతి రోజు సాయంత్రం ఏడు గంటల నుంచి సీతారామ కళ్యాణం, వల్లి దేవసేన సహిత సుబ్రమణ్య స్వామి కళ్యాణం, శ్రీ శివపార్వతుల కళ్యాణం, శ్రీ శ్రీనివాసుని కళ్యాణం, శ్రీ సూర్యనారాయణ స్వామివారి కళ్యాణాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మావుడూరు కిషోర్ కుమార్ శర్మ, వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరమణ శర్మ, కోశాధికారి పులఖండం సుబ్రహ్మణ్య శాస్త్రి పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



మధురవాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డా.పి జగదీశ్వర రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ విశాఖ వారికి ఆంధ్ర యూనివర్శిటీ హైస్కూల్ నందు స్కూల్ నందు స్కూల్ నందు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈసేవలో కలెక్టర్ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో 1నుంచి 19వ సంవత్సరములు లోపు వయ స్సు గల బాలబాలికలందరూ ఈరోజు భోజనం అనంతరం ఈ మాత్ర లను మింగాలని తెలియజేశారు డా.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ఈమాత్రలు అన్ని స్కూల్ అన్ని స్కూల్ అంగన్వాడీ కేంద్రములు ఆరోగ్య కేంద్రములకు సరిపడా మాత్రలు ముందుగానే పంపించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినముల్లో భాగంగా విశాఖ జిల్లాలో 1నుంచి19వరకు బాలబాలికలు అంగన్వాడీ ప్రభుత్వ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో చదివే విద్యార్థులకు కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలను వేయడం జరిగింది. ఈమేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు. కారోజు తీసుకొనని వారు తదుపరి ఈనెల 25న మాప్ అప్ రౌండ్ కార్యక్రమం లో ఈ మాత్రలను తప్పక వేసుకోవలసిందిగా కోరారు. విద్యాశాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఇతర శాఖలు సహకారంతో నిర్వహించారు.ఎల్ చంద్రశేఖర్ డిఐఓ ఆర్ శ్రీదేవి, బిసి వెల్ఫేర్ ఎవిఎస్ నరేష్, సిఎంఓహెచ్ డా.ఎన్ వి సమత, పిఓటి బిపిఎస్ కెజి సీతారాం, మెంటార్ ఆఫ్ డైల్లిన్లు పి.ఎల్.ఎస్ నాగభూషణం ఎంపిహెచ్ఇఒ పాల్గొన్నారు.

## స్టార్టప్ సంస్థలను ప్రోత్సహిస్తూ..

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సాహించే ఉద్దేశ్యంతో నిర్వహించే హ్యాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్ర మం నవంబర్ 24వ తేదీన ఆంధ్రాయూనివర్సిటీ వేదికగా జరుగుతుందని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. ఏ హబ్- ఈపీడీసీఎల్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే 13వ ఎడి షన్ హ్యాక్‌ఏపీ హ్యాకథాన్ వేదిక ఆవిష్కరణల ప్రక్రియలో సవాళ్లను ఎదు ర్కొని పరిష్కారాలను ప్రదర్శించే ఆవిష్కర్తలకు కీలక వేదికగా నిలుస్తుం దని పేర్కొన్నారు. ఈ వేదిక ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వాహకులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను మంగళవారం సాయంత్రం ఆవిష్క రించారు. ఈసందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ వ్యవస్థలోని సమస్యలకు పరిష్కారాలు ఆవిష్కరించే స్టార్ట్ అప్ సంస్థలను హ్యాకథాన్‌లో పాల్గొనేందుకు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈవెంట్లో పాల్గొనే స్టార్ట్ అప్ సంస్థలకు అద్భుతమైన అవకాశాలను అందించడంతో పాటు వారి ఆలోచనలు వినూత్న ఆవిష్కరణలకు గల బహుమతులు అందజేస్తామని తెలిపారు. స్టార్ట్ అప్ సంస్థలతో పాటు విద్యార్థులు వృత్తిపరమైన నిపుణులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సహా ఈవెంట్లో పాల్గొనవచ్చని వారిలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సమస్యలకు పరిష్కారాన్ని చూపుతూ హ్యాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఇందులో పాల్గొ నేందుకు ప్రవేశ రుసుము లేదని యువత ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను ప్రదర్శించడానికి భావ సారూప్యత కలిగిన సహచరులతో కలిసి పని చేయడానికి ఈ వేదికను ఉపయోగించుకోవాలని పిలుపు నిచ్చారు. వివరాలకు ప్రతిపాదనలను హెచ్‌టిటిపిఎస్://డాక్స్.గూగుల్.కామ్/ఫార్మ్స్/డి/ఈ/ 1ఫాల్ప్‌క్యూఎల్.సాఢ్‌16యాక్స్‌ఎన్ పిజెడిపిఆర్3 ఏఅవిఎఫ్ఎన్3 3ఎఫ్91డిఎంఆఈఎ3ఇంటుఓకేయ్‌క్యూస్ 8యుక్యూఆడ్-పిఎన్‌ఫైతీఎస్ ఎవిడిఏటు .../వ్యూఫామ్ వెబ్‌సైట్ ను సంప్రదించాలని సూచించారు. నవంబర్ 13వ తేదీ రాత్రి 9గంటల వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ బి డి చంద్రం, కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ బి డి చంద్రం , సీజీఎం బిరామచంద్ర ప్రసాద్, ఏ-హబ్ సీఈఓ రవి ఈశ్వరరావు ఏపీ ట్రాన్స్‌కో కాలక్షలు సీఈ జీ శ్రీమేశ్వరరావు పాల్గొన్నారు.

## జనరేషన్ గ్రీన్ ప్రచారంలో ఈ-వేస్ట్ జాగృతి కార్యక్రమం

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త


ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఒప్పో ఇండియా నేడు జాతీయ స్థాయిలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన డ్రైవ్ తో జనరేషన్ గ్రీన్ క్యాంపెయిన్ రెండవ విడతను ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని రామ్‌జాస్ కళాశాలలో ప్రారంభించాయి. ఈఇంటిటివ్‌కోసం 1,400సంస్థల నుంచి 9వందల మంది దరఖాస్తు చేసుకోగా 5వేల మంది ఎంపికయ్యారు.ఈకార్యక్రమంలో నేషనల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఫోరమ్ ఛైర్మన్ డా.అనిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒప్పో ఇండియా పబ్లిక్ అఫైర్స్ హెడ్ రాకేష్ భరద్వాజ్ ఢిల్లీ రామ్‌జాస్ కళాశాల ప్రిన్సిపల్ అజయ్‌కుమార్ ఆరోరా ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. రోబోట్ కొద్ది వారాల్లో ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజ్ బార్గలోర్‌లోని అమిటీ యూనివర్సిటీ అహ్మదాబాద్‌లోని నిర్మా ఒక్ యూనివర్సిటీ బంగళూరులోని దయానంద్ సాగర్ యూనివర్సిటీ ఎస్‌సీఆర్ సోనిపత్ ఢిల్లీలోని జెఐఎంఎస్ విశ్వవిద్యాలయం తదితర ప్రముఖ సంస్థలలో ఈ వ్యర్థాలపై అవగాహనా డ్రైవ్ నిర్వహించనుంది.

## అనారోగ్యంతో మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం : జిల్లా ఎస్పీ ఎం దీపిక

అనకాపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్‌లో డిప్యూటేషన్ పై హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన పైలా అప్పల నాయుడు కుటుంబానికి ఉమ్మడి విశాఖ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్, ఇతర నగదు మొత్తం రూ.4,15,815/-నగదు చెక్కును తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ దీపిక మృతి చెందిన హోంగార్డ్ భార్య కుమారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో మరణించిన అప్పలనాయుడు కుటుంబానికి సంతాపాన్ని తెలియజేసి వారి భార్య కుమారిని ఓదార్చి భరోసా కల్పించారు. ఎవరైనా విధి నిర్వహణలో మరణించిలేదా పదవి విరమణ పొందినా వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందజేస్తారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం దేవప్రసాద్, ఏ ఓ బి శారద పాల్గొన్నారు.

## మదిని దోచిన 'పల్లవీ' మధుర స్వరాలు



జగదాంబ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పల్లవి సినీ సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించి సంగీత ప్రియులను హుషారెత్తించింది. పల్లాబాబ్జి పాడిన ఇదే పాట ప్రతీ చోట...ఇలాగే ,వెంకటేష్‌మాష్టార్ మాధురి పాడిన స్వాతిలో ముత్యమంతా, ఎ.వెంకట్ పాడిన హాలో గురూ ప్రేమకోసమే, బంగార్రాజు పాడిన పది మందిలో పాట పాడిన, పగటి పూట చంద్రబింబం వంటి పాటలు గాయనీమణులు పాడి ప్రేక్షులను హుషారెత్తించారు. లక్ష్మిస్వరూప వ్యాఖ్యానం చేసిన కార్యక్రమంలో సకల కళాకరులు సరధుం ప్రధానకార్యదర్శి చెన్నా తిరుమలరావు, ఆధ్యాత్మికవేత్త ఎస్.ఫణిస్వామి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సినీ సంగీత విభావరిలో గాయనీ, గాయకులు పలు సినీ గీతాలను మదురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

## అన్ని రంగాలలోనూ టి.సుబ్బరామిరెడ్డికి ఆయనే సాటి : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖపట్నం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

తనకు ఎన్నో విషయాలలో స్ఫూర్తిప్రదాత టి.సుబ్బరామిరెడ్డి అని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. టి.సుబ్బరామిరెడ్డి 81వ జన్మదిన సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ లో ఆయనను బి.విరామ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని పూర్తి ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. తాను ఎప్పుడు భగవంతుడు చూడలేదని కానీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న టిఎస్ఆర్ తనకు భగవంతుడితో సమానమని సుబ్బరామిరెడ్డితో పాటు ఆయన సతీమణి ఇద్దరినీ కూడా పార్వతీ పరమేశ్వరులుగా తాను భావిస్తానని ఆయన తెలిపారు.

## స్థానిక ఏరియా ఆసుపత్రిలో డా.భారతి ఆధ్వర్యంలో ప్రధాని జన్మదిన వేడుకలు

అగనంపూడి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన ఉత్సవాలు సందర్భంగా అగనంపూడి బిజెపీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ముఖ్య అతిథిగా ఏరియా అసుపత్రి సూపరిడెంట్ డా. జె భారతి కేక్ కటింగ్ చేసి అందరికీ పంపిణీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూప్రధాని మోడీ భారతదేశానికి కవచం లాగా నిలబడి ప్రపంచ దేశాల్లో మన మన భారతదేశం ప్రాముఖ్యతను చాటి చెప్పారని 70సంవత్సరాలు దాటిన వారికి వైద్య ఇన్సూరెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది.

## శుభ్రతతోనే ఆరోగ్యం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



శుభ్రత తోనే ఆరోగ్యమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అందరు ఆరోగ్యంగా జీవించేందుకు కృషి చేద్దామని, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని ప్రజలకు పిలుపు నిచ్చారు. మంగళవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రారంభమై, పదేళ్ళు నిండటాన్ని పురస్కరించుకొని, రేఖపల్లిలో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, మిని గురుకుల పాఠాశాలల బాలికతో స్వచ్ఛతే హే సేవ (స్వచ్ఛమైన సేవ) ర్యాలి నిర్వహించారు. చిన్నారులు ప్లే కార్డులు చేత బూని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు తీశారు. రేఖపల్లి జాంక్షన్ రోడ్డు వద్ద చిన్నారులు మానవ హారం నిర్వహించి, స్వచ్ఛ భారత్ కొరకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం రేఖపల్లి తోపాటుగా, వివిధ గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి, వీధుల వెంట చెత్తా, చెదారాన్ని తొలగించి, వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో రేఖపల్లి పంచాయతీ కార్యాదర్శి డి.శివకుమార్, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, ఆశా వర్కర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పై జరిమానా

నక్కపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

అక్రమంగా ఇసుక తరలిస్తున్న మండలంలోని డిఎల్ పురం గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను సీఐ కుమారస్వామి కి అందిన సమాచారం మేరకు ఉపమాక వద్ద ఎస్ఐ సన్నీ బాబు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్ల కు జరిమాన విధించి విడిచిపెట్టారు.

## గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధికి చర్యలు

రంపచోడవరం సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



– ఏజెన్సీ లోని గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారి సమావేశపు హాలులో వ్యవసాయ అనుబంధ శాఖలతో గిరిజన రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయుట కొరకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని అన్ని మండలాలలోని ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీ గిరిజన రైతులతో చేయించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని రైతుల భూములలో మట్టి నమూనాలతో ఏ పంటలు సాగు చేయుచున్నది ల్యాండ్ ప్రొఫైలుతో మండలాల వారిగా నివేదికల సమర్పించాలని ఆయన అన్నారు. అగ్రికల్చరల్, ఆర్టికల్చరల్ ఇంజుమురేషన్ చేయాలని అన్నారు. చేపల పెంపకం రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ ఎఫ్డిఓ బాలాజీని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. మారుమూల ప్రాంతాలలో నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాజెక్ట్ అధికారి వారి దృష్టికి తీసుకురాగా ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి సెల్ టవర్లు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు అదేవిధంగా కోతుల నివారణకు రైతులకు సోలార్ పెంచింగ్ ఏర్పాటు చేసిన యెడల రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాజెక్ట్ అధికారి వారి దృష్టికి, సబ్ కలెక్టర్ సోలార్ పెంచింగ్ ఏర్పాటు కొరకు ముందుగా రైతుల భూములను గుర్తించాలని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ కెవి చౌదరి, సావిత్రి, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సూర్యనారాయణ, అన్ని మండలాలకు సంబంధించిన వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి



రంపచోడవరం సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

రంపచోడవరం గురుకుల కళాశాలలోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రంపచోడవరం గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ అనుచితముగా ప్రవర్తించారని విద్యార్థులు ఆసుపత్రిలో జాయిన్ అయిన విద్యార్థులను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ పరామర్శించడం జరిగింది అదేవిధంగా కళాశాలలో ఏ సమస్యలు ఉన్నాయి విద్యార్థులను అడగగా నీటి సమస్య బాత్రూముల సమస్య పరిష్కరించాలని విద్యార్థులు ప్రాజెక్ట్ అధికారి వారి దృష్టికి సబ్ కలెక్టర్ వారి దృష్టికి తీసుకురావడం జరిగింది నీటి సమస్య, బాత్రూముల సమస్య పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలియజేయడం జరిగింది. విద్యార్థులందరూ బాగా చదువుకొని పెద్దపెద్ద ఉద్యోగులు పొందే విధంగా పట్టుదలతో ఎదగాలని ఆయన అన్నారు. ఈ సమస్యపై రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో పాటు మరి కొంతమందితో దర్యాప్తు కొరకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్న ఎడల ఎప్పుడైనా సరే మా దృష్టికి తీసుకురావాలనిఆమె అన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్రభుత్వ కళాశాలలు పాఠశాలలు పనిచేయాలని ఆమె తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి వారు వెంట ఆస్పత్రి ఆర్ఎం వెంకట ఇందిరా, వైద్యాధికారులు క్రాంతి కిరణ్,ప్రేమ్ కుమార్, వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు

గాజువాక, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



కూర్మన్నపాలెం జీవీఎంసీ 86 వ వార్డు బీజేపీ అధ్యక్షులు తండాన వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ రాష్ట్ర మీడియా కోర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి హాజరయ్యారు. ముందుగా ప్రధాని నరేంద్రమోడీ గోత్ర నామాలతో అర్చన చేసి పూజలు చేసారు.ఈ సందర్భంగా వెన్నా శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రదాని మోదీ 74 వ పుట్టినరోజు సందర్భంగా ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహిస్తున్న పక్షోత్సవాలలో భాగంగా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రజలకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే విశాఖపట్నం స్టీలు ప్లాంట్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలపై రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని పూర్తి సామర్థ్యంతో పని చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు.అనంతరం మిఠాయిలు పంచి,ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తండాన వెంకట్రావు ,టివిఆర్ కృష్ణంరాజు ,కరణం వెంకట్రావు ,సాంసంగ్ సురేష్,రామ్మోహనరావు ,కర్రి ఈశ్వరరావు ,తుంపాల శ్రీను మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సంస్కరణల రూపకర్త ప్రధాని నరేంద్ర మోదీ



గాజువాక, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోదీ అని భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయం ఆవరణలో కెఎన్నార్ ఫౌండేషన్,బొత్స ఉమా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదానం,ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ముఖ్య అతిథిగా నరసింగరావు పాల్గొని మాట్లాడారు. ప్రధానిగా ఆయన దేశానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు.అన్ని రంగాల్లోనూ దేశాన్ని ప్రగతి బాటలో నడిపిస్తున్న మోదీ ఆశయ సాధనలో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్,వందేభారత్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించగా స్ఫూర్తి హెల్త్ ఎడ్యుకేషన్ ట్రస్ట్,మెడికవర్,ఎం కె డెంటల్ ఆసుపత్రులు వైద్య శిబిరం ద్వారా సేవలందించాయి. ఈ కార్యక్రమంలో బొత్స జగదీష్,దిలీప్,భాజపా నాయకులు గూటూరు శంకర్రావు,బాటా శ్రీనివాస్, కృష్ణంరాజు, యువశ్రీ, రోహిణి, తేజస్విని, నాగేశ్వరరావు, శశిధరన్ పిళ్లై,ముసలయ్య,అప్పలరాజు,సోమశేఖర్,ధూపం సత్యనారాయణ , రంగనాయకులు,తదితరులు పాల్గొన్నారు డాక్టర్ రవి కుమార్,డాక్టర్ మౌనిక కోరుకొండ,మెడికవర్ హాస్పటల్ డాక్టర్ వెంకటేష్,డాక్టర్ కల్యాణి , శ్రీనివాస్ తదితరులు వైద్య సేవలు అందించారు.

## సర్పానదిలో అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

మాకవరపాలెం సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



మండలంలోని సర్పానది సమీపము నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై పి.దామోదర్ నాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కొండల అగ్రహారం సమీప సర్ప నది పరివాహము నుంచి అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను తమ సిబ్బంది అదుపులో తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఇసుకతో పట్టుబడిన రెండు ట్రాకర్లకు ఒక్కొక్క దానికి అపరాధ రుసుముగా పదివేలు చొప్పున వేయడం జరిగిందన్నారు. మండలంలో ఇసుక అక్రమ రవాణా జరిగితే సహించేది లేదని ఎస్సై దామోదర్ నాయుడు హెచ్చరించారు.

## సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



మాకవరపాలెం సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

సత్య సాయి సేవా ట్రస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థలు సహకారం ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో అవసరమని సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు భీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ పాత్రో అన్నారు. ఈ మేరకుమంగళవారం మండలంలోని శెట్టిపాలెం బీబీ పాలెం ఎంపీయుపి పాఠశాలలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి వికాస్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామనాయుడు మాట్లాడుతూ సత్యసాయి వంటి ట్రస్టీలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు వంటి పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు సహకారం ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మరింత ప్రోత్సాహకం లభిస్తుందన్నారు. సర్పంచ్ కిషోర్ పాత్ర మాట్లాడుతూ పాఠశాలలు పురోగతిని సాధించాలంటే ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థల ప్రోత్సాహం ఎంతో అవసరమన్నారు. పాఠశాలల అభివృద్ధికి సర్పంచులుగా తమ వంతు సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజర్ శ్రీనివాసరావు యు పి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జీ కరుణ పంచాయతీ కార్యదర్శి గోపి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పి.యం.ఏ వై నూతన గృహ ప్రవేశ కార్యక్రమం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



శరభవరం గ్రామంలో 2021..22 సం.లో ప్రధానమంత్రి గ్రామీణ పథకంలో రూ.1.80 లక్షలు ప్రభుత్వ ప్రోత్సాహంతో ముర్ల రామలక్ష్మి, బాలరాజు దంపతులు నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమం సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి అధ్యక్షతన గృహనిర్మాణ శాఖ ఇన్ ఛార్జ్ ఏ. ఇ వెంకటరాజు ఆధ్వర్యంలో జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు పూజలను చేశారు. అనంతరం రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ప్రారంభించారు. గృహయజమానులకు ఎంపీపీ వెంకటలక్ష్మి, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణరావు నూతన వస్త్రాలు, స్వీట్స్ ను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజ్యలక్ష్మి, ఎంపీపీ జి.వెంకటలక్ష్మి, తాము సూరిబాబు, లోతా లక్ష్మణరావు గృహనిర్మాణ శాఖ ఏ. ఇ వెంకటరాజు, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి రొంగల కిషోర్, చందు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు ఇళ్లు మంజూరు చేస్తాం: దినేష్‌కుమార్



పాడేరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

అర్హులైన లబ్దిదారులందరికి ఇళ్లు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. 2021–22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకంలో నిర్మాణాలు పూర్తి చేసిన గృహాలను జిల్లాలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది. మంగళవారం పాడేరు మండలం ఉబ్బేడిపుట్టు గ్రామంలో నిర్మాణాలు పూర్తి చేసిన రెండు ఇళ్లను గృహ ప్రవేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 17,111 గృహాలు మంజూరు చేయగా జిల్లా వ్యాప్తంగా 2871 గృహ నిర్మాణాలు పూర్తి చేసి మంగళవారం గృహ ప్రవేశాలు చేయడం జరిగిందన్నారు. జిల్లా పి. ఎం. జన్మన్ కింద మరో 25 వేల గృహాలు నిర్మించడానికి చర్యలు చేపట్టామన్నారు. మెదటి విడతలో 8 వేలు, రెండవ దశలో 17 వేలు గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు. గతంలో పి.యం ఆవాస్ గ్రామీణ్ కింద మిగిలిపోయిన గృహాలకు సర్వే చేసి మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ పి.డి. బి. బాబు, పలువురు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దృష్టికి ఏజెన్సీ సమస్యలను తీసుకెళ్లిన ఎమ్మెల్యే శిరీష దేవి

రంపచోడవరం సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ని మంగళవారం నాడు మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి భర్త విజయభాస్కర్ తెలిపారు. ఏజెన్సీ లో ఉన్న ప్రధాన సమస్యలను మంత్రి దృష్టి తీసుకెళ్లడం జరిగిందని ప్రధానంగా భూమి అధికంగా ఉందని గత ప్రభుత్వం లో తొలగించిన రేషన్ కార్డులను పింఛన్లను తిరిగి పునరుదించాలని కోరడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం నియోజవర్గంలో పలు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరకు ఉన్నందున ఖాళీలను భర్తీ చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పోలవరం విలీన నాలుగు మండలాలు చింతూరు, కూనవరం, వీఆర్ పురం. ఏటపాక ప్రజలు పడుతున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలియజేయగా ఏజెన్సీ లో ఉన్న సమస్యలు అన్ని తీరుస్తామని మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## రాష్ట్ర పద్మశాలి సంఘం కో కన్వీనర్ గా నియమితులైన కొప్పల రమేష్



భీమునిపట్నం సెప్టెంబర్, 17 ప్రభాతవార్త

అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం కో కన్వీనర్ గా నియమితులైన ఉత్తరాంధ్ర నాయకులు కొప్పల రమేష్ ని తిరుపతి పద్మశాలి సమావేశంలో సన్మానిస్తున్న అఖిల భారత సంఘం సెక్రటరీ వడ్డే నరసింహులు, రాష్ట్ర కన్వీనర్ జి.వి.నాగేశ్వరావు , యూత్ ప్రెసిడెంట్ బల్ల పరమేష్ ,పద్మశాలి సంఘీయులు. కో కన్వీనర్ గా నియమించిన అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగడ్ల స్వామి, జనరల్ సెక్రటరీలు గెడ్డం జగన్నాధం, వానపల్లి వెంకటరావు, స్టేట్ కన్వీనర్ నాగేశ్వరావు గార్లకు ధన్యవాదాలు కొప్పల రమేష్ తెలిపారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమం



భీమునిపట్నం సెప్టెంబర్, 17 ప్రభాతవార్త

మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల కృష్ణంరాజుపేటలో స్వచ్ఛత ఏ సేవ అనే కార్యక్రమం జడ్పిటిసి సభ్యులు శ్రీ గాడు వెంకటప్పడు, సర్పంచ్ వెంకటనారాయణ ,సింగన బంధ గ్రామ పంచాయతీ సెక్రటరీ నలిని ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ రవళి , ఏఎన్ఎం సభ్యులు సచివాలయం సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సత్యనారాయణ , ఇతర ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు ఈ రోజు నుంచి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఏ సేవ అనే ఈ కార్యక్రమం జరుగుతుందని అందరూ పరిశుభ్రత పాటించాలని తప్పనిసరిగా మరుగుదొడ్లు వాడాలని చెప్పారు అనంతరం గ్రామంలో ర్యాలీ ప్రదర్శించి మానవహారం నిర్వహించారు

## మాదకద్రవ్యాల దుష్ప్రభావలపై పాఠశాల , కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు



అనకాపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

జిల్లాలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలను తెలియజేసి వాటి వినియోగాన్ని అరికట్టడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నర్కో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావలపై పాఠశాల, కళాశాలల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రైల్వే స్టేషన్లు , ఆర్టీసీ బస్టాండ్లలో కూడా తనిఖీలు నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని డీఈవో ని ఆదేశించారు. మండల స్థాయిలో మండల రెవెన్యూ అధికారి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, విలేజ్ స్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకు%శీ%టూమ్మన్నారు. ఇటువంటి రుగ్మతలను రూపుమాపేందకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని అందుకే మాదకద్రవ్యాలను అరికడదామన్నారు. జిల్లాల నాలుగు చెక్ పోస్టులు ఉన్నాయని, వాటితో పాటు అదనంగా డైనమిక్ చెక్ పోస్టులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి. నర్సీపట్నం ఆర్డీఓ జయరాం, చిన్ని కృష్ణ, కమిటీ సభ్యులు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వైపే అడుగులు : - వీఎంఆర్డీఏ జేసి రమేష్

విశాఖపట్నం సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



వీఎంఆర్డీఏ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అభివృద్ధి వైపు అడుగులు వేస్తామని వీఎంఆర్డీఏ జాయింట్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కొమ్మి రమేష్ తెలిపారు... మంగళవారం వీఎంఆర్డీఏ ఉద్యోగ్ భవనంలోని ఆయన కార్యాలయంలోకి వచ్చి స్టాఫ్ ని పలకరించారు. గతంలో వుడా అదనపు వీసీగా బాధ్యతలు నిర్వహించారని తద్వారా పాత సిబ్బందిని గుర్తించి పేరు పేరున పలకరించారు..గతంలో కాకినాడ కమీషనర్ గా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఎటువంటి ఆరోపణలకు తావు లేకుండా సిబ్బందిని కలుపుకుంటూ పనులు వేగవంతంగా జరిపిస్తామని ఈ సంధర్భంగా తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్వాడా

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా నిర్వహించే సేవా పక్షత్సవాల్లో భాగంగా బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి విష్ణుకుమార్‌రాజు విచ్చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో భారతీయ జనతా పార్టీ మూడవసారి అధికారంలోకి వచ్చిన సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కష్టకాలంలో దేశ ప్రజల ఆరోగ్యం కోసం ఆహో రాత్రులు కష్టపడుతూ భారత మాత గర్వపడే విధంగా పరిపాలనను కొనసాగిస్తున్న మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈఏడాది కూడా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి అనేకమంది వ్యక్తులు స్వచ్ఛందంగా విచ్చేసి రక్తదానం చేసారని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలు వృద్ధులు వికలాంగులకు పండ్ల, పంపిణీ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధ లక్ష్మీ నారాయణ జిసి నాయుడు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వరరావు బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, నాయకులు,పాల్గొన్నారు.

## 27 నుంచి అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

**ఆరిలోవ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

భారతదేశంలో అత్యంతగా ఎదరు చూస్తున్న పండగ, అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ఈ నెల 27 నుండి ప్రారంభమవుతుంది. ప్రైమ్ సభ్యులకు ఇది 24 గంటల ముందుగా అందుబాటులో ఉంటుంది. కస్టమర్లు విస్తృత శ్రేణి ఉత్పత్తుల ఎంపికపై భారతదేశపు ప్రాధన్యత నివ్వబడిన రియు నమ్మకమైన ఆన్‌లైన్ మార్కెట్ ప్రదేశంపై వేగవంతమైన, నమ్మకమైన సౌకర్యంతో ఆకర్షణీయమైన డీల్స్‌ను గొప్ప విలువకు ఆనందించవచ్చునని అమెజాన్ ఇండియా ఉపాధ్యక్షులు సౌరబ్ శ్రీవాస్తవ అన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

మహారాణిపేట బ్రాంచ్

డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020

ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

[illegible]

తేదీ : 17.09.2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా


## ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆధ్వర్యంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు జరిపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని సామాన్య ప్రజల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలలో ప్రధానంగా రైతుల కోసం ప్రధానమంత్రి కిషాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ఇరవై ఏవల కోట్ల రూపాయలను 9.3కోట్ల మంది రైతులకు అందజేశారని అనానరు మధ్యతరగతి ప్రజల కోసం వారి వార్షిక ఆదాయం 7కోట్ల లోపు ఉన్న వారికి ఆదాయ పను ్న నుండి మినహాయింపు కల్పించారని అదే విధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద స్వంత ఇంటి కల నెరవేర్చేందుకు 4కోట్ల 27లక్షల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం క్రింద 2.5లక్షల పై కప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసి వారికి విద్యుత్ బిల్లుల భారం నుంచి కాపాడారని అన్నారు. కేవలం వంద రోజులోనే మూడు లక్షల కోట్ల రూపాయలను రోడ్లు నౌకాయానం వంటి రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి కేటాయించడం జరిగిందని తెలిపారు.

## మహిళల్లో పీసీఓఎస్ సమస్యపై అవగాహన సదస్సు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

భారతదేశంలో చాలా మంది మహిళలకు ప్రభావితం చేసే పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి అర్ధం చేసుకోవటానికి సెప్టెంబర్‌లో పీసీఓఎస్‌అవేర్‌నెస్ నెలను జరుపుకుంటారని ప్రముఖ న్యూట్రిస్నిస్ట్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణమూర్తి అన్నారు.పీసీఓఎస్ మాసం సందర్భంగా మహిళల్లో పీసీఓఎస్ సమస్యపై హోటల్‌లో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ పీరియడ్స్ సరిగా రాకపోవటం మగ ఆర్మోన్ల స్థాయిలో అధికంగా ఉండటం అండాశయంలో తిత్తులు, వంటి లక్షణాలతో కూడిన పీసీఓఎస్ కారణంగా బరువు పెరగడం, మొటిమలు, ఆవాంఛిత రోమాలు, సంతానోత్పత్తి సమస్యలు వంటి లక్షణాలకు దారి తీస్తుందన్నారు

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులకు..

**అనకాపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుంచి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రధానమంత్రిఆవాస్ యోజన 2.0మార్గదర్శకాలను వరుంచవల్ విధానంలో మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ విజయక్రిష్టన్ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు, గృహ నిర్మాణశాఖ డీఈలు ఇఇలు, ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు గృహ లబ్ధిదా రులు తదితరులు పాల్గొన్నారు. ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ శాషనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తితో కలిసి జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా గృహాల మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నమూనా తాళాలను అందజేశారు.

## ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన (పిఎంఏవై)

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఏవై) 2.0పథకాన్ని మంగళ వారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో ఈ ప్రాజెక్టును భారతప్రధాని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని మంగళవారం విశాఖ పట్నం కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్, విశాఖ తూర్పు పశ్చిమ నియోజక వర్గాల ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు) వీక్షించారు. ఈకార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ పథక సంచాలకులు డి.అఖిల, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

విశాఖపట్నం కూర్మన్నపాలెం 86వ వార్డు బీజేపీ అధ్యక్షులు తండాన వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ రాష్ట్ర మీడియా కోర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి హాజరయ్యారు. ముందుగా ప్రధాని నరేంద్రమోడీ గోత్ర నామాలతో అర్చన చేసి పూజలు చేశారు. ఈసందర్భంగా ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న పక్షోత్సవాలలో భాగంగా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రజలకు కార్యకర్తలకు పిలుపు నిచ్చా రు. అలాగే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్య లపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని పూర్తి సామర్థ్యంతో పని చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం మిఠాయిలు పంచి, ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నానన్నారు. తండాన వెంకట్రావు టివిఆర్ కృష్ణంరాజు కరణం వెంకట్రావు సాంసంగ్ సురేష్, రామ్మో హన్‌రావు కర్రి ఈశ్వరరావు, తుంపాల శ్రీను, పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 21న మ్యానుఫ్యాక్టరింగ్ ఇండస్ట్రీపై వెబ్‌నార్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

పరిశ్రమ 4.0అనేది నాల్గవ పారిశ్రామిక విప్లవానికి ఒక పదమని సాంకేతిక విద్యా పరషత్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.టివి రామకృష్ణ అన్నారు. మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీపై మలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21న వెబ్‌నార్ ఉచిత వెబ్‌నార్ కార్యక్రమం బ్రోచర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ తయారీ రంగంలో డిజిటలైజేషన్, ఆటోమేషన్ చాలా ప్రాముఖ్యమన్నారు. భారేత దేశంలో మెకానికల్ ఇంజినీరింగ్ పరిధి చాలా విస్తృతంగా ఉందని ఆటోమొబైల్ ఏరోస్పేస్ ఎనర్జీ కన్‌స్ట్రక్షన్, మరెన్నో రంగాలలో అవకాశాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. మారు తున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఈ వెబ్‌నార్ నిర్వహి స్తున్నామని మిలీనియం స్టాఫ్‌వేర్ సొల్యూషన్స్ బిడిఈ ఎం.శివకృష్ణ తెలిపారు. ఈవెబ్‌నార్ కు ముఖ్యఅతిథిగా సాంకేతిక విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ప్రొఫెసర్ ఎం.పద్మనాభం వక్తగా మిలీనియం సాప్టవేర్ సొల్యూషన్స్‌లో ఎం.శ్రీనివాస్ ట్రైనర్ డిజైన్ ఇంజనీర్ పాల్గొంటారన్నారు. వెబ్‌నార్‌లో పాల్గొనేవారు కంపెనీ వెబ్‌నార్ పాల్గొనే వారు కంపెనీ వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్:// డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.మిలినియం సాఫ్ట్ సోల్. కమ్‌లో సెప్టెంబర్ 17నుంచి సెప్టెంబర్ 21 సాయంత్రం 5.30గంటలవరకు రిజిస్ట్రర్ చేసుకోవాలని ఆయన వెల్లడించారు. ఇతరవివరాలు కోసం 92487 53099, 9154084157నంబర్లలో సంప్రదించాలని శివకృష్ణ కోరారు.

## ఆంధ్రక్రికెట్ అభివృద్ధికి తొలి అడుగు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

ఆంధ్రక్రికెట్ అభివృద్ధికి తొలి అడుగు పడింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో యువ క్రికెటర్లు మహిళా క్రికెటర్లను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై భారత మాజీ క్రికెటర్ రాబిన్ సింగ్‌తో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి సానా సతీష్ బాబు చర్చించారు. విశాఖలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మంగళవారం ఏసీఏ కార్యదర్శి సానా సతీష్‌తోపాటు అపెక్స్ కౌన్సిల్ సభ్యులు రూబిన్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఆంధ్రలో రాబోయే రోజుల్లో క్రికెట్ అభివృద్ధికి సంబంధించిన రాబిన్ సింగ్‌తో అపెక్స్ కౌన్సిల్ సభ్యులు చర్చించటం పట్ల సీనియర్ క్రికెటర్లు హర్షం వ్యక్తం చేశారు.

## సాంస్కృతిక సార్వభౌమ సుబ్బిరామరెడ్డికి..

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ప్రజలకు సేవాకార్యక్రమాలు చేయటంలో చేతికి ఎముకలేని మహారాజు టి.సుబ్బిరామిరెడ్డి అని అటువంటి మహా వ్యక్తి జన్మదిన కార్యక్రమాలలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తూన్నామని జీపిఎల్ అసోసైట్ ఉపాధ్యాక్షులు ఎస్.ఎ.హాకీమ్ అన్నారు. మంగళవారం టి.సుబ్బరామిరెడ్డి 81వ జన్మదిన సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ లో ఆయనను బి.విరామ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద్భంగా సుబ్బిరామిరెడ్డికి హాకీమ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని పూర్తి ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. గత 42 ఏళ్ళగా విశాఖ, విజయనగరం ప్రజలకు చేసిన సేవాకార్యక్రమాలు విశాఖ ప్రజలు ఉన్నంతవరకూ మర్చిపోరని ఆయన గుర్తు చేసారు. 5 కోట్ల సొంత నిధులతో కెజిహెచ్ కు వచ్చే రోగుల కోసం సహాయకుల ధర్మసత్రం ఉచిత భోజన సదుపాయం, 40 లక్షల మొక్కల పెంపకానికి విశేష కృషి, ఉచిత మంచి నీరు, వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ, కుట్టు మిషన్లు, ఐరన్‌బాక్సులు, పెదల కొరకు ఉచిత మందుల పంపిణీ, సుమారు 25 వేల మందికి ఉచిత కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్‌లు, ఉచిత అంబులెన్సు సరీస్సులు, విశాలో హోమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి విశేషకృషి, విశాఖ ప్రజల కొరకు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల తోపాటు 500 దేవాలయాలు, 150 చర్చిలకు, 50 మసీదులకు సహాయ సహకారాలు అందించారని ఆయన ఎస్.ఎ.హకీమ్ వివరించారు. జీపిఎల్ వైస్ ప్రెసిడెంట్ జి.వెంకటరెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జీ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారు

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్

**జగదాంబ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

వైసిపి పాలనలో విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్ విమర్శించారు. యూనివర్శిటీలలో జగన్‌రెడ్డి తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారిని వీసిలుగా నియమించి రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారని ఆరోపించారు. నాడు నేడు పేరుతో కోట్లు దండుకున్నారు తప్ప, విద్యార్థులకు ఏమైనా మేలు చేశారా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో భ్రష్టుపట్టిన విద్యావ్యవస్థకు పునర్వైభవం తెచ్చే దిశగా [illegible]

## స్వచ్ఛత హై భారత్ ర్యాలీ ప్రారంభం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

స్వచ్ఛత హై భారత్ ర్యాలీ కార్యక్రమాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. బస్టాండ్ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహ దిమ్మ తొలగింపు పై వైసీపీ నాయకులు తీరు బాగోలేదంటూ విమర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...అన్నారు మానవారంగాఇ ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిధిలో ఇంటి ఆవరణలో గల చెత్తను తడి చెత్త పొడి చెత్త అని వేరుచేసి సేకరించిన వారికి వచ్చినచో వారు దాన్ని చెత్తనుంచి సంపదన సృష్టించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీనికి మీరందరూ సహకరించాలని కోరారు. ఎవరైతే చెత్తను ఇంటి ముందు కానీ పక్క ప్రదేశాల్లో పడి వేసినచో అట్లా పడేసిన వారికి ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు అందవు అని ఇది ఈరోజు నుంచే ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే విజయకుమార్ స్పష్టంగా తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలని ఉద్దేశం ఉంటే ప్రతి ఒక్కరు చెత్త పొడి చెత్తను రెండు బాస్కెట్‌లో వేసి చెత్తను సేకరించే వారికి ఇవ్వాలని తెలియజేశారు అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞలో నేను పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన సరికొత్త భారత దేశాన్ని రూపొందించే దిశగా ఈరోజు నుంచి ప్రారంభమై రెండవ తేదీ వరకు మహాత్మా గాంధీ జయంతి నాటికి ముగియనున్నా స్వచ్ఛతయే సేవా అనే కార్యక్రమాన్ని ఉద్యమ స్థాయిలో ఇళ్లల్లో పాఠశాలలో ఆరోగ్యకేంద్రాలలో రైల్వేస్టేషన్లో బస్టాండ్లో చెరువులలో కొండలలో ఇంకా ఇతర అన్ని సంచార ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రత పాటించేటట్లు చూస్తానని మన సొంత వినియోగం కోసమే కాకుండా మరుగుదొడ్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేని ఇతరుల కోసం రెండు గుంతల మరుగుదొడ్లు నిర్మించుకునేట్లు చూడటం ద్వారా మన గ్రామాలు పట్టణాలు బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా ఉండేటట్లు మరుగుదొడ్లు నిరంతం వాడకం చేతులు పరిశుభ్రత ఇంకా ఇతర స్వచ్ఛత అలవాట్లు అలవర్చుకున్నటట్లు చేయడం ద్వారా ప్రజల్లో ప్రవర్తన మార్పు తీసుకువస్తానని ఘన ద్రవ వ్యర్థ పదార్థాలు నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు చూస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానని ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు. బస్టాండ్ కూడలి వద్ద గల వైయస్సార్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని దిమ్మ అడ్డుగా ఉందని ఎక్స్ప్రెస్ సర్వీసులు వోల్వో సర్వీసులు ఈ విగ్రహం వల్ల కాంప్లెక్స్‌లోకి రావడం లేదని డ్రైవర్లు పలుమార్లుముని ్సపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారని దీనిపై వైసీపీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి కానీ ఇలా రాజకీయాలు చేయడమేటిని ప్రశ్నించారు. దూరప్రాంతాలకు వెళ్లేవారికి బస్సు సౌకర్యాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎలమంచిలి పట్టణంలోకి ఎక్స్ప్రెస్ సర్వీసులు వస్తున్నా ్నయని కానీ ఈ విగ్రహం చుట్టూ ఉన్న దిమ్మవల్ల ఎక్స్ప్రెస్ సర్వీసులకు ఆటంకం కలుగుతుందని డ్రైవర్లు పలుమార్లు మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిగా తన దృష్టికి వచ్చిందని అక్కడ స్థల ప్రభావం చూసి వైసీపీ నాయకులతో చర్చించి బొమ్మను ఒకవేళ తీయించాలంటే వేరే ప్రాంతానికి తరలించేటట్లు చూడాలని తెలిపానని అన్నారు. చిన్న దిమ్మ తొలగించి అక్కడ గోడ కేట్ట వరకు కూర్చీలో వేసుకుని కట్టించే కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు చేయించారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు బొమ్మ రాజకీయాలు మాని ప్రజలకు మేలు చేసి కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ ధనుంజయ్ రావు ఇన్చార్జి కమిషనర్ భాస్కరరావు ఎంపీడీవో, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ఏఈ గణపతి సుబ్బారావు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి పట్టణ ఎస్సై సావిత్రి రూరల్ ఎస్సై ఫణీంద్ర సచివాలయం సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎస్సార్ పుట్టినరోజు వేడుకలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

కేంద్ర మాజీ మంత్రి డా.టి.సుబ్బరామిరెడ్డి (టీఎస్సార్ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. సిరిపురంలోని ఆయన నివాసంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. వక్తలు ప్రసంగిస్తూ టిఎస్సార్ కేంద్ర మంత్రిగా విశిష్టమైన సేవలను అందిచ్చారని అన్నారు. సొంత నిధు లతోను టీఎస్సార్ ఎన్నో సేవలంది చారని విశాఖ అభివృద్ధి విషయంలో ఆయన తీసుకున్న చొరవ మరువరానిదని కొని యాడారు. టిఎస్సార్ కార్యదర్శి ఎస్‌కే భాషా, ఐఎన్‌టి యూసీ నేత మంత్రి రాజ శేఖర్ వైసీపీ నేత దల్లి రామ కృష్ణారెడ్డి పిన్నింటి ఆదిబాబుతో పాటు టీఎస్సార్ అభిమా నులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఆర్చిడ్ ఏఎంఎస్ విభాగం ప్రారంభం

**ఆరిలోవ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

ఆర్ అండ్ డి మార్కెటింగ్‌లో నైపుణ్యం కలిగిన ఔషద విలువ చైన్ చెన్నైకి చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ, ఆర్చిడ్ ఫార్మా భారతదేశంలో యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ యొక్క క్లిష్టమైన సవాలును పరిష్కరించడంలో సహాయం చేయడంపై దృష్టి సారించిన ప్రత్యేక విభాగం, ఆర్చిడ్ ఏఎంఎస్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రక టించింది. వినూత్న ఉత్పత్తులు, సమగ్ర మద్దతు కార్యక్రమాలు, డిజిటల్ పరిష్కారాల ద్వారా భారత దేశంలో ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యాంటీమైక్రోబయల్ రెసిస్టె న్స్ ముప్పును పరిష్కరించడం ఈ వ్యూహాత్మక చర్య లక్ష్యం అని సంస్థ ప్రతినిధి తెలిపారు. ప్రభావవంతమైన యాంటీమైక్రోబయల్ స్టీవార్డ్‌షిప్ ప్రోగ్రామ్‌లను అమలు చేయడానికి, రాబోయే రెండు మూడు సంవత్సరాలలో 2,500-3000 ఆసుపత్రు లు, ఆరోగ్య సంరక్షణ సంస్థలతో భాగస్వామి కావాలని కొత్త సంస్థ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.


**PUBLIC NOTICE**

This is to bring to your notice that **M/s. Ayaansh Infrastructure Rep.by Managing Partner M. Sri Krishna Satish,** S/o. M.V. Tata Rao, having its office at GF, Plot No: LIG 28, Lawsons Bay Colony, VSKP, entered into an agreement to purchase below schedule property from Ashok Kumar Agarwal rep.by his GPA holder **M/s Ramayasasvi Agro & Infrastructure Pvt Ltd.**

Therefore the Public in general are hereby called upon that any person having objection to such proposed transaction over the schedule property or having prior interest /charge/ possession in any manner whatsoever with respect to the below said property shall put forward their objections within SEVEN DAYS (07) in writing to us at the address mentioned above with necessary documentary proofs, else it will be treated as if there are no third party interests or objections or charges or possession etc., over the below schedule property and that we will proceed further by registering the schedule property and thereafter the claims of whatsoever manner will not be entertained and does not bind on us.

**SCHEDULE**

All that site together measuring an extent of 997.71 Sq yrds or 834.21 Sq.Mts., in Bit Nos: 10, 11, 12, 13A and 13B covered by S.No.22/1 & 22/2, Katha No: 317, situated at Lakshmipuram Village, Pendurthi, Visakhapatnam within the limits of the Greater Visakhapatnam Municipal Corporation and SRO, Pendurthi is bounded as follows: **Boundaries of Bit No:- 10: East :** 30' feet wide road, **South :** Bit No: 9, **West :** Others land, **North :** Bit No: 11. **Boundaries of Bit No:- 11: East:** 30' feet wide road, **South :** Bit No: 10, **West :** Others land, **North :** Bit No: 12. **Boundaries of Bit No:- 12: East :** 30' feet wide road, **South :** Bit No: 11, **West :** Others land, **North :** Bit No: 13A. **Boundaries of Bit No:- 13A: East:** 30' feet wide road, **South :** Bit No: 12, **West :** Others land, **North :** Bit No: 13B. **Boundaries of Bit No:- 13B: East:** 30' feet wide road, **South :** Bit No: 13A, **West:** Others land, **North :** Bit No: 13C.

**M/s. Ayaansh Infrastructure, Managing Partner: M. Sri Krishna Satish, GF, Plot No: LIG 28, Lawsons Bay Colony, VSKP. Cell No: 76598 83355**



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

సీతమ్మధార బ్రాంచ్

డోర్ నెం.50-53-11/8, రవి ప్లాజా, సీతమ్మధార, విశాఖపట్నం, ఆం.ప్ర-530013.

ఫోన్ : 0891-2552472, 2726035, ఇ-మెయిల్ : savsee@bankofbaroda.com

**ముందస్తు అమ్మకం ప్రకటన**

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీ బాలాజీ అసోసియేట్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీమతి యల్లమంచి బాల రాజ్య లక్ష్మీకాంతా మణి, భర్త. కిర్ల వెంకట్, డోర్ నెం. 50-50-18/3, ఫ్లాట్ నెం.103, వి వి సదన్, టిపిటి కాలనీ, విశాఖపట్నం-530013.
2) శ్రీ కిర్ల వెంకట్, తండ్రి. శ్రీరాము నాయుడు, డోర్ నెం.50-50-18/3, ఫ్లాట్ నెం.103, వి వి సదన్, టిపిటి కాలనీ, విశాఖపట్నం-530013.

అయ్యా !

**విషయం : సర్ఫేసి యాక్టు 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) క్రింద జారీచేసిన 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన**

నేను బ్యాంక్ ఆఫ్ బరోడా, సీతమ్మధార బ్రాంచ్ వారి తరుపున మీకు తెలియజేయునది ఏమనగా సీతమ్మధార బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా ఈ దిగువ చెప్పిన తేదీల నందు ఈ దిగువ చెప్పిన సంబంధిత ఋణము యొక్క ఖాతాల ఋణగ్రహీత / తనఖాదారు మరియు హామీదారులను దిగువ చెప్పబడిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా మిమ్ములను కోరుతూ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు జారీచేసినారని మీకు తెలియును.

తదుపరి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి తరుపున ప్రాతినిధ్యం వహిస్తూ సీతమ్మధార బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా తమకు చెల్లించవలసిన బకాయిలు కొరకు సదరు యాక్టులోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసికొన్నారు మరియు సంబంధిత తేదీలలో సర్ఫేసి యాక్టు ప్రకారం తెలిపిన తేదీలలో స్వాధీనత ప్రకటనను సంబంధిత తేదీలలో వార్త (తెలుగు) మరియు ది టైమ్స్ ఆఫ్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో ప్రచురించినారు.

అందుచే సదరు యాక్టు నిబంధనల ప్రకారం 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన నోటీసును, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 8(6) ప్రకారం అమ్మకంనకు ముందస్తు నోటీసును దిగువ తెలిపిన తేదీలలో చెల్లించవలసిన బకాయి మొత్తమును చెల్లించ వలసినదిగా కోరుతూ జారీచేయుచున్నాము.

ఇందుమూలముగా మీ అందరికి ఆఖరి సారిగా దిగువ తెలిపిన బకాయి సొమ్ము మొత్తం మరియు బకాయి మొత్తములు పూర్తిగా వసూలు అగునంతవరకు ఛార్జీలు, ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించుటకు మరియు ఆస్తులను బ్యాంకు నుండి విడిపించుకొనుటకు అవకాశము ఇచ్చినాము. అట్లు చేయుటలో విఫలమైనచో దిగువ ఏదైనా పద్ధతిలో ఆస్తులు అమ్మకం చేయబడును.

ఎ) ఇదేవిధమైన ఆస్తులతో వ్యవహరించు వారు లేదా ఆస్తులను కొనుగోలు చేయుటయందు ఆసక్తిగల వారి నుండి కొటేషన్‌లు ఆహ్వానించుట; లేదా

బి) ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట; లేదా

సి) ఇ-పద్ధతితో సహా బహిరంగ వేలం నిర్వహించుట; లేదా

డి) ప్రైవేట్ ట్రీటి

సదరు యాక్టు / లేదా ఏదైనా అమలులో ఉన్న చట్టం ప్రకారం బ్యాంకు వారికి గల హక్కులకు భంగం లేకుండా ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది.

| సౌకర్యం వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత నోటీసు తేది | స్వాధీనత ప్రకటన ప్రచురించబడిన తేది |
|---|---|---|---|
| వర్కింగ్ క్యాపిటల్ ఓవర్ డ్రాఫ్ట్ ఖాతా నెం. 27470400002308 | 20.03.2024 | 01.06.2024 | 02.06.2024 |

తేది.30.01.2023 నాటికి చెల్లించవలసిన మొత్తం మరియు తేది.30.01.2023 నుండి వడ్డీ + ఏదైనా ఖర్చులతో కలిపి

రూ.24,52,037.51 పై + తేది.18.03.2024 నుండి వసూలుకాని వడ్డీ తిరిగి వచ్చిన వడ్డీ & వర్తించని వడ్డీ ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం యొక్క సర్వే నెం.312/పి లోని కాపులుప్పాడ లే-అవుట్ యొక్క ఆమోదిత ప్లాన్ వద్ద విస్తీర్ణం 300 చ॥గ॥లులోని ప్లాట్ నెం.సి75 తో ఉన్న భూమి (శ్రీమతి యల్లమంచి బాల రాజ్యలక్ష్మి కాంత మణి, భర్త. కిర్ల వెంకట్ గారి పేరున ఉన్న ఆస్తి) ఆస్తి యొక్క హద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.79/పి & ప్లాట్ నెం.80/పి, తూర్పు : ఫ్లాట్ నెం.76, దక్షిణం : 40 అ॥ల రోడ్డు, పడమర : ప్లాట్ నెం.74. కొలతలు : ఉత్తరం : 36'0" అ॥లు లేదా 10.97 మీ॥లు, తూర్పు : 75'0" అ॥లు లేదా 22.86 మీ॥లు, దక్షిణం : 36'0" అ॥లు లేదా 10.97 మీ॥లు, పడమర : 75'0" అ॥లు లేదా 22.86 మీ॥లు.

తేది : 17.09.2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

స్థలం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

సీతమ్మధార బ్రాంచ్

డోర్ నెం.50-53-11/8, రవి ప్లాజా, సీతమ్మధార, విశాఖపట్నం, ఆం.ప్ర-530013.

ఫోన్ : 0891-2552472, 2726035, ఇ-మెయిల్ : savsee@bankofbaroda.com

**ముందస్తు అమ్మకం ప్రకటన**

[illegible]

**విషయం : సర్ఫేసి యాక్టు 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) క్రింద జారీచేసిన 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన**

[illegible]

| సౌకర్యం వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత నోటీసు తేది | స్వాధీనత ప్రకటన ప్రచురించబడిన తేది |
|---|---|---|---|
| వర్కింగ్ క్యాపిటల్ (ఓవర్ డ్రాఫ్ట్) మరియు టెర్మ్ లోన్ BGECLS | 10.11.2023 | 19.02.2024 | 22.02.2024 |

[illegible]

**స్థిరాస్తి వివరములు**

[illegible]

తేది : 17.09.2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

స్థలం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 18 సెప్టెంబర్ 2024


# కరకచెట్టు పోలమాంబ ఆలయంలో అయ్యన్న, శ్రీభరత్‌ల ప్రత్యేక పూజలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

స్థానిక నగరంలో పెదవాల్తేరులో వేంచేసిన శ్రీకరకచెట్టుపోలమాంబ అమ్మవారి ఆలయంలో మంగళవారం శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామాకృష్ణబాబులు పాల్గొని శ్రీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఎంపీ శ్రీభరత్ ఈసందర్భంగా శ్రీఅమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలమాంబ అమ్మవారి ఆశీస్సులతో అందరికీ ఆయురారోగ్యాలు శాంతి సంతోషం కలగాలని ప్రార్ధించాను అని తెలిపారు. ఈపూజా కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, టీడీపీ నాయకులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం కొరకు స్థల పరిశీలన చేసిన స్పీకర్ అయ్యన్న





9లో

ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన (పిఎంఏవై)

# 2.0 పథకాన్ని ప్రారంభించిన నరేంద్రమోదీ



6లో

సాంస్కృతిక సార్వభౌమ సుబ్బిరామరెడ్డికి

# జన్మదిన శుభాకాంక్షలు : ఎస్.ఎ.హకీమ్





6లో

ఎల్జీ పాలిమర్స్ బాధితులకు

# ప్రభావిత కుటుంబాలకు అండగా ఉంటాం..

విశాఖ ఎంపీ శ్రీభరత్




9లో

స్టార్టప్ సంస్థలను ప్రోత్సహిస్తూ..

# నవంబర్ 24న విశాఖలో హ్యాక్ ఏపి హ్యాక్ ధాన్

పోస్టర్ను ఆవిష్కరించిన ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్




5లో

ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్దిదారులకు

# ఇళ్ల తాళాలు అప్పగింత

జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్



6లో

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్వాడా

బీజేపీ జిల్లా కార్యాలయంలో మెగా రక్తదానం శిబిరం



6లో

# స్వచ్ఛత హై భారత్ ర్యాలీ ప్రారంభం

జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు



6లో

## ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆధ్వర్యంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



6లో

# ఘనంగా టీఎస్సార్ పుట్టినరోజు వేడుకలు



6లో

రూ.20.06 కోట్లతో జీవీఎంసీ అభివృద్ధి పనులకు

# స్థాయి సంఘం ఆమోదం

నగర మేయర్, స్థాయి సంఘం ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి



9లో

# ఘనంగా ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు



6లో

విశాఖలో మరో

# దారుణ హత్య

సినిమా తరహాలో కార్పెంటర్‌ని వెంటాడి వేటాడి చంపిన వైనం -గణేశుని నిమజ్జన ఊరేగింపులో అపశృతి



9లో

# ఆంధ్రక్రికెట్ అభివృద్ధికి తొలి అడుగు

భారత మాజీ క్రికెటర్ రాబిన్ సింగ్‌తో భేటీ అయిన సతీష్‌బాబు



6లో

# సెప్టెంబర్ 21న మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీపై వెబ్‌నార్




6లో

## మహిళల అక్రమ రవాణా గుట్టురట్టు

ఆన్‌లైన్ వ్యభిచార ముఠా అరెస్టు -ముగ్గురు బాధితులను రక్షించిన వైనం -నగర పోలీసులకు ప్రశంసలు

9లో

## ఎంపిపి లక్ష్మి ద్వారా నులిపురుగుల మాత్రల పంపిణీ



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

మండల కేంద్రం వి.ఆర్.పురం జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఎంపిపి కారం లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్దులకు నులిపురుగుల మాత్రలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. ప్రతీ విద్యార్థి నులిపురుగుల నివారణ మాత్రలను తీసుకోవాలని సూచించారు. వీటిని తీసుకోవటం ద్వారా పొట్టలోని నులిపురుగుల నివారణ జరుగుతుందన్నారు. తద్వారా పిల్లల్లో జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుందని, ఎదుగుదల వస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిచ్చడి బాబూరావు, ఉపాధ్యాయులు కారం రాము, వైద్య ఆరోగ్య సిబ్బంది, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి, రామవరం సర్పంచ్ కారం బుచ్చమ్మ, చిన్నమట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్, సోయం చిన్నబాబు, కారం సుందరయ్య, సోడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అపారిశుద్ధ్యం నిర్మూలన అందరి బాధ్యత

ఆనందపురం, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



గ్రామాల్లో అపారిశుద్ధ్యం నిర్మూలనకు అందరూ కృషి చేయాలని సిఈఓ డి.సత్యనారాయణ చెప్పారు. ఆనందపురం మండలం వెళ్ళంకి పంచాయితీ లో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్య క్రమాలు చేపట్టి సుందరంగా తీర్చి దిద్దడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. వారం రోజులు పాటు సాగే ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వెళ్ళంకిలో సీఈఓ సత్యనారాయణ, సర్పంచ్ ప్పాడ లక్షణ రావు తదితరులు స్వయంగా చెత్తను సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లవరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, ఉప సర్పంచ్ కంచరపు శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయి సాగు రహితమే అందరి లక్ష్యం



జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:

పాడేరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

జిల్లాలో గంజాయి సాగు రహితమే అందరి లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. గంజాయి సాగు నిర్మూలన పై అధికారులకు దిశా నిర్దేశం చేసారు. గంజాయిని సాగు చేసినా , అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్, డ్వామా, డి. ఆర్. డి. ఏ అధికారులతో గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై మంగళవారం సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గంజాయి సాగుపై ఫిర్యాదుల స్వీకరణకు వ్యవసాయ శాఖ, రెవెన్యూ, అటవీ, పోలీస్ శాఖలలో ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలో గంజాయి వినియోగంపై కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. కళాశాలల్లో అవగాహనా సదస్సులు, డి ఎడిక్షన్ సెంటరుకు ఎంత మంది వచ్చాని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. గంజాయి సాగు చేసే రైతులు, సరఫరాదారులుపై ప్రత్యేక దృష్టి పెట్టి అటువంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. గంజాయి విడిచి పెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, స్వయం ఉపాధి పథకాలు, బ్యాంకు రుణాలు, పశువులు, మేకలను మంజూరు చేయాలని స్పష్టం చేసారు. జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ సమావేశం రోజున గంజాయి వినియోగం వలన వచ్చే ఆరోగ్య సమస్యలపై చర్చించాలని సూచించారు. డి. ఐ. జి గోపీ నాథ్ జెట్టి మాట్లాడుతూ జిల్లాలో గంజాయిని సమూలంగా అరికట్టాలని పేర్కొన్నారు. భావి తరాలకు గంజాయి వలన నష్టం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. గంజాయి నిర్మూలనలో భాగమైన ప్రభుత్వ శాఖలు లక్ష్యాలను నిర్దేశించుకుని పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేసారు. గంజాయిలో భాగ స్వామ్యమైన వారి వివరాలు సేకరిస్తున్నామని అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. సమాజంలో గంజాయి నిర్మూలనపై పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంత చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ నిరుద్యోగం ఎక్కువగా ఉందన్నారు. యువతకు స్వయం ఉపాధి పథకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిన అవసరం ఉందన్నారు. గిరిజన యువతకు రుణ ప్రణాళికలు అమలు చేయాలని చెప్పారు. జి.మాడుగుల, చింతపల్లి, ముంచంగిపుట్టు, జి.కె. వీధి, కొయ్యూరు మండలాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ గంజాయి సాగును విడిచిపెట్టిన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. గిరిజన రైతులకు ఉద్యాన వన పంటలను అందిస్తామన్నారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మండలాల వారీగా గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై పక్కాగా కార్యచరణ అమలు చేయాలని అన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి, ఐటిడి ఏ స్థాయిలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ గిరిజన యువతకు ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. పి.వి. టి. జిలకు ప్రత్యేకంగా పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ అదనపు ఎస్పీ ధీరజ్, డి ఆర్ ఓ బి. పద్మావతి, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, డి. ఆర్. డి. ఏ పి.డి వి. మురళి, ఐసిడి ఎస్ పి.డి సూర్యలక్ష్మి వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపించడానికి కృషిచేయాలి

ఆనందపురం, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించడానికి అందరూ కృషి చేయాలని ఎన్ఎస్ఆర్ ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ . శంభు ప్రసాద్ చెప్పారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళ వారం నుండి అక్టోబర్ 2 వరకు వివిధ వ్యర్థాలు, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అవగాహన కల్పిస్తామన్నారు. అందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ప్రిన్సిపాల్ ఎస్. శంభు ప్రసాద్ , పి ఓ హరగోపాల్, పిఈటి పి. డిల్లేశ్వర రావు ఉపాధ్యాయులు, విద్యార్థులను పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు : దయానిధి



అనకాపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి తో పాటు హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్వరీ, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎమ్. గంగారావు, ప్రధాన కార్యదర్శి చేబోలు సూరిబాబు బీసీ కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత అవసరం

కొయ్యూరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతో పాటు, సామాజిక పరిసరాల పరిశుభ్రత అలవర్చుకోవాలని డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, చిట్టింపాడు పంచాయతీ సర్పంచ్ నేమాని నూకాలమ్మ కోరారు. మంగళవారం వారు మండలంలోని చిట్టింపాడు సచివాలయ పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు డస్ట్ బిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ- ఎంతో ఉన్నత లక్ష్యంతో, వ్యయంతో ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న ఈ డస్ట్ బిన్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అంతే తప్పా వాటిని దుర్వినియోగం చేసుకోరాదన్నారు. ప్రతిరోజు ఇంట్లో ఉత్పన్నమయ్యే తడి పొడి చెత్తకు ఈ డస్ట్ బిన్ లను వాడుకోవాలన్నారు. వ్యక్తిగత పరిసరాలు, అలాగే సామాజిక పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి, ఇతర సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత బాధ్యత అందరిదీ : దినేష్‌కకుమార్



పాడేరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి నుండి ఆర్టీసి కాంప్లెక్స్ వరకు నిర్వహించిన స్వచ్ఛతాహీ ర్యాలీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్వచ్ఛ తాహీ కార్య క్రమం సెప్టెంబరు 1 నుండి అక్టోబరు 2 గాంధీ జయంతి వరకు ప్రతీ పట్టణంలోను పల్లెలోను జరుగుతోందని చెప్పారు. పరి శుభ్రత ఒక డిపార్టుమెంటు లేదా శానిటేషన్ వర్కర్లది మాత్రమే కాదని సామాజిక బాధ్యతగా పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన ఉండాలని అన్నారు. ప్రజలలో పరిశుభ్రతపై చైతన్యవంతమైతే భారత దేశం పరిశుభ్ర దేశంగా మారి భారత ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం నెరవేరుతుందన్నారు. జిల్లా లోని మూడు ఐటిడి ఏల పరిధిలో స్వచ్ఛతాహీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతీ కళాశాలలనోను, పాఠశాలల్లోను పరిశభ్రతకు కొంత సమయం కేటాయించాలని చెప్పారు. శ్రమదానంతో పరిసరాలు పరిశుభ్రం చేయాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు మండలంలో పర్యటించినపుడు వారానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి స్వచ్ఛ తాహీ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆర్టీసి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా పరిశుభ్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా పంచాయతీ అధికారి కొండల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ, డి. ఆర్. డి. ఏ .పి.డి. వి.మురళి, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, ఎంపిడి ఓ సాయి నవీన్, ఎటిడబ్ల్యూ ఓ ఎల్. రజని, ఎం. ఇ. ఓ సరస్వతి, ఎల్.డి. ఎ. మాతు నాయుడు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషా రాణి పలువురు ఉపాధ్యాయులు, వివిద పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

ఆనందపురం, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు స్వచ్ఛందంగా పాల్గొనాలని డిఆర్ డిఏ పీవో శోభారాణి చెప్పారు. అనందపురంలో మంగళవారం స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలపై ఆమె మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 1 వరకు కార్యక్రమాలు జరుగుతాయని వాటిలో పాల్గొని ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సేవలను అందించాలని కోరారు. అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వైదేహి, ఏపిఎం భూషణ రావు, గ్రామైక్య సంఘాల ఈసీలు, అధ్యక్షులు పాల్గొన్నారు.

## కందిరీగ దాడిలో యువకుడికి తీవ్ర గాయాలు..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న యువకుడు.



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

కందిరీగ దాడిలో యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కితలంగి పంచాయితీ పింపుల్ కూడా గ్రామానికి చెందిన కొర్ర. ప్రవీణ్ కుమార్ (20) యువకుడు మంగళవారం తెల్లవారుజామున కాఫీ తోటలో ముళ్ల కంపాలను తొలగించుటకు వెళ్లిన ప్రవీణ్ కుమార్ కు తుప్పల్లో ఉన్న కందిరీగలు సుమారుగా 15 కందిరీగలు ఏకధాటిగా దాడి చేయడంతో ప్రవీణ్ కుమార్ సోమసిలిపోయి తీవ్రగాయాలతో పడిపోవడంతో సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హటావుట్టిన సంఘటన ప్రదేశంలో చేరుకొని వెంటనే మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కొరకు ఆయనకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు.

## డుంబ్రిగుడలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



వసతి గృహాల్లో కొలువు ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు నులిపురుగుల బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉంటూ విద్యను అభ్యసించాలన్న సంకల్పంతో ప్రత్యేక చర్యలు తీసుకున్న ఇక్కడి వైద్య సిబ్బంది మంగళవారం దుంబ్రిగుడ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలురు పాఠశాలను సందర్శించి నులిపురుగుల నివారణ శిబిరాన్ని ఏర్పాటు చేసి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థికి అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం వైద్య సిబ్బంది మాట్లాడుతూ కడుపులో నొప్పి వస్తు బహిర్ భూమికి వెళ్లినప్పుడు నులి పురుగులు వచ్చినట్లు తెలుసుకున్న తక్షణమే వైద్య సిబ్బందిని ఆశ్రయించి నివారణ చర్యలకై మందులను అందిపుచ్చుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. ఇక్కడి పాఠశాల లోని స్థానిక హెల్త్ అసిస్టెంట్ శెట్టి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన నులిపురుగుల నివారణ శిబిరంలో ఎం పి హెచ్ ఇ ఓ సౌరి, సూపర్వైజర్ రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్జున్, ఏఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయ చైర్మన్‌గా భీమరశెట్టి



అనకాపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రతిష్టాత్మకమైన సతకం పట్టు కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా ప్రముఖ వ్యాపారవేత్త భీమరశెట్టి వరాహ నూకరాజు నియమితులయ్యారు ..ఈ మేరకు ఆలయ నిర్వాహకులు పివి రమణ ఒక ప్రకటన చేస్తూ ఈనెల 20న ఆలయ ప్రాంగణంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తుందన్నారు.. ముఖ్యఅతిథులుగా దాడి జైవీర్, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కొణతాల మురళీకృష్ణ, సన్యాసినాయుడు హాజరవుతారని తెలిపారు.. ఉత్సవ కమిటీ ధర్మకర్తలుగా 9 మందిని నియమించారని తెలిపారు. విల్లూరి మాధవ, పిల్ల తారకేష్, పొలమరశెట్టి యుగంధర్, కర్రీ కళ్యాణ్, కాండ్రేగుల సాంబశివ, దాడి త్రినాథ్, బీశెట్టి ప్రసన్న, మల్ల రాజు, దాడి కిరణ్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నూతన కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కాంప్లెక్స్ తరగతులను సందర్శించిన ఎంఈవో నరేష్

నక్కపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



నక్కపల్లి హైస్కూలులో మంగళవారం సమగ్రశిక్షా ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల సముదాయ తరగతులను స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె. నరేష్, పరిశీలించారు.స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ రాణీలలిత , ఎం ఈ వో నరేష్ మాట్లాడుతూ అజెండాలో పేర్కొన్న ప్రతీ అంశంపై శిక్షణాతరగతులలో చర్చిస్తున్నారో లేదో పరిశీలించారు.ఆధునిక విద్యావిధానంలో చోటు చేసుకుంటున్న మార్పులను ప్రతీ ఉపాధ్యాయుడు ఎప్పటికప్పుడు నవీకరించుకుని బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. పాఠ్యప్రణాళిక , బోధనోపకరణాలతో బోధన చేయాలన్నారు. విద్యార్థికి ఆసక్తికరమైన బోధన అందేలా చర్చించాలన్నారు. కాంప్లెక్స్ సమావేశాలకు ప్రతీ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. రిసోర్స్ పర్సన్ లుగా పెదబోదుగల్లం హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, దేవవరం హైస్కూలు తెలుగు ఉపాధ్యాయురాలు ప్రభావతి వ్యవహరించారు.స్థానిక హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు టి.వి.రమణ, పలుపాఠశాలల ఉపాధ్యాయులు శేఖర్, కాలెపు శ్రీనివాసరావు, లతోపాటు శిక్షణ తరగతులకు పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల నుండి ప్రాథమికోన్నత, మరియు ఉన్నత పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులు 60 మంది హాజరయ్యారు.

## ఘనంగా స్వచ్ఛత సేవ దినోత్సవం



నక్కపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవ 2024 . మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవిస్తూ, స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకునేలా సమష్టిగా ముందడుగు వేయవలసిన అవశ్యకత ఉందని జిల్లా, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.

## ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి




పాడేరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ యొక్క పూజ ప్రాముఖ్యతను వివరించారు. విశ్వ కర్మ జయంతి, విశ్వకర్మ పూజను తయారీ దారులు, ఇంజనీర్లు, జరుపుకుంటారని చెప్పారు. కార్మికులు, పరిశ్రమలలో పనిముట్లకు విశ్వకర్మ జయంతి రోజున ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ ఎం. పద్మావతి, చింతపల్లి నుండి వచ్చిన విశ్వ బ్రాహ్మణులు లక్కోజు నాగభూషణం, చుక్కా సత్యనారాయణ, వేమవరపు సత్తిబాబు, తగరంపూడి తాతారావు, వేమవరపు సూరిబాబు, కంబడి లతా కుమారి, బేతాళ కెజియా రాజి తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

అనకాపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేస్తామని అనకాపల్లి జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రత్యేకమైన గ్రీవెన్స్ మంగళవారం నిర్వహించడం జరిగింది. నిర్వాసితులు భారీ సంఖ్యలో వ్యక్తి గతంగా దరఖాస్తులు పట్టుకుని అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు చేరుకుని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్లు అధికారి వారికి అందజేసారు. ఈ సందర్భంగా నిర్వాసితులు సమస్యలు నాయకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగింది. నిర్వాసితులు అన్నీ సమస్యలు పరిష్కారం చేసి ఏ సంవత్సరంలో ప్రభుత్వం భూములు స్వాధీనం చేసుకుంటారో అప్పటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ పదిహేను లక్షలు ప్యాకేజీ చెల్లించాలని, ఇండ్లు కోల్పోయిన వారికి ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ చెల్లించాలని కోరారు, అందరికీ ఆర్ కార్డులు ఇవ్వాలని ఏర్పాటు చేసే కంపెనీలలో స్థానికులకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, నిర్వాసితులు కోరిన దగ్గర పునరావాసం కల్పించాలని కోరారు, ఇళ్లకు, చెట్లుకు చాలా తక్కువగా నష్టపరిహారం చెల్లించారని వాటికి చట్టప్రకారం నష్ట పరిహారం పెంచి చెల్లించాలని, సాగు భూములకు పరిహారం చెల్లించాలని కోరారు, మత్స్యకారులకు ఉపాధి కోసం ఫిషింగ్ జెట్టీ నిర్మించాలని వారి సొసైటీ భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నాయకులు చెప్పిన విషయాలు సావధానంగా విన్న కలెక్టర్ వీటిపై స్పందిస్తూ కలెక్టర్ పరిధిలో ఉన్నవి పరిష్కారం చేస్తామని, మిగతా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పదిహేను రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ అదికారి, నక్కపల్లి తహాశీల్దార్, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, చందనవాడు గ్రామ సర్పంచ్ తళ్ళరోహిణి భార్గవ్, ఎంపిటిసి గంటా తిరుపతిరావు, బుచ్చిరాజుపేట సర్పంచ్ కాళ్ళ శ్రీనువాసరావు,అమలాపురం మాజీ సర్పంచ్ సూరకాసుల గోవింద్, తళ్ళ అప్పలస్వామి, పుణ్యమంతుల బాబ్జీ, వంకా క్రిష్ణ, గెడ్డమూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



స్టీల్ ప్లాంట్ లో డిప్యూటేషన్ పై హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన పైలా అప్పలనాయుడు కుటుంబానికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్, ఇతర నగదు మొత్తం రూ. 4,15,815/- నగదు చెక్ లను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక మృతి చెందిన హోమ్ గార్డ్ భార్య కుమారి కి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ లో డిప్యూటేషన్ లో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన హోంగార్డు అప్పలనాయుడు కు సంతాపాన్ని తెలియజేసి, ఆయన భార్య కుమారి ని ఓదార్చి భరోసా కల్పించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించినా లేదా పదవి విరమణ పొందినా వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందచేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఏ.ఓ బి.శారద పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



పరిశుభ్రం తోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఎంపీడీవో ఉషారాణి అన్నారు. మంగళవారం డుంబ్రిగుడ మండల కేంద్రంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి అరకు పాడేరు జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా ఎంపీడీవో సార్ అని మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధులనుంచి విముక్తి పొందుతామని ప్రతిజ్ఞ చేశారు. అందరి సహకారంతోనే అపరిశుద్ధ్యని నిర్మూలన చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఉమా, ఎంపీపీ బాకా ఈశ్వరి, జెడ్పిటిసి జానకమ్మ, వైసిపి మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు శాంతి, ఎంపీటీసీ రామారావు, పంచాయతీ సర్పంచ్ వెంకటరావు, గ్రామ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరగా కోలుకోవాలి.. చురుగ్గా పాల్గొనాలి..!

కొయ్యూరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



జెడ్పీటీసీ వారా నూకరాజు త్వరగా కోలుకొని, చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆకాంక్షించారు. జడ్పిటిసి నూకరాజు గత మూడు రోజులు నుండి అనారోగ్యానికి గురై ప్రస్తుతం విశాఖపట్నం ఆయుష్మాన్ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న శాసనసభ్యులు విశ్వేశ్వర రాజు మంగళవారం విశాఖ ఆస్పత్రికి వెళ్లి వారా నూకరాజును పరామర్శించారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి వ్యాధి తీవ్రత, అందుతున్న వైద్యసేవలపై అడిగి తెలుసుకున్నారు. జెడ్పిటిసి వారా నూకరాజుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా జడ్పిటిసి వారా నూకరాజు తో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ త్వరగా కోలుకొని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత హీ సేవ

పాడేరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎన్ రసూల్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కళాశాల ఆవరణలో బయట ప్రాంతా లలో చెత్త వేయకుండా మీకు కేటాయించిన డస్ట్ బిన్ లో మాత్రమే చెత్తను వేయాలని సూచించారు. స్వచ్ఛమైన మరియు చెత్తరహిత భారతదేశం కోసం అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ కార్యక్రమమును కళాశాల ఆవరణము నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులచే కళాశాల ఆవరణమును పరిసరాలను సుభ్రముగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు. దీనిలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మాట్లాడుతూ డాక్టర్ బి రమేష్ బాబు డాక్టర్ డి గణేష్ జి దామోదర్ జి గౌరీ శంకర్రావు ఈ కార్యక్రమం యొక్క షెడ్యూల్ను ప్రకటించారు. ఈరోజు నుండీగాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు కళాశాల ఆవరణము మరియు మైదానము తరగతి గదులు కళాశాల ఆఫీస్ లైబ్రరీ వివిధ విభాగములు సైన్స్ లేబరేటరీస్ ను శుభ్రం చేయడం జరుగుతుందని. మరియు కళాశాల ఆవరణములో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రూ 20.06 కోట్లతో జీవీఎంసీ

## అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

విశాఖపట్నం,సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు జీవీఎంసీ స్థాయి సంఘం సుమారు రూ.20.06 కోట్ల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదించారని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం స్థాయి సంఘం సమావేశ మందిరంలో సెప్టెంబర్ 13న జరిగిన స్థాయి సంఘం సమావేశం కొనసాగింపులో భాగంగా మంగళవారం స్థాయి సంఘ సభ్యులు గొలగాని వీరరావు, పీసిని వరాహ లక్ష్మీనరసింహం, గల్లా పోలిపల్లి, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, నొల్లి నూక రత్న, లక్ష్మీలు పులి, పిళ్లా మంగమ్మ లతో స్థాయి సంఘ సమావేశం ఆమె నిర్వహించారు.ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 280 అంశాలతో కూడిన అజెండాను పొందుపరచగా, వాటిని సభ్యులు చర్చించగా 224 అంశాలను ఆమోదించారని, మిగిలిన అంశాలు వివిధ కారణాల వలన వాయిదా వేయడమైనదని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ.13.89 కోట్లు, ప్రజా ఆరోగ్య విభాగానికి రూ.6.17 కోట్ల రూపాయలతో, పలు విభాగాల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదించారని చైర్ పర్సన్ తెలిపారు.ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, కార్యదర్శి ఎం.వి.డి.ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, సహాయక వైద్యాధికారులు డాక్టర్ అప్పలనాయుడు, కృష్ణంరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అక్రమ రవాణా గుట్టురట్టు

**ఆన్‌లైన్ వ్యభిచార ముఠా అరెస్టు - ముగ్గురు బాధితులను రక్షించిన వైనం - నగర పోలీసులకు ప్రశంసలు**

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

మహిళలను అక్రమ రవాణా చేసి ఆన్ లైన్ లో వ్యభిచారం నిర్వహించే ముఠాను విశాఖ నగర పోలీసులు అరెస్ట్ చేశారు. వెబ్ డిజైనర్ రావాడ కామరాజు అలియాస్ దీపక్ ఫైండ్ బెస్ట్ క్లాస్ డాట్ కమ్ పేరుతో ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ను రూపొందించారు. సాధారణంగా వ్యభిచారం కోసం మహిళలను రవాణా చేసే లోకంటో వెబ్ సైట్ నుండి ఏజెంట్ల పేర్లు , ఫోన్ నంబర్లను భద్రపరుచుకొని, వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. ఫైండ్ బెస్ట్ క్లాస్ డాట్ కమ్ ని యాక్సెస్ చేసే కస్టమర్లకు కామరాజు అనే వ్యక్తిని సంప్రదిస్తే, అతను ఏజెంట్ల వివరాలను , మహిళల ఫోటోలను అందజేస్తూ , కస్టమర్లకు , ఏజెంట్‌లకు మధ్యవర్తిగా వ్యవహరించాడు. తర్వాత విటుల నుండి డబ్బులు తీసుకొని ఏజెంట్లతో పాటు బాధితులకు కమీషన్‌ను పంపిణీ చేసేవాడు.ఈ నేపథ్యంలో మహిళల అక్రమ రవాణా,ఆన్ లైన్ వ్యభిచారం పై దృష్టి పెట్టిన పోలీసులు సీపీ శంఖబ్రత ఆదేశాల మేరకు మంగళవారం సైబర్ క్రైమ్ పోలీసుల సహాయంతో నిందితులు . కామరాజుతో పాటు అతని సహచరుడు బాడి రామమూర్తిని రేష్మ కాలనీలోని ఒక ఇంట్లో అరెస్టు చేశారు, అలాగే మరో నిందితుడు రావాడ కామరాజు అలియాస్ దీపక్ తప్పు ఒప్పుకొని తాను అక్రమ రవాణా కోసం మహిళలను సేకరించేందుకు ఉపయోగించే దాదాపు 34 మంది ఏజెంట్ల పేర్లను వెల్లడించాడు. అలాగే భూపేష్ నగర్ లో గల ఒక లాడ్జిలో ఉంచిన ముగ్గురు బాధితుల వివరాలతో పాటుగా ఒక మగ ఏజెంట్, , ఒక ఆడ ఏజెంట్ వివరాలను కూడా తెలిపాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో ముగ్గురు బాధితులను రక్షించి , ఇద్దరు ఏజెంట్లను అరెస్టు చేసారు. మిగిలిన నిందితులను పట్టుకునేందుకు విచారణ కొనసాగిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

**నేరాలు తీరు ఇలా...**

మహిళల అక్రమ రవాణా , ఆన్‌లైన్ వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాలు ఆకర్షణీయంగా ఒక సొంత వెబ్ సైట్ డిజైన్ చేసి , పలు వెబ్ సైట్ ల నుండి మహిళల వివరాలు, కాంటాక్ట్ నంబర్లు సేకరిస్తారు. వాటి ద్వారా వేర్వేరు ప్రాంతాల నుండి మహిళలను రప్పించి, నగరంలో కొన్ని హోటళ్లలో వారిని ఉంచుతారు. . ముఠాలు సదరు మహిళల ఫోటోలు , వెబ్‌సైట్ నెంబర్లతో నిరంతరం రూపొందించిన వెబ్ సైట్ నందు పెట్టి , తద్వారా వచ్చిన కస్టమర్ల వద్ద నుండి డబ్బులు తీసుకొని, ఏజెంట్ ద్వారా మహిళలు ఉన్న లోకేషన్ ఇచ్చి వ్యభిచారం చేయిస్తారు.

**ప్రజలకు, హోటల్ నిర్వాహకులకు సీపీ హెచ్చరిక :**

మహిళలను మభ్య పెట్టి వ్యభిచారం నిర్వహించడం, మహిళల అక్రమ రవాణా చట్ట రీత్యా నేరం.. ప్రజలు ఇటువంటి వెబ్ సైట్ ల ద్వారా లేదా ఇతర మధ్యవర్తుల ద్వారా మహిళలతో వ్యభిచారం చేసినా , నిర్వహించినా, అక్రమ రవాణకు పాల్పడినా చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుంది. అదేవిధముగా నగరంలోని హోటళ్లు/ లాడ్జి ల నిర్వాహకులు వారి హోటళ్లు/ లాడ్జిలలో యెటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, ఖచ్చితముగా కఠిన చర్యలు తీసుకోబడతాయని నగర సిపి శంఖబ్రత ప్రకటన ద్వారా తెలియజేసారు.

## విశాఖలో మరో దారుణ హత్య

**సినిమా తరహాలో కార్పెంటర్ ని వెంటాడి వేటాడి చంపేసిన వైనం**

**గణేశుని నిమజ్జన ఊరేగింపులో అపశృతి**

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

వినాయకుని ఊరేగింపులో అపశృతి చోటు చేసుకుంది. పాత కక్షల నేపథ్యంలో సినిమా తరహాలో వెంటాడి వేటాడి కత్తులతో దాడి చేసి కార్పెంటర్ ని హత్య చేయడం నగరంలో కలకలం సృష్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు భరిణికి రాము(35) రంగిరీజు వీధిలో ఉంటూ స్థానికంగా కార్పెంటర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వారం రోజులు కిందట టౌన్ కొత్త రోడ్, డీప్ బార్ లో రాముకి, గరికిన సతీష్ మధ్య మద్యం విషయంలో గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో గరికిన సతీష్, రాముని కొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం అర్థరాత్రి సమయంలో వినాయకుని ఊరేగింపులో రాము, మేనమామ కుంచయ్య కలిసి తిరిగి ఇంటికి వెళ్తుండగా కలిసి బైక్ పై వస్తుండగా సతీష్ తన అనుచరులతో ఎటాక్ చేశారు. వెంటనే భయపడి మేనమామ కుంచయ్య, రాముని వారి వద్ద ఒంటరిగా వదిలేసి పారిపోయాడు. దీంతో గరికిన సతీష్, అతని ఫ్రెండ్ రాజేష్, మరి కొంతమంది కలిసి సినిమా తరహాలో వేటాడి వెంటాడి రాము తల, మెడ, పొట్ట భాగాలలో కత్తులతో పొడిచి దాడి చేశారు. దీంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే రాము చనిపోయాడు. ఈ సంఘటన సరిగ్గా కెజీహెచ్ అఫీషియల్ కాలనీ మొదటి లైన్ లో జరిగింది. సతీష్ అనుచరుల దాడితో పారిపోయిన కుంచయ్య ఊరేగింపులో ఉన్న ముగ్గురు, చిన్న, దీని, మరో ముగ్గురు యువకులను సంఘటనా స్థలానికి తీసుకుని వచ్చి చూడగా అప్పటికే రాము హత్యకు గురై ఉండడాన్ని చూశారు. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. హతుడు రాము మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ఇది అలా ఉండగా ఈ కేసులో నలుగురిని అదుపులోకి తీసుకొని పోలీసులు ప్రస్తుతం విచారిస్తున్నారు. సిఐ భాస్కరరావు నేతృత్వంలో వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం కొరకు స్థల పరిశీలన చేసిన స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

కేంద్రం ప్రకటించిన ఖేలో ఇండియా పథకంలో భాగంగా నర్సీపట్నంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఏర్పాట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడుగారు చేపట్టారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారు చేయడానికి అధికార యంత్రాంగం స్థల పరిశీలన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, స్పీకర్ అయ్యన్న పాత్రుడుగారు, ఈ ప్రాజెక్టులో స్పోర్ట్స్ శిక్షణ సంస్థ కూడా ఉంటుంది. ఇతర జిల్లాల నుంచి క్రీడాకారులు ఇక్కడకు వచ్చి శిక్షణ పొందే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఇండోర్ గేమ్స్ కోసం అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీ సీఎం రమేష్ సహకారంతో ఈ పనులు పూర్తి చేస్తాం, అని ఆయన చెప్పారు. గతంలో నర్సీపట్నానికి ఇండోర్ స్టేడియాన్ని మంజూరు చేశాం, కానీ గత ప్రభుత్వ హయాంలో పట్టించుకోకపోవడం వల్ల నిధులు వృథా అయ్యాయి, అని అయ్యన్నపాత్రుడు అన్నారు. అక్కడనుంచి రుత్తల లక్ష్యాపాలెం వద్ద స్మారకవనంలో స్కేటింగ్ రింగ్ పరిశీలించారు. గత ప్రభుత్వం మెయింటెనెన్స్ లోపంతో రింగ్ మరమ్మతులకు గురైంది. ఇప్పుడు మరమ్మతులు చేసి, రాబోయే రోజుల్లో స్కేటింగ్ రింగ్ సిద్ధం చేస్తాం. గతంలో మాదిరిగా రాష్ట్ర స్థాయిలో స్కేటింగ్ పోటీలు నిర్వహిస్తాం, అని అన్నారు.అక్కడనుండి రేపు ప్రారంభించనున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ వద్దకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, వార్డ్ కౌన్సిలర్ దనిమి రెడ్డి తదితరులు, దబ్బిరు శ్రీకాంత్, వార్డు ఇంచార్జ్ పైల గోవింద్, లాలం మురళి, చింతా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్జీ పాలిమర్స్ బాధితులకు, ప్రభావిత కుటుంబాలకు అండగా ఉంటాం

విశాఖపట్నం,సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

ఎల్జీ పాలిమర్స్ బాధిత, ప్రభావిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని విశాఖపట్టణం పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు కంపెనీ ప్రతినిధులతో కలిసి సహాయక చర్యలు చేపడతామని వెల్లడించారు. పాలిమర్స్ కంపెనీ చుట్టుపక్కల ఉన్న ఏడు గ్రామాల ప్రజలు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, భవిష్యత్తులో వారికి ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు. 2020వ సంవత్సరంలో జరిగిన దుర్ఘటన నేపథ్యాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎల్జీ పాలిమర్స్ కంపెనీ ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. దుర్ఘటన జరిగిన సమయంలో 12 కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసినప్పటికీ తర్వాత కాలంలో వారి ఆలనాపాలనా చూసిన నాధుడు కరువయ్యారని, ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో, కంపెనీ ప్రతినిధులు మానవీయతతో ఆ ప్రాంత ప్రజలకు సహాయం చేయనున్నామని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు వెల్లడించినట్లుగా రెండు దశల్లో బాధిత కుటుంబీకులకు, ప్రభావిత కుటుంబాలకు ఆర్థిక చేయూత ఇస్తామని వివరించారు. నాటి దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు, తీవ్ర అస్వస్థతకు గురైన కుటుంబాలకు అన్ని విధాలుగా తోడుగా నిలుస్తామని ఎంపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కంపెనీలో పని చేసిన ఉద్యోగుల సమస్యలు, ఆ ప్రాంత ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లామని, ప్రయోజనకర చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. యాజమాన్యం చెప్పిన ప్రకారం మొదటి దశలో రూ.60 కోట్లతో నష్ట పరిహారం చెల్లిస్తారని, మరొక రూ.60 కోట్లతో రెండో దశలో అభివృద్ధి పనులు చేపడతామని ఎంపీ వివరించారు.

**రెండు దశల్లో ఆర్థిక సాయం : ఎల్జీ కంపెనీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ పాల్**

రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఎల్జీ పాలిమర్స్ బాధిత కుటుంబాలకు, పరిసర గ్రామాల ప్రజల సౌకర్యార్థం రెండు దశల్లో ఆర్థిక చేయూత అందిస్తామని ఎల్జీ పాలిమర్స్ కంపెనీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ పాల్ తెలిపారు. మొదటి దశలో 600 మిలియన్లు(రూ.60 కోట్లు)తో నష్ట పరిహారం చెల్లిస్తామని, రెండో దశలో మరో 600 మిలియన్లు వెచ్చించి పర్యావరణ హిత అభివృద్ధి పనులు చేపడతామని, పరిసర గ్రామాల ప్రజలకు కాలుష్య రహిత వాతావరణ ఉండేలా చర్యలు తీసుకుంటామని, అక్కడి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని వివరించారు.

**ఆ ప్రాంత ప్రజలకు మంచి జరిగేలా నిర్ణయం : ఎమ్మెల్యే గణబాబు**

కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన చాలా విచారకరమైనదని, 12 మంది మృత్యువాత పడ్డారని, చాలా మంది అనారోగ్య పాలయ్యారని స్థానిక ఎమ్మెల్యే గణబాబు విచారం వ్యక్తం చేశారు. ఆ సమయంలో బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం అందజేసినప్పటికీ తర్వాత కాలంలో వారి గురించి అప్పటి ప్రభుత్వ పెద్దలు పట్టించుకోలేదని గుర్తు చేశారు. కంపెనీ ప్రతినిధులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఎల్జీ పాలిమర్స్ కంపెనీ పరిసర గ్రామాల ప్రజలకు మంచి జరిగేలా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో బాధిత, ప్రభావిత కుటుంబాలకు నేడు అదనపు పరిహారం అందించడంతో, పర్యావరణ హిత అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయని, సుదీర్ఘకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఏడు గ్రామాలు... 6,121 కుటుంబాలు : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

ఎల్జీ పాలిమర్స్ కంపెనీ పరిసర ప్రాంతంలో ఉన్న ఏడు గ్రామాల్లో సుమారు 6,121 కుటుంబాలను ప్రాథమికంగా గుర్తించామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వారిలో బాధిత కుటుంబాలతో పాటు, ప్రభావిత కుటుంబాలు కూడా ఉన్నాయని వారందరికీ దశల వారీగా ఆర్థిక చేయూత అందిస్తామని వెల్లడించారు. మొదటి విడతలో అత్యవసర సహాయం కింద రూ.60 కోట్లు అందజేసేందుకు ఎల్జీ పాలిమర్స్ కంపెనీ ముందుకొచ్చిందని వివరించారు. మరొక రూ.60 కోట్లతో ప్రత్యేక ఫండ్ ను నెలకొల్పుతున్నట్లు స్పష్టం చేశారు. ఫౌండేషన్ ద్వారా పర్యావరణం, తాగు నీరు, వైద్య సదుపాయాలు, కాలుష్య నివారణ తదితర అంశాలపై దృష్టి పెడతామన్నారు. స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సహకారంతో నిర్ణయం తీసుకుంటామని వివరించారు. హైకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న కేసుల విషయంలో యథాతథ స్థితిని కొనసాగిస్తామని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులుగా కలెక్టర్ చెప్పారు.

## మూగజీవాన్ని రక్షించిన గల్లీ బాయ్స్

**డ్రైనేజిలో పడిన ఆవుదూడను రక్షించిన వైనం**

విశాఖపట్నం,సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



ప్రస్తుత%శీ% ఉన్న బిజీ లైఫ్‌లో ముందుకు దూసుకుపోవడమేగానీ.. పక్కవారిని పట్టించుకునే తీరికలేదు. ముఖ్యంగా కుటుంబ సభ్యులనే పలకరించే సమయం కూడా లేనంత బిజీ లైఫ్ లో ఉంటున్నారు యువత. కానీ కొందరు మాత్రం ఎక్కడో చోట వారి సేవా గుణంతో సాయం చేస్తుంటారు..విశాఖ నగరంలోని మధురవాడ ,దోబీ కోలనికి చెందిన గల్లీ బాయ్స్ డ్రైనేజిలో పడి దయనీయ పరిస్థితిలో ఉన్న మూగజీవాన్ని(ఆవును) రక్షించి సేవా తత్పరతను చాటుకున్నారు.జివిఎంసి,7వ వార్డు,మధురవాడ మార్కెట్ రోడ్ లో సోమవారం రాత్రి అధోగతి పరిస్థితిలో ఉన్న ఫట్ పాత్ డ్రైనేజీలో ఆవు దూడ పడిపోయింది ..స్థానికులు ,అటుగా వెళ్తున్న పాదచారులు డ్రైనేజిలో పడిపోయిన ఆవు దూడ పరిస్థితి చూసిచలించిపోయారు.. కానీ ఎవరూ కూడా సేవా గుణాన్ని ప్రదర్శించి.. సాహసం చేసి ఆవును కాపాడలేకపోయారు.. ఆ సమయంలో అటుగా వినాయక నిమజ్జన ఊరేగింపుగా వెళ్తున్న దోబీ కోలనికి చెందిన గల్లీ బాయ్స్ డ్రైనేజిలో పడిన ఆవు దుస్థితిని గమనించారు. వెంటనే యువకులంతా కలిసి ఉపాయంతో ఆవుకు గాయాలు కాకుండా సురక్షితంగా బయట తీశారు. మూగజీవాన్ని రక్షించి సేవా గుణాన్ని చాటుకున్న గల్లీ బాయ్స్ కు స్థానికులు అభినందనలు తెలియజేసారు.

## నక్కపల్లిలో స్వచ్ఛత సేవా ర్యాలీ



నక్కపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం కేంద్రంలో నక్కపల్లి గ్రామ పంచాయతీ నందు స్వచ్ఛతహా సేవ కార్యక్రమం సర్పంచ్ నేతల జయ రత్నకుమారి ఆధ్వర్యములో మంగళవారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ప్రారంభించారు. నిర్వహించడం జరిగింది, ముందుగా ప్రతిజ్ఞ చేసి ర్యాలీ లో పాల్గొన్నారు. గ్రామం అంతా పరిశు భ్రంగా ఉంచుకోవాలి అని తగిన ప్రణాళిక ప్రకారం చేయాలనీ అనంతరం గ్రామపంచాయితీ లో నిర్వహించిన సమావేశం లో ఎం. డి ఓ వి. శ్రీనివాసరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు సీతారామరాజు లు సూచించారు. ఈ కార్యక్రమం లో , ఉప సర్పంచ్ వీసం రాజు, ఈఓఆర్డి సత్యనారాయణ, ఈవో పివిపి రాజశేఖర్, కుమారు స్వామి వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు సురేష్ ఉన్నారు.

## ముచ్చర్లలో డిఎంహెచ్ఓ పర్యటన

ఆనందపురం, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని ముచ్చర్ల లో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జగదీశ్వర రావు పర్యటించారు. ఆ గ్రామంలో పలువురు వాంతులు విరేచనాలతో బాధ పడుతుండడంతో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన రోగులను పరామర్శించి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పరిస్థితి అదుపులోనే ఉందని ఎవరికీ ఇబ్బందులు లేవని చెప్పారు. ఆయన వెంట ఆరోగ్య సిబ్బంది కూడా వున్నారు.

## నేషనల్ యోగా పోటీల్లో రాంబాబుకు ప్రథమ స్థానం

నక్కపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



–ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆగస్టు నెల చివరి వారంలో కర్ణాటక బీకేఎస్ అయ్యంగార్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహించిన నేషనల్ ఆన్లైన్ యోగా పోటీల్లో నక్కపల్లి మండలం ఉపమాక గ్రామానికి చెందిన దవరసింగి రాంబాబుకు మొదటి స్థానం లభించింది. ఈ విషయా కొన్ని సంస్థ ప్రతినిధులు డి పుట్టే గౌడ, డాక్టర్ బి.గీత, మహదేవ్ , సతీష్ మంగళవారం స్థానిక విలేకర్లకు తెలిపారు. 50 ఇయర్స్ విభాగంలో రాంబాబుకు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం లభించిందని గత ఏడాది కూడా ఈయనకు మొదటి స్థానం వచ్చిందని చెప్పారు. ఇటీవల 15 ఏళ్లు, 20 ఏళ్ల విభాగంలో రాంబాబు కుమారులు భరద్వాజ్, ఆదిత్య రుత్విక్ కూడా నేషనల్ ఆన్లైన్ యోగా పోటీల్లో ద్వితీయ స్థానం సంపాదించినట్టు ఆయన చెప్పారు. నక్కపల్లి మండలంలోఎంతోమందికి రాంబాబు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానంపై శిక్షణ ఇస్తున్నారని సతీశ్ చెప్పారు.

**పేద, మధ్యతరగతి కుటుంబాలకు పిఎంఎవై - అర్బన్ 2.0 పథకాన్ని**

## ప్రారంభించిన ప్రధానమంత్రి

**జీవీఎంసీ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన కార్పొరేటర్లు, అధికారులు**

విశాఖపట్నం,సెప్టెంబర్, 17, ప్రభాతవార్త







పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఒక కోటి ఇళ్లను అందించడమే లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ లాంఛనంగా ప్రారంభించారని జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి) ఎం.వి.డి ఫణిరామ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, పలువురు కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ప్రధానమంత్రి పిఎంఎవై %-% అర్బన్ 2.0 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు గూడు సమకూర్చాలని భావనతో ప్రధానమంత్రి పీఎంఏవై అర్బన్ 2.0 పథకం కి సంబంధించిన కార్యచరణ మార్గదర్శకాలను విడుదల చేశారని పేర్కొన్నారు. గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రత్వ శాఖ ఆధ్వర్యంలో 10 లక్షల కోట్ల పెట్టుబడితో కోటి ఇళ్లు నిర్మాణం చేసి పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందించడం జరుగుతుందన్నారు. దీనిలో ప్రభుత్వ సహాయం రూ 2.30 లక్షల కోట్లని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో ఈడబ్ల్యూఎస్/ ఎల్.ఐ.జి/ఎం.ఐ.జి విభాగాలకు సంబంధించిన ఇల్లుకు 3 లక్షలు, 6లక్షలు, 9 లక్షల రూపాయలగా కేటాయించారని, రుణాలను సులభ తరం చేయడానికి వడ్డీ రాయితీని అందించడం జరుగుతుందని ప్రధానమంత్రి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో వెల్లడించారని ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏపీ టిట్కో పర్యవేక్షక ఇంజినీరు డి.నరసింహమూర్తి, కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్, జీవీఎంసీ యు.సి.డి. పి.ఓ డి.లక్ష్మి, జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, ఏపిడీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..



నక్కపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

నక్కపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పోలినాటి నానాజీ, నాగమణి, సేనాపతి విజయ్. కర్రి వాసు, బంగారి శివ, శివకృష్ణ, గట్టెం నానాజీ, మామిడి దుర్గాప్రసాద్, ఈగల తాతీలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతహే సేవా ర్యాలీ

రాజవొమ్మంగి సెప్టెంబర్, 17, ప్రభాతవార్త





మంగళవారం రాజవొమ్మంగిలో స్వచ్ఛతహీ సేవ కార్యక్రమం ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ సెప్టెంబరు 17 తేదీ నుండి అక్టోబరు రెండో తేదీ వరకూ కార్యక్రమాలను గ్రామాల్లో కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సురక్షిత ఆరోగ్యకరమైన సమాజమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి అన్నారు. పరిసరాలు పరిశుభ్రతను పాటిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం,, బహిరంగ మల విసర్జన చేయకుండా ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లును వినియోగిద్దామంటూ ర్యాలీ లో నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రమణి, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, సీడిపిఓ ఎల్. దేవమణి, వెలుగు హెచ్.డి సీసీ నిర్మల, గ్రేడ్.5 కార్యదర్శి బాలశివ ప్రసాద్, వైద్య, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్ ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

**శ్రీకృష్ణాపురం, విద్యార్థినులకు**

## నులిపురుగుల మాత్రలు వేసిన కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని గవర్నమెంట్ ఆశ్రమ హైస్కూల్ (బాలికలు) శ్రీకృష్ణాపురం, పాడేరులో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లూరి జిల్లా కలెక్టర్ శ దినేష్ కుమార్ పాల్గొని ప్రారంభించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి జమాల్ భాష తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తమ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేసారు ఆహారాన్ని తీసుకునేటప్పుడు పాటించవలసిన 6 విధాలు చేతులు శుభ్రపరుచుకునే విధానం కీలకమని తెలియజేసారు. ప్రతి 6 నెలలకు ఒక మోతాదు (డీ వార్మింగ్ డే) రోజు ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రను వేయాలన్నారు. పిల్లలకు, కిశోర బాలబాలికలకు కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని శరీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న 64 పి.హెచ్.సిల పరిధి 3,124 ప్రాథమిక పాఠశాలలు, యూపీ పాఠశాలలు, హై స్కూల్స్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ మరియు 3,214 అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, ఐటిఐ పాలిటెక్నిక్, ఒకేషనల్ నర్సింగ్ కళాశాలలు మరియు డిగ్రీ కళాశాలలో అర్హులైన 3,35,190 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా ఈరోజు 3,20,775 మందికి మందికి ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రలను అందించడం జరిగిందని తెలియజేసారు. మాత్రలను పొందనివారికి మాప్ ఆప్ రౌండ్ ద్వారా తేదీ 25 వ తేదీన అందించడం జరుగునని తెలియజేసారు. ఈ మాత్రలను విద్యార్థులకు అందించడం వలన రక్తహీనత ను నిర్మూలించ వచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. జమల్ భాషా గమ, డీ.ఐ.ఓ సాధన , ఆర్ బి ఎస్ కె మేనేజర్ వై. కిషోర్ కుమార్, స్కూల్ హెచ్.ఎం మంజుల, టీచర్స్, విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, హెచ్.వి వి.వి.యల్ పాత్రో, యం. ఎల్. హెచ్.పి దుర్గ, వైద్య సిబ్బంది ఎలీషా, విజయ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాలలో మొక్కలు నాటిన అధ్యాపకులు..



నక్కపల్లి, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నక్కపల్లి నందు ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ఓజోన్ పొర పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివయ్య మాట్లాడుతూ ప్రకృతి వనరులను అవసరం మేరకు మాత్రమే వినియోగించాలని విద్యార్థులను కోరారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ క్లోరోఫ్లోరో కార్బన్లు ఓజోన్ పొరను ఏ విధంగా దెబ్బతీస్తాయి అన్నది వివరించారు .ఈ సందర్భంగా కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకులు పివి విజయలక్ష్మి , డి. నానాజీ, పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ప్రిన్సిపల్ చేతులమీదులుగా బహుమతుల ప్రధానోత్సవం అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు.

## విశ్వకర్మ జయంతి ఉత్సవాలు..

పాడేరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



విశ్వకర్మ జయంతి ఉత్సవాలు: ఘనంగా నిర్వహించిన పాడేరు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న పాడేరు ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు : కొట్టగు ల్లి సింహాచలం నాయుడు, ఉప్పల వెంకటరత్నం, కిముడు ప్రభాకర్, దాసరి నాగు,నారాయణ, విశ్వ బ్రాహ్మణ సంఘం, పాడేరు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కొమ్మోజి వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు నవర గోవిందరావు,బుజ్జి, నానాజీ, కేజియ రాణి, బుజ్జి,మధు,శ్రీను, వాసు, పేరు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

## వార్డెన్ ప్రసాదరావుని సస్పెండ్ చేయడం అన్యాయం

**నవయానం బహుజన సంక్షేమ సంఘం కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ**

విశాఖపట్నం,సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



అన్యాయంగా సీతమ్మధార, సాంఘీక సంక్షేమ వసతి గృహం నెం.2 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్ ప్రసాదరావుని సస్పెండ్ చేయడాన్ని నవయానం బహుజన సంక్షేమ సంఘం కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ ఖండించారు. ఈ మేరకు మంగళవారం రామా టాకీస్ సమీపంలోని అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రసాదరావు ఎస్సీ బాలుర వసతి గృహం సీతమ్మధారలో గత 2 సం.లుగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ వసతి గృహం కాక, గత 32 సం.లుగా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ నందు వివిధ వసతి గృహాలలో ప్రసాదరావు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసరుగా విధులు నిర్వహించారని తెలిపారు. గత ప్రభుత్వాలు, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ వారు, ప్రసాదరావుని ఉత్తమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అవార్డు, ఎన్నో ప్రసంశా పత్రాలు పొందియున్నారని గుర్తు చేశారు. విద్యార్థులపట్ల, నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని, ప్రసాదరావుపై కుట్రపూరితంగా పథకం ప్రకారం ఎ.ఐ.ఎస్.ఎఫ్ సెక్రటరీ యు. నాగరాజు, ఎన్. శ్రీను, హాస్టల్ వాచ్ మాన్ ఎమ్. అప్పారావు సహకారంతో ప్రసాదరావు లేని సమయంలో హాస్టల్లో ఆడుకుంటున్నా కొంతమంది విద్యార్థులను పిలిచి బలవంతంగా విద్యార్థుల చేత మరుగుదోడ్లును శుభ్రం చేయించి ఆ ఫోటోలను ఎ.ఐ.ఎస్.ఎఫ్, నాగరాజు, శ్రీనులకు వాచ్మెన్ అప్పారావు పంపించారని వివరించారు.అలాగే వంట మనిషి ఎమ్. భవాని, భర్త సుబ్రమణ్యం నుండి ఫినాయిల్ కొనాలని విద్యార్థుల నుండి రూ.10లు వసూలుచేసి నట్లు తెలిసిందన్నారు. ఈ విషయం ప్రసాదరావుకి తెలియదని చెప్పారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రసాదరావుని డబ్బులు కోసం వత్తిడి చేశారని, అందుచేతనే అతనిపై కుట్ర పూరితంగా పథకం ప్రకారం ఇలా చేశారని ఆరోపించారు. అయితే అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్యామలారాణి, వసతి గృహంను సందర్శించి, విద్యార్థులను విచారించగా అది తప్పని తేలిందని తెలిపారు. కావున తప్పుడు సమాచారం ఇచ్చిన వాచ్మెన్ ఎమ్. అప్పారావు, సరిగా వంటచేయని బ్లైండ్ ఎమ్ భవానీని, ఎ.ఐ.ఎస్.ఎఫ్, యు. నాగరాజు, ఎన్ శ్రీనులపై చర్యలు తీసుకొని ప్రసాదరావు సస్పెండ్ రద్దు చేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వార్డెన్ ప్రసాదరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దారమఠంలో శివుని విగ్రహం ధ్వంసం..

**శివలింగాన్ని విసిరిపారేసిన అగంతకులు - పోలీసులకు ఫిర్యాదు చేసిన ఈవో దివ్యతేజ**

గొలుగొండ సెప్టెంబర్, 17 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం శ్రీ ఉమా ధార మల్లేశ్వర ఆలయం వద్ద విగ్రహాల ధ్వంసం శివలింగం విసిరి పారేసిన ఘటన చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం నాటికి ఈ విషయం వెలుగులోకి రావడంతో ఈవో దివ్యతేజ హుటాహుటిన ధార మఠం చేరుకొని పరిశీలించారు అనంతరం గొలుగొండ పోలీసులకు విధ్వంశంపై ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళ్తే ఆలయం ఎదురుగా ఉన్న శివుని విగ్రహం ధ్వంసం చేశారు. ఎదురుగా ఉన్న శివలింగాన్ని తొలగించి దారిలోకి విసిరారు. విగ్రహం చేతులు మొహాన్ని పూర్తిగా ఊపు రేఖలు లేకుండా ధ్వంసం చేశారు ఎవరు చేసారు అన్నది తెలియ రాలేదు. అయితే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న దార మటన్ శివాలయం కు ప్రతినిత్యం వందల సంఖ్యలో భక్తులు వచ్చి వెళుతుంటారు. వీరిలో కొంతమంది మద్యం బాబులు అధికంగా రావడం ఆనవాయితీగా మారింది. ఎవరు ఈ విధ్వంసానికి పాల్పడ్డారు అన్నది విచారణ చేస్తే గాని వెలుగు చూడని అంశంగా పరిగణించవచ్చు.

## చింతూరులో ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

చింతూరు, సెప్టెంబర్, 17, ప్రభాతవార్త



భారత ప్రధాని నరేంద్ర మోడి పుట్టినరోజు సందర్భంగా చింతూరు ఏరియా హాస్పిటల్ లో మంగళవారం రోగులకు పండ్లు,రొట్టెలు సుమారు 250 మంది రోగులకు పంపిణీ చేశారు. గత 10 ఏళ్లుగా నరేంద్ర మోడీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో చింతూరు బీజేపీ మండలం అధ్యక్షులు డి వి యస్ రమణా రెడ్డి (చిట్టిబాబు ) , కోట్ల వెంకన్న , మూట మల్లేష్, మీడియం ప్రసాద్, పొడియం నాగార్జున, పొడియం పోదయ్య, మడివి నగేష్ శ్యామల లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా చనమల్లు జనసేనలో చేరిక

- కండువా వేసి పార్టీలో చేర్చుకున్న ఎమ్మెల్యే నాగమాధవి
- భారీ సంఖ్యలో సభకు హాజరైన జనసేన అభిమానులు



నెల్లిమర్ల,సెప్టెంబరు 17 ప్రభాతవార్త : వైసిపి సీనియర్ నాయకుడు, డిసిసిబి వైస్ ఛైర్మన్ చనమల్లు వెంకటరమణ తో పాటు పలువురు కౌన్సిలర్లు, గుషిణి సర్పంచ్, ఎంపీటీసీ ,పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,వందలాది మంది కార్య కర్తలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వేలాది మంది సమక్షంలో మంగళవారం నెల్లిమర్లలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ లోకం నాగమాధవి వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.సుమారు ఆరు వేల మంది కార్యకర్తలు, జనసేన అభిమానులు హాజరైన ఈ కార్యక్రమంలో చనమల్లు వెంకటరమణతో పాటు ఆయన సతీమణి మాజీ ఎంపీటీసీ చనమల్లు ఇందిర, నెల్లిమర్ల 14వ వార్డు కౌన్సిలర్ జనా సంధ్యారాణి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, పార్టీ నాయకులు జనా రమణమ్మ, గుషిణి సర్పంచ్ జమ్ము సన్యాసమ్మ కుటుంబీకులు, ఎంపీటీసీ చనమల్లు స్వాతితో ఏడ్వకేట్ అప్పికొండ రవికుమార్, సంచాన శ్రీనివాసరావుతోపాటు పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు 15 గ్రామాలకు చెందిన వందలాది కుటుంబాలు, కార్యకర్తలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా చనమల్లు వెంకటరమణ దంపతులు, జనా ప్రసాద్ దంపతులు, పార్టీ నాయకులు ఎంఎల్ఎ లోకం నాగమాధవి, లోకం ప్రసాద్ దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ లోకం నాగమాధవి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. జనసేన అధినేత ముందుచూపుతో పాలన సాగిస్తున్నారని, ఇదే విషయంపై పవన్ కళ్యాణ్‌ను సిఎం చంద్రబాబునాయుడు పలు సార్లు ప్రశంసించారని అన్నారు. వైసిపి సీనియర్ నాయకుడు చనమల్లు వెంకటరమణ లాంటి నాయకులు తమ పార్టీలోనికి రావడం శుభపరిణామమని అన్నారు. అందరం ఐక్యంగా పనిచేసి అభివృద్ధి ని సాధిస్తామని అన్నారు. ఎన్నికల ముందు తాను ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగులకు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాలైన సాగునీరు, తాగు నీరు తదితర అంశాలపై దృష్టి సారిస్తానని అన్నారు. చంపావతిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో లోకం ప్రసాద్‌తో పాటు చనమల్లు వెంకటరమణ, ఇందిర,జనా ప్రసాద్,జనా సంధ్యారాణి, చనమల్లు స్వాతి, జమ్ము సత్తిబాబు,సంచాన శ్రీనివాసరావు,జమ్ము నారాయణరావు రవికుమార్, జనసేన పార్టీ నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు,బంగారు సరోజిని, రవ్వానాని,ఎం.ఎం.నాయుడు, అంబల్ల అప్పలనాయుడు, కరుమజ్జి గోవిందరావు,,గదల అచ్చింనాయుడు, నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.చనమల్లు వెంకటరమణ తదితరులు జనసేనలో చేరికను పురస్కరించుకుని జనసేన కార్యకర్తలు, నాయకులు అభిమానులు స్థానిక ప్లైఓవర్ వంతెన నుంచి సభా స్థలం వరకు భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఓపెన్ టాప్ జీపులో ఎంఎల్ఎ లోకం నాగమాధవి, ప్రసాద్ దంపతులను ఊరేగింపు చేశారు.

## విద్యార్థులు సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలి




గరివిడి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : విద్యార్థులు సానుకూల దృక్పదాన్ని అలవరుచుకుని విద్యలో పురోగమించాలని విశాఖపట్నంకి చెందిన ప్రముఖ మోటివేటర్ రేవంత్ కనకమ్ విద్యార్థి లోకానికి ఉద్బోదించారు. స్థానిక అవంతీస్ సెయిట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులు నాయకత్వం లక్షణాలు, మానసిక స్థితి పరీక్షలను అదిగమించడం, విజయ సాధనకు అవసరమైన అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో మోటివేటర్ రేవంత్ మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశలోనే అవగతం చేసుకోవాలన్నారు. సృజనాత్మకతో ఆలోచన చేసిన మానసిక ధైర్యాన్ని, స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సానుకూల దృక్పథం విజయానికి సోపానాలన్నారు. గ్రూపు చర్చలు జరపాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాదిపతులు పాల్గొన్న సదస్సులో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వృతి నైపుణ్యాలను పెంపొందించే క్రమంలో విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. వ్యక్తిత్వ వికాసం తదితర పలు అంశాలపై ఆయన ప్రసంగించారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని అంశాలను నివృత్తి చేసుకున్నారు.

## ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలు

బొబ్బిలి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : దేవతల గురువైన భగవాన్ విశ్వ కర్మ జయంతి వేదు కులు ఘణంగా నిర్వహించారు.ఈకార్యక్రమం పాత కోట ఆవరణలోశ్రీనివాసరావు ఆద్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిదిగా బొబ్బిలి సర్కిల్ ఇస్పెక్టర్ కటకం సతీస్‌కుమార్ హాజర య్యారు. విశ్వగురు ఆశీస్సులు తీసుకొని ఆమన మాట్లా డుతూ దేవతలు గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మను నేడు దర్శిండం గొప్పభాగ్యం గాబావిస్థానిని అన్నారు. ముక్కోటిదేవతలకు ఆధిపురుషడని సకలాదిదేవతలకు సృష్టించేదేవదేవుడని అన్నారు.సృష్టికి ముందే విశ్వకర్మ జన్మించారని సమాజానికి సృష్టికర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం కులస్తులంతా భక్తి శ్రద్దలతో విశ్వ కర్మలు పూజలు చేయడం ఆనందంగా ఉందని అన్నారు.

## ప్రపంచ నులిపురుగుల నివాణ దినోత్సవం



లక్కవరపుకోట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : ప్రపంచ నులిపురుగులు నివారణ దినోత్సవ కార్యక్రమం ఎల్‌కోట పిహెచ్‌సి వైద్యులు ఆధ్వర్యంలో మంగళ వారం ఎల్.కోట మండల కేంద్రంలో గల స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వమించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విద్యార్థులకు మాత్రలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనత కలిగించే ఈ నులిపురుగుల వల్ల పిల్లలు ఇమ్యూనిటీ పవర్ లేక రోగాల బారిన పడటం జరుగుతుందని వైద్యులు చెబుతున్నారన్నారు. అందుకే ప్రభుత్వం ఈ మాత్రలు పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల.కోట మండల మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు అల్బెండ్‌జోల్ మాత్రలు పంపిణీ



దత్తిరాజేరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : నులిపురుగులు నివారణకు అల్బెండోజోల్ మాత్రలు వేసుకోవాలని హెల్త్ ఎడ్యుకేటెడ్ అధికారి గిరిబాబు తెలిపారు. అధికారి గిరిబాబు తెలిపారు. మండలంలోని మరడాం జిల్లా పరిషత్ హై స్కూల్లో నులిపురుగులు మాత్రం విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.కొత్తవలస ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అంగన్వాడీలు పాఠశాలలు కాలేజీలులోను ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 2471 మంది పిల్లలకు ఉండగా 2342 మంది పిల్లలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్యాక్రమంలో స్కూల్ హెచ్ఎం బంగారాజు పాల్గొన్నారు.

## స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకోవాలి : ఎమ్మెల్యే



శృంగవరపుకోట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : స్వచ్చతను మన జీవన విధానంగా మార్చుకోవాలని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. మంగళవారం స్వచ్ఛ భారత్ మిషన్ పదో వార్షికోత్సవం అలాగే స్వచ్ఛత హే సేవా కార్యక్రమం ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్.కోట మేజర్ పంచాయతీ కార్యాలయంలో వద్ద స్వచ్ఛత హే సేవా 2024 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం ఆమె మాట్లాడుతూ ఎవరో వస్తారు ఎదో చేస్తారనే ఎదురు చూడకుండా మన పరిసరాలను పరిశుభ్రతను కాపాడకోవాల్సి అవసరం మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, వైఎస్ ఎంపిపి సుధారాణి, సర్పంచ్ సంతోషికుమారి, మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హస్త్ర సేవా కార్యక్రమంలో ఎంపిపి



గరుగుబిల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : స్వచ్ఛత హే సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ బాగస్వామ్యం కావాలని మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు కోరారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో మంగళవారం స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో ర్యాలీ, మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి రామారావు మాట్లాడుతూ గ్రామాల్లో శ్రమ దానంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పక్షం రోజులు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు ఏగిరెడ్డి పోలినాయుడు, వెలుగు గ్రామైక్య సంఘం అధ్యక్షుడు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరేష్‌దేవ్ పుట్టిన రోజు వేడుకలు



కురుపాం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి యువ నాయకుడు వైరిచర్ల వీరేశ్‌చంద్రదేవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం శివన్నపేటలో గల తన కోటలో వైభవంగా నియో జకవర్గం నాయకులు కార్యకర్తల మధ్యలో కేక్‌కట్ చేశారు. అలాగే నెల్లిమర్ల మిమ్స్ హాస్పటల్, వైద్య నిపుణులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ప్రజలు వేల సంఖ్యలో వచ్చి వైద్య సేవలను పొందారు. అలాగే రక్త సేకరణ శిబిరాన్ని ఏర్పాటు చేసి సేకరించారు. స్థానిక గాంధీనగర్ వద్ద విరేష్ చంద్రదేవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఎన్టీఆర్ విగ్రహాలను నూతనంగా నిర్మాణం చేశారు. వీటిని పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్‌చందర్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించగా, ఎన్టీఆర్ విగ్రహాన్ని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, మాజీ ఎంపి వైరుచర్ల ప్రదీప్‌దేవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ గొప్పతనాన్ని ఆయన చేసిన పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను వివరించారు. అలాగే అంబేద్కర్ బారత రాజ్యాంగాన్ని రూపొందించే ఎస్.సి, ఎస్.టిలకు ఎంతో మేలు చేశారని అతని వలన ఈ రిజర్వేషన్స్ కల్పించడం జరిగిందని సభలో పాల్గొన్న వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ ప్రజలతో పాటు, పార్వతీపురం, బొబ్బిలి నియోజకవర్గాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## గద్దెను పరామర్శించిన ఎమ్మెల్యే కళ



చీపురుపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : చీపురుపల్లి మాజీ విప్ గద్దెబాబూరావుని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు మంగళవారం నాడు పరామర్శించారు. గద్దెబాబూరావుకు ఇటీవల కంటికి సంబందించి శస్త్ర చికిత్సలు జరగడంతో ఆయన ఇంటి నందు విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయాన్ని తెలుసుకున్న కళా వెంకట్రావు గద్దే బాబూరావును పరామర్శించి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామునాయుడు, మాజీ రెస్కో ఛైర్మన దన్నాన రామచంద్రుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గవిడి నాగరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డికి చదువు విలువ తెలుసా?

- మంత్రి సంధ్యారాణి



సాలూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఏం చదువుకున్నాడో తెలియదని, విద్యాశాఖపై పరీక్షలపై స్టేట్ అండ్ సెంట్రల్ సిలబస్‌లపై లెక్చర్ ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉందని మంత్రి గుమ్మిడి సంద్యారాణి విమర్శించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మంత్రి లోకేష్ చదువు ఏమిటో నీకు తెలుసా అని విదేశాల్లో చదివిన బెస్ట్ స్టూడెంట్‌అని తెలిపారు. అవగాహన లేకుండా నువ్వు తీసుకున్న నిర్ణయం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, టీచర్‌లను మద్యంషాపుల వద్ద కాపలా పెట్టడం, టీచర్లకు మరుగుదొడ్ల పోటోలు పెట్టమని వత్తిడి చేయడం లాంటి పనులు చేసిన నీ ఘనత ప్రజలు మరచిపోకుండా నిన్ను ఇంటికి పంపారని స్పష్టం చేశారు.

## ఘనంగా విశ్వకర్మ పూజలు



బలిజిపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండలంలో సంతతోట ఆవరణలో మంగళవారం విశ్వ కర్మ పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని లోక రక్షణకై సర్వేజన సుఖినో భవంతు అనే నినాదంతో ఈ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చాలా ఉత్సాహంతో బలిజిపేట విశ్వబ్రాహ్మణ సంఘం, కార్మిక సోదరులు భవన నిర్మాణ కార్మికులు కలిసి గ్రామ ప్రజల సహకారంతో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రతిమను ఏర్పాటు చేసి యజ్ఞ యాగాదులు, పూజలు చేసి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దాంతో పాటు సాయంత్రం పురవీధుల్లో సామాజిక రథం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో అందరూ పాల్గొని అందరూ సహకరించారని కమిటీ సభ్యుడు చెప్పారు. అందరికీ ప్రత్యేక మా తరపు నుంచి ధన్యవాదాలు తెలిపారు.

## కొండ చెలువ హతం



రామభద్రపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండలంలోని కొండ కెంగువ గ్రామంలో ఎస్సీ వీధిలో పది అడుగుల కొండ చిలువను సోమవారం రాత్రి హతం చేసినట్లు ఆ వీధి ప్రజలు తెలిపారు. ఆ వీధిలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో అంద కారంలో ఉండటంతో పాములు తదితర వంటివి ఇంటిలోకి వస్తున్నాయన్నారు.

## లక్ష్మీపురం పంచాయతీలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమం



బాడంగి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండలంలోని లక్ష్మీపురం పంచాయతీలో సర్పంచ్ పాలవలస పార్వతి, ఎంపిటిసి పాలవలస గౌరీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ యోగేష్ ప్రారంభించడం జరిగింది. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 16వ తేదీ నుంచి అక్టోబర్ వాటర్ క్లోరినేషన్ మొక్కలు నాటడం శానిటేషన్ హెల్త్ క్యాంప్లఉ ఆరోగ్య పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించే ప్రజలను చైతన్యవంతులను చేసే ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఎంపిటిసి పాలవలస గౌరి రాష్ట్ర టీడీపీ ఎస్టి సెల్ జనరల్ సెక్రటరీ పాల్గొన్నారు.

## నాటు సారాను తరలిస్తున్న ఇద్దరు అరెస్టు




మెంటాడ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలో నాటుసారాను ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు తరలిస్తుండగా ఆంధ్ర పోలీసులు అరెస్టు చేయడంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఆంధ్ర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపారు. మంగళవారం ఉదయం తన సిబ్బందితో కలిసి మెంటాడ మండలంలోని వాణిజ గ్రామ శివారులో ఇద్దరు ద్విచక్ర వాహనంపై ఒక క్యాన్లో 30 లీటర్లు నాటు సారాను తీసుకెళుతుండగా పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేసి అరెస్టు చేయడంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఆంధ్ర ఎస్ఐ సీతారాం తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జెడ్పీ సిఇఓ శ్రీధర్ రాజా



గజపతినగరం, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుబ్రంగా ఉంచుకోవాలని జిల్లా పరిషత్ సిఇఓ శ్రీధర్‌రాజా అన్నారు. గజపతి నగరంలో మంగళవారం స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో భాగంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి సిఇఓ శ్రీదర్ రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుబ్రంగా ఉంచుకుని వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని అన్నారు.అంతకు ముందు ఎంపీడీఓ కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ర్యాలీని ఎంపీడీఓ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా నిర్వహించారు. నాలుగు రోడ్ల జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి గార తవుడు, ఎంపీడీఓ కె.కిషోర్‌కుమార్, ఎంఇఓ ఎస్.విమలమ్మ, ఎపిఓ రామారావు,సర్పంచ్ బెల్లాన త్రినాధరావు,ఎంపీటీసీ గేదెల జగదీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత హే సేవ కార్యక్రమం



భోగాపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : భోగాపురంలో జరిగిన స్వచ్ఛతా హే సేవ కార్యక్రమంలో ఎంపిడిఒ, ఇవోపిఆర్‌డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊడికల అప్పయ్యమ్మ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సచివాలయ సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

గజపతినగరం, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : స్తానిక పురిటిపెంట కార్పెంటర్ కాలనీలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. హోమం, గాయత్రి విశ్వకర్మల కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## సమస్యలు పరిష్కరించలేని సమావేశాలు ఎందుకు




చీపురుపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : గ్రామాల వారీగా పంచాయతీల వారీగా నెలకొన్న సమస్యలను పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకొస్తున్న ప్పటికీ వాటి పరిష్కారం కాకపోవడంతో ఎన్ని సమావేశాలు నిర్వహించి ఏమిటి లాభమని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. మంగళవారం నాడు చీపురుపల్లి మండలపరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖలవారీగా అధికారులను సమీక్షించారు. ప్రత్యేకించి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తమ నివేదిక సమర్పిస్తుండగా పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలలో నీటి సరఫరా సంబంధించి పలు రకాల సమస్యలు నిత్యం దర్శనమిస్తున్నప్పటికీ పరిష్కారం చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించడం పట్ల సభ్యులు ధ్వజమెత్తారు. గ్రామాల్లో తాగునీటికి సంబందించి ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు కనీసం గ్రామ సర్పంచ్‌లకు గాని ఎంపిటిసిలుగాని తెలియకుండానే అధికారులు ఇష్టారాజ్యంగా గ్రామాల్లో పర్యటించి అసంపూర్తిగా పనులను పూరి చేస్తున్నారంటూ సభ్యులు మండిపడ్డారు. గ్రామ సర్పంచ్‌లుగా ఎంపిటిసిలుగా తాము పలుమార్లు సమస్యలు వివరించినప్పటికీ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. చీపురుపల్లి మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో గల పంచాయతీలలో నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు గురై వారికి సరైన న్యాయం చేలేకపోతున్నామంటూ సభ్యులు వాపోయారు. గ్రామాల్లో రెండు మూడు వాటర్ ట్యాంకులు ఉన్నప్పటికీ వాటిలో నీటిని నింపి సమయానుకూలంగా సరఫరా చేయడానికి అవసరమైన పని వారు లేకపోవడంతో గ్రామీణ నీటి సరఫరా లక్ష్యంగా దెబ్బతింటుందని వారు వివరించారు. బ్యాంకుల్లో ఉన్న నీటిని వీధుల వారీగా సరఫరా చేయటానికి పది వేల రూపాయలు ఒక వ్యక్తిని నియమించి అతని ద్వారా నీటి సరఫరా జరిపితే గ్రామాల వారీగా నీటి సరఫరా సమస్యలు తగ్గుతాయని సభ్యులు సూచించారు. ఇదే సమస్నఉ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదని సభ్యులు వాపోయారు. నీటి సరఫరా విభాగంలో తలెత్తుతున్న పలు సాంకేతిక లోపాలకు సైతం అధికారులు తమకు తెలియజేడం లేదని సభ్యులు వాపోయారు. ఈ సమస్యపై మండల పరిషత్ పాలకవర్గం కలుగజేసుకుని ఇక ముందు ఇటువంటి తప్పిదాలు జరగకుండా అధికారులు జాగ్రత్త పడాలని సూచించారు. అదేవిధంగా రహదారుల భవనాల శాఖకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి చీపురుపల్లి పట్టణం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు రోడ్డులకు ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించి ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బి అధికారులు కోరారు. ఆర్అండ్‌బి అధికారులు స్పందిస్తూ చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో ఏడు మండలాల నుంచి 56 లక్షల వ్యయంతో జంగిల్ క్లియరెన్స్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఈ నెలాఖరునాటికి పనులను పూర్తి చేసి ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా విద్యాశాఖకు సంబంధించి మండల విద్యాశాఖ అధికారి నివేదిక సమర్పిస్తుండగా సభ్యులు అడ్డు తగిలి విద్యాశాఖ పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండల ఉపాధ్యక్షురాలు కరిమజ్జి వెంకటనరసమ్మ, ఎంపిడివో కె.రామకృష్ణరాజు, తహాశీల్దార్ ఎం.రాజారావు, వివిధశాఖాధికారులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



విజయనగరం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : స్థానిక ఘోషాసుపత్రి జంక్షన్‌లో ఉన్న డాక్టర్ భానుప్రకాష్, రోటరీ క్లబ్ వారి సహకారంతో మహాత్మగాంధీ క్యాన్సర్ హాస్పటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నేత సువ్వాడ రవిశేఖర్, అవనాపు విజయ్, రోటరీక్లబ్ ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం డాక్టర్ భానుప్రకాష్ విలేకర్లతో మాట్లాడుతూ స్త్రీలకు ఉచిత క్యాన్సర్, వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు. పురుషులకు ఉచిత నోటి పరీక్షలు, పిఎఫ్‌టి లంగ్ స్క్రీనింగ్ పరీక్షలు చేశామన్నారు. ఈ శిబిరం ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నం 2.30 గంటల వరకు కొనసాగించామన్నారు. అలాగే 25 సంవత్సరాలు పైబడి స్త్రీలకు మాత్రమే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ఇతర క్యాన్సర్ స్కీనింగ్ పరీక్షలు చేశామన్నారు. అలాగే ప్రతీ శనివారం మద్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు పురుషలకు ఉచితంగా క్యాస్టర్ స్కీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పలువురు డాక్టర్లు కూడా పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి గ్రీజర్స్ అందజేసిన ఎమ్మెల్యే



శృంగవరపుకోట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : ఎస్.కోట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి మంగళవారం ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి రెండు హబ్ వాటర్ గ్రీజర్స్‌లను అందజేశారు. ఎమ్మెల్యే ఇటీవల ఆసుపత్రిలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో భాగంగా ఆసుపత్రిని ఆమె పరిశీలిం చారు. ఈ సందర్భంగా పలువురు గర్బిణీ స్త్రీలు కొన్ని సమస్యలను కోళ్ళ దృష్టికి తీసుకెళ్ళడంతో తక్షణమే పరిష్కారిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ మేరకు కొత్తవలస శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ జగదీష్‌బాబు సహకారంతో 60 వేల రూపాయల విలువ చేసే గర్బిణీ స్త్రీలు, చిన్న పిల్లలు కోసం రెండు హబ్ వాటర్స్ గ్రీజర్స్‌లను ఎమ్మెల్యే కోళ్ళ చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలవేణికు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పి.అప్పలరాజు, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, నాయకులు ఎ.చెల్లయ్య వి.బాలు తదితరులు పాల్గొన్నారు. ఎస్.కోట

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం




పార్వతీపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : జిల్లాలో ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర పిలుపునిచ్చారు. స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా ఆయన పార్వతీపురం పట్టణ నాలుగు రోడ్ల కూడలి వద్ద పార్వతీపురం మండలం సంగంవలస గ్రామంలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలు చేపట్టి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెత్త ఎక్కడి నుంచి తయారు కాదు మన ఇంటి నుంచే వస్తుందని కాబట్టి ఈ చెత్తను బయట పారబోసి అధ్వాన్నంగా పరిసరాలు యారు చేయవద్దని ఆయన కోరారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లితుందని ప్రతి ఒక్కరూ దానిని వినియోగించకుండా ఉండాలని ఆయన అన్నారు. చెత్తను సంపదగా సృష్టించుకుంటే పరిసరాలు బాగుపడటంతో పాటు మంచి ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత కార్యక్రమాలు అక్టోబర్ 2వరకు చేపట్టాలని సూచించిందని 15 రోజులు కార్యక్రమంలో కాకుండా ప్రతి రోజు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ గౌరీశ్వరి, కమిషనర్ శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఎంపిడివో ఉద్యోగులు, పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూతుర్ని రక్షించబోయి పాముకాటుకు గురైన తండ్రి



పాచిపెంట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : ఏజెన్సీ గిరిజన గ్రామంలో తమ ఇంట్లో తన పాప మీద నుంచి పాము ప్రాకడంతో తండ్రి చేత్తో పట్టుకోవడంతో తండ్రి పాము కాటుకు గురై కుటుంబ సభ్యులు అభాగ్యులుగా మిగిలారు. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలో ఎగువగట్టురు గ్రామానికి చెందిన సెబి శ్రీను (24) అను వ్యక్తి తన కుటుంబంతో ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో ఇంటిలోకి పాము వచ్చి తమ పెద్ద కుమార్తెపై పాకుతుండగా అది గమనించిన తన పెద్ద కుమార్తె కేకలు వేయడంతో మృతుడు శ్రీను నిద్ర నుంచి లేచి వెంటనే ఆ పాముని తన కుడి చేత్తో పట్టుకోగా ఆ పాము మృతుని కుడి చేతిపై కాటు వేసింది. అనంతరం తనకు నొప్పి లేదని తరువాత హాస్పటల్‌కి వెళ్దామని ఉదయం ఏడు గంటల సమయంలో గురువునాయుడు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి అక్కడి నుంచి మెరుగైన వైదం కోసం సాలూరు ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద సేవలు అందుతుండగా మద్లఓ శ్రీను చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్ఐ వెంకటసురేష్ తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేశారు. మృతుడు శ్రీనుకి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు.

# సంతబొమ్మాళిలో విశ్వకర్మ పూజలు ప్రారంభం



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : శ్రీఆదివిరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా మండల కేంద్రం సంత బొమ్మాళి బస్టాండ్ ఆవరణలో మంగళ వారం విశ్వకర్మ పూజలు ప్రారంభం అయ్యాయి. సంతబొమ్మాళి మండలం విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో మొదటి రోజు స్వామి వారి విగ్రహం గ్రామ ప్రదక్షిణతో ప్రారంభమై గణపతి పూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవచనం, రాక్షబందనం, మహా మండపారాధన కార్యక్రమాలు జరిగాయి. అలాగే రెండో రోజు బుధవారం హోమం పూజలు జరుగుతాయని, చివరి రోజున కుంకుమ పూజలు, పూర్ణాహుతి, హోమం, అన్నసమారాధన కార్యక్రమం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటరమణ, చలపాకు జగ్గారావు, లక్కోజు జయరాం, చిరంజీవి, కరుమోజు వెంకటరమణ, అనుపోజు వెంకటరమణ, రాజు, పట్నాన సత్యం, చిన్నారావు, గన్నవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## పశువైద్యాధికారి కిరణ్ కుమార్



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : పశువుల కోసం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మంగళశారం కోటబొమ్మాళి మండలం చిన్నబమ్మిడి గ్రామంలో రిలయన్స్ వారి సౌజన్యంతో డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 82 ఆవులకు, 16 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు 11 ఆవులకు గర్భ సంబంధిత చికిత్సలు, 21 దూడలకు నట్టల నివారణ మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నబమ్మిడి ప్రజాప్రతినిధి చల్ల ఎర్రంనాయుడు, రీజనల్ కోఆర్డినేటర్ జి.తిరుమలరావు, బి.భీమారావు, గ్రామ ప్రజలు, పాడి రైతులు పాల్గొని పశువైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు మంగళవారం పంపిణీ చేశారు. సంతబొమ్మాళి, నౌపడ, దండుగోపాలపురం, బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాఠశాలల విద్యార్థులకు మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది నులిపురుగులు ఎలా ఏర్పడతాయి వాటి వల్ల జరిగే అనర్థాలు, అనారోగ్య సమస్యలు వివరిస్తూ నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం అనే కార్యక్రమం చేపట్టిందన్నారు. మండలంలో మంగళవారం చేపట్టిన కార్యక్రమం 98 శాతం పూర్తయ్యిందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ భవనాలకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : నియోజకవర్గంలో అంగన్వాడీ భవనాలకు నిధులు 20లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొందూరు మండలంలోని పెనుబర్తి గ్రామంలో అంగన్వాడీ భవనానికి రూ.10లక్షల రూపాయలు, తండ్యం గ్రామంలో అంగన్వాడీ భవనానికి రూ.10లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిచనున్నట్లు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ పూజలు



కంచిలి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : స్థానిక ఎస్ఎస్‌పివే రైల్వే కార్యాలయ ఆవరణలో విశ్వకర్మపూజ భక్తిశ్రద్ధలతో కార్మిక యూనియన్ సభ్యులు జరుపుకున్నారు. ప్రతి ఏటా ఈ కార్యాలయం ఆవరనలో మూడు రోజులు పాటు ఈపూజను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. కార్మికులంతా కలిసి మూడు రోజుల పాటు కుటుంబ సభ్యులతో పూజలు చేసిన అనంతరం చివరిరోజు అన్నదాన కార్యక్రమం, నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తారు.

# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిత సాధ్యం

## - మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమవు తాయన్న ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడిడ్డి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత నిచ్చిందని పాతపట్నం నియోజక వర్గం వైకాపా మాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతి అన్నారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్థి ఏదైనా ఉందంటే అది నాణ్యమైన విద్య మాత్రమేనని పేదరికం పోవాలంటే అది చదువుతోనే సాధ్యమవుతుందని బలంగా నమ్మిన వ్యక్తి మాజీ సిఎం వైయస్ జగన్ అని ఆమె స్పష్టం చేసారు. ఆయన పాలనలోనే విద్యాసంస్కరణలకు శ్రీకారం చుట్టారన్న సంగతిని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. పాఠశాలలలో నాడు-నేడు కార్యక్రమం కింద విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించిందన్నారు. డిజిటల్ విద్యను అందుబాటులోకి తెచ్చి బైలంగ్విన్ విధానంలో పాఠ్యపుస్తకాలు ముద్రించిందని తెలిపారు.కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బోధించే సీబీఎస్‌ఈ సిలబస్‌ను సర్కారు బడుల్లో బోధించేందుకు చర్యలు చేపట్టిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు.పిల్లల సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. బడుల్లో బట్టీ విధానానికి, మూస పద్ధతికి స్వస్తి పలికి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ) సిలబస్‌ను అమలు చేసిందన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి ఉన్నత ఆశయంతో పేద విద్యార్థుల భవిష్యత్తుకు వీటి ద్వారా బంగారు బాటలు వేస్తే ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం వారిని ఒక్కొక్కటిగా అటకెక్కిస్తుందని ఆమె ఆక్షేపించారు. జగన్మోహన్ రెడ్డి అనేక సంస్కరణలు అమలు చేస్తే ఆయన మీద అక్కసుతో చంద్రబాబు సర్కార్ పేద విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రిగా చంద్రాబబునాయుడు, విద్యాశాఖా మంత్రిగా సిఎం కుమారుడు లోకేష్‌లు తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళుతున్నారని రెడ్డిశాంతి అసహనాన్ని వ్యక్తం చేసారు.

# పిహెచ్‌సి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం



కొత్తూరు, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : కొత్తూరు మండలం కురిగాం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాలు జరిగినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా. సందీప్ కుమార్,డా. ప్రసన్న కుమార్ లు ప్రకటనలో స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ మేరకు మండలంలోని 44 పాఠశాలల్లో, 43 అంగన్వాడీ కేంద్రాల్లో, 2 కళాశాలల్లోని 1-19 సంవత్సరములు వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు తెలియజేసారు. కార్యక్రమంలో భాగంగా 6448 మాత్రలను పంపిణీ చేయాల్సి ఉండగా 6422 టాబ్లెట్స్ ను 89 ఇనిస్టిట్యూషన్‌లలో పంపిణీ జరిగిందని కురిగాం వైద్యాధికారులు తెలియజేసారు. అంతకంటే ముందు పలు పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో స్థానిక వైద్యాధికారులు జాతీయ నులిపురుగుల దినోత్సవ ప్రాధాన్యతలను, నష్టాలను గురించి పాఠశాల, అంగన్వాడీ పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ జాతీయ నులిపురుగుల నివారణా కార్యక్రమంలో కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా. సందీప్ కుమార్, డా. ప్రసన్నకుమార్, కురిగాం పి హెచ్ సి ఈఓ పక్కి బుజ్జిబాబులతో పాటు పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమ్మతల్లికి బీజేపీ నేతలు ప్రత్యేక పూజలు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా కోటబొమ్మాళి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు ఆధ్వర్యంలో స్థానిక కొత్తమ్మతల్లి ఆలయంలో స్థానిక బిజెపి నేతలతో కలిసి అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణా ధికారి వాకచర్ల రాధాకృష్ణ, ఆలయ అర్చకులు కమ్మకట్టు రాజేష్‌లు మోది పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి ఆలయ ప్రాంగణం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెట్ట మన్మధరావు, ఉప్పాడ శ్యామలరావు, బొడ్డేపల్లి దివాకర్, లఖినేని సుధాకర్ పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



జలుమూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండలంలోని జలుమూరు అచ్యుతా పురం, సవిరిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ జె.నాగలక్ష్మి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను ఆమె కూడా వేశారు.జలుమూరు లో 98.5%, అచ్యుతాపురంలో 98%, సవిరిగాంలో 92% నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను నిర్వహించినట్లు వైద్యాధికారులు జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి తాడాల శ్రీకాంత్, వంశీకృష్ణ, పూజారి సుజాత, ప్రసన్నలక్ష్మి, గురునాధరావు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెచ్‌ఎస్‌లు చిన్న రాజులు, బి.ఎం.నాయుడు, సోమేశ్వరరావు పాల్గొన్నారు. ప్రధానంగా మండల అధికారులు బి.మాధవరావు, ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్ దొంపాక వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# డీవార్మింగ్ మాత్రలు పంపిణీ



కంచిలి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : కంచిలి మండల కేంద్రంలో ఎంపియుపి పాఠశాల ప్రభుత్వం చేపడుతున్న కంచిలి పిహెచ్‌సి ఆధ్వర్యంలో విద్యార్థులకు డీవార్మింగ్ (పొట్ట పురుగుల నివారణ) మందులు ఎంపిపి పైల దేవదాసురెడ్డి, పాఠశాల సిబ్బంది పంపిణీ చేపట్టారు.

# స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలి



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : స్వచ్ఛతను ఒక జీవన విధానంగా మార్చడానికి మనందరం సమిష్టిగా కృషి చేయాలని దంత ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొండు నారాయణరావు అన్నారు. మంగళవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అనే ఉద్దేశంతో విద్యార్థులచే గ్రామాల్లో మానవహారం నిర్వహించి స్వచ్ఛభారత్‌కు సంబంధించిన నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది నరేష్, చంద్రశేఖర్, నూర్ మహ్మద్, నీలవేణి పాల్గొన్నారు. అలాగే మండలం నారాయణవలసలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గొద్దు శోభారాణి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు.

# ఈక్రాప్ నమోదులో ఇబ్బందులు తొలగించండి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : వ్యవసాయ భూముల ఈ క్రాప్ నమోదులో రైతులుఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం నమోదు చేయుటకుసహకరించవలసినదిగా మాజీ సీడప్ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి , నర్తు నరేంద్ర యాదవ్ లు కోరారు.పంటల భీమాకు రైతులకు అవసరమైన దస్తావేజులు అందజేయుటలోను తగు రీతిన స్పందించవలసినదిగా ఇచ్ఛాపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున వినతిపత్రం ఉప తహసీల్దారు గురుప్రసాద్‌కి అందజేశారు.గత ప్రభుత్వ హయాంలో రైతులకుసంబందించిన పంటల భీమా పథకం లోప్రభుత్వమే రైతుల తరపున ప్రీమియమ్ చెల్లించి, నష్టపోయిన పంటకు భీమా బరోసా కల్పించింది. ప్రస్తుతం పంటల భీమా ప్రీమియం చెల్లింపు ప్రక్రియ లో స్పష్టమైన విధాన ప్రకటన లేకపోవడం, ప్రీమియం రైతులే చెల్లించాలా? లేక గత విధానంలో ప్రభుత్వం చెల్లిస్తుందా అన్న విషయంలో మీమాంస కొనసాగుతుంది. ప్రభుత్వం తక్షణం పంటల భీమా ప్రీమియం చెల్లింపు అంశాన్ని రైతాంగానికి స్పష్టీకరించవలసినదిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో కారింగి మోహన్ రావు, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందర రెడ్డి, సల్ల దేవరాజు, కేదారిపురం సర్పంచ్ నీలాపు సారధి రెడ్డి, కేసుపురం సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు పాల్గొన్నారు. అలాగే రైతు బజార్ ఏర్పాటు కి చర్యలు వేగవంతం చేయాలని కోరారు.

# వెలుగు చూసిన ఉపాధి అక్రమాలు

## - నెల్లిపర్తి ఎఫ్ఏ గైర్హాజర్ - సైలాడ అదే స్థితి




ఆముదాలవలస, సెప్టెంబర్ 17 : మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అందు లో భాగంగానే ప్రభుత్వం అందించిన నిధులు పారదర్శకంగా ఉన్నది లేనిది పరిశీలించేందుకు సోషల్ ఆడిట్ బృందా న్ని ప్రతి ఏటా నియ మించారు. మంగళవారం సామాజిక తనిఖీల్లో భాగంగా కత్యాచార్యుల పేట, తొగరాం, దూసి, ఎస్ టి వాడ, నెల్లిపర్తి, సైలాడ, తురక పేట, తోటాడ గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఉపాధి పనుల్లో అధికారులు చేతివాటం కారణంగా పలు అక్రమాలు బయటపడ్డాయి. ఇందుకు బాధ్యులుగా ఫీల్డ్ అసిస్టెంట్లను చేస్తూ గ్రామ సభలో తీర్మానం చేశాయి. నెల్లిపర్తి గ్రామంలో గ్రామ సభకు ఫీల్డ్ అసిస్టెంట్ గైర్హాజర య్యారు. సుమారు మూడు లక్షల వరకు బినామీ పేర్లకు మస్టర్లు వేశారని, తన కుటుంబ సభ్యుల పేర్లు అన్ని పనులు వద్ద వేస్తూ వేతనం పొందారని, 2018లో సుంకర కృష్ణ అనారోగ్య కారణంగా మృ తి చెందారు, బంగు కృష్ణ 2021 లో మృతి చెందినప్పటికీ వారి ఇరువురి పేరున మస్టర్లు వేసినట్లు ఆడిట్ అధి కారులు గుర్తించారు. ఇలా గ్రామంలో 2023- 24 ఆర్థిక సంవత్సరం కాను జరిగిన అక్రమాలు బయటపడతాయి అన్న ఉద్దేశంతో సభకు గైర్హాజరయ్యారని ప్రత్యర్థి వర్గం ఆరోపిస్తుంది. అలాగే సైలాడ గ్రామంలో కూడా ఇదే దుస్థితి నెలకొంది. గడిచిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ కనుక ఆ ఫీల్డ్ అసి స్టెంట్ అధికారుల ముందు హాజర య్యా రు. అప్పటికి వచ్చిన ఫిర్యాదుల మేరకు సైలాడ ఫీల్డ్ అసిస్టెంట్ 1,35,000 వరకు అక్రమ మార్గంలో తరలించారని వేతన దారులు వెల్లడించారు. నాలుగు రోజు లుగా ఆడిట్ బృందం గ్రామాల్లో కలియ తిరుగుతూ వేతనదారులను కలిసి వారి వద్ద నుంచి వివరాలు సేకరించారు. ఆ విషయాలను సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే నిల్లిపర్తి గ్రామ సభకు సర్పంచ్, ఎంపిటీసీ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు గైడ్ హాజరు కావడంపై స్థానికులు వారి అక్రమాలపైన అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కత్యాచార్యుల పేటలో 57 పనులకు గాను 63 లక్షల 31392 ఖర్చు చేసి నట్లు వివరించారు అన్ని గ్రామాల్లోనూ డిజిటల్ ప్రజెంట్ల ద్వారా పనికిరాని వారికి మస్తర్లు అందించారని ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది హాజరు కాకపోయినప్పటికీ వారి పేరున మస్టర్ అందించి వారి ఖాతాలో ఆ మొత్తాన్ని జమ చేసినట్లు వివరించారు. తురక పేట డిఆర్పి రామకృష్ణ పత్రికల్లో తప్పుడు రాతలు రాస్తున్నారంటూ సమాచారాన్ని అందిం చేందుకు నిరాకరించారు.

# రైలు నుంచి జారిపడి వ్యక్తికి గాయాలు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండలం లఖందిడ్డి గ్రామ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి రైలు నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తికి గాయాల య్యాయి. వేకువజామున అటువైఉ వెళ్తున్న గ్రామస్తులు రైలు పట్టాల పక్కన గాయాలతో పడి ఉన్న వ్యక్తిని చూసి 108కి సమాచారం ఇవ్వగా టెక్కలి 108 సిబ్బంది దేవాది శ్రీనివాసరావు, మెట్ట సతీష్‌లు గ్రామస్తుల సహకారంతో సుమారు అర కిలోమీటర్ పట్టాలపై మోసుకుంటూ 108లో ఎక్కించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి వచ్చిన 108 సిబ్బందికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఇచ్ఛాపురంలో ఐటిఐ ఏర్పాటు చేయండి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : ఇచ్ఛాపురంలో ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటు చేయాలని 22వ వార్డ్ కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్, పట్టణ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నందికి జానీ కోరారు. ఈమేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మో హన్ నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఆసియా ఫసిఫిక్ కాన్ఫరెన్స్ చైర్మన్‌గా ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టర్ పెడడా అప్పల నాయుడు, సత్యసాయి స్కూల్ కరస్పాండెంట్ భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## దూసి రైల్వే స్టేషన్‌లో

# గాంధీ స్మారక చిహ్నం ఏర్పాటుకు ముందడుగు



ఆమదాలవలస, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : దూసి రైల్వేస్టేషన్‌లో మహాత్మాగాంధీ స్మారక చిహ్నం ఏర్పాటు, స్టేషన్‌ను ఆనుకుని ఉన్న రెండెక రాల స్థలంలో మహాత్మాగాంధీ మరియు క్విట్ ఇండియా ఉద్యమ స్మారక స్థలిగా అభివృద్ధి చేయాలని ఇంటాక్ శ్రీకాకుళం విభాగం ప్రతిపాదిం చింది. ఈ ప్రతిపాదనలను మంగళవారం ఒక సమావేశంలో కేంద్ర మంత్రి మరియు శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ఇంటాక్ సభ్యులు పొన్నాడ రవికుమార్ అందజేయగా, వెనువెంటనే ఆ ప్రతిపాదనలు పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు, వాల్తేరు రైల్వే డివిజన్ డిఆర్ఎం మంత్రి సూచించారు. దూసి రైల్వేస్టేషన్‌ను మూడు నెలల కిందట ఇంటాక్ కన్వీనర్ నూక సన్యాసిరావు, అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాధనాయుడు, సభ్యులు కొమ్ము రమణమూర్తి, పొన్నాడ రవికుమార్‌లు దూసి రైల్వేస్టేషన్‌ను సందర్శించి ప్రతిపాదనలు చేశారు.

# స్వచ్ఛ కొర్లకోట అందరి బాధ్యత




ఆమదాలవలస, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా మంగళవారం స్థానిక కొర్లకోట పంచాయతీలో సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు, ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావుల ఆధ్వర్యంలో స్వచ్ఛ కొర్లకోట స్థానిక హైస్కూల్ నుంచి ర్యాలీ ప్రారంభించి గ్రామస్తులందరికీ అవగాహన కల్పిస్తూ మానవహారం నిర్వహించారు. అందరి భాగస్వా మ్యంతో స్వచ్ఛ ఆమదాలవలస సాధ్య పడుతుందని ఈఓపీఆర్‌డి గోవిందరావు తెలిపారు. గ్రామంలో మహిళా సంఘాలు, పెద్దలంతా బాధ్యత తీసుకుని స్వచ్ఛ కొర్లకోటకు సహకరించాలని ఏపీఎం పైడి కూర్మా రావు సూచించారు. గ్రామ పరిసరాలు జనావాసాల్లో మురికి, చెత్త,పెంట కుప్పలు లేకుండా ప్రతికుటుంబం స్వచ్ఛత పాటిస్తూ స్వచ్ఛ కొర్లకోటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాగర్‌తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, వెలుగు ఐసిడిఎస్, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సమస్థ ఆధ్వర్యంలో మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, అనంతరం ఉమామహేశ్వర ఆలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరున అర్చన, అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం పాల్గొన్నారు. పాతపట్నం మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ ను కట్ చేసి ఐదు మండలాల బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం కోసం ధర్మం కోసం అలుపెరగని నాయకుడు విశ్వ గురువుగా పిలవబడే నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీలో విశేషంగా ప్రజలు సభ్యత్వం తీసుకోవాలని సిరిపురం కోరారు, అనంతరం పాతపట్నం మండల కేంద్రంలో ఆసుపత్రిలో రోగులకు మోడీ జన్మదిన సందర్భంగా పండ్లను పంచారు. ఆసుపత్రి ఆవరణంలో మోడీ పేరున మొక్కలను నాటారు. ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గమ్మ వారు ఆలయంలో నరేంద్ర మోడీ పేరుపైన అర్చన చేయించి ప్రత్యేక పూజలు సిరిపురం చేయించారు. హిరమండలం మండలంలో సత్యసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు తాడేలా భూపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు వి ప్రసాదరావు, కొత్తూరు మండల అధ్యక్షులు సిహెచ్ నరసింహమూర్తి, బూరాడ భాస్కరరావు, బడియాల బాబురావు, ఆసూరి ఉమామహేశ్వరరావు, హిరమండలం మండల అధ్యక్షులు ధర్మారావు, రవి వర్మ, సూర్యనారాయణ, పడాల షణ్ముఖరావు, ఐదు మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

మహారాణిపేట బ్రాంచ్

డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020

ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ వరలక్ష్మి మోడర్న్ రైస్ మిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీమతి ఇజ్జు వరలక్ష్మి, భర్త. శ్రీ రాజ గోపాల రావు, సర్వే నెం.37, దుర్గా గుడి దగ్గర, మెయిన్ రోడ్డు, లావేరు, శ్రీకాకుళం-532407.
2) శ్రీమతి ఇజ్జు వరలక్ష్మి, భర్త. శ్రీ రాజ గోపాల్ రావు, 1-62, లావేరు పెద్ద వీధి, గోవిందపురం, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532407.

హామీదారులు : 1) శ్రీమతి లంకపల్లి ఉమామహేశ్వరి, తండ్రి. శ్రీ గోవింద రావు, డి.నెం.2-121, పెద్ద వీధి, లావేరు, శ్రీకాకుళం-532407.
2) శ్రీ ఇజ్జు పృథ్వి రాజ్, తండ్రి. శ్రీ రాజ గోపాల్ రావు, డి.నెం.1-62, పెద్ద వీధి, గోవిందపురం, లావేరు మండలం, శ్రీకాకుళం-532407.

**విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్ విశాఖపట్నం నుండి మంజూరు చేయబడిన వర్కింగ్ క్యాపిటల్ ఖాతా నెం.75550500000384 & టెర్మ్‌లోన్ ఖాతానెంలు. 75550600001307, 75550600001013.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.05.09.2024** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.03.05.2024** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **రూ.80,42,953.01** పై **(అక్షరాల ఎనభై లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల యాభై మూడు రూపాయల ఒక పైసా మాత్రమే)** మీరు చెల్లింపు చేయు తేది వరకుపైన పేరా 1లో పేర్కొన్న విధంగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తుల వివరములు

ప్రాథమిక ఆస్తి : ఆం.ప్ర, శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, లావేరు గ్రామం నందు సర్వే నెం.37/3 వద్ద గల 2032.80 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్లాబ్డ్ రూమ్ 344.43 చ॥అ॥లు, ఎసిసి రూఫ్ బాల్కనీ : 980.40 చ॥అ॥లు, ఎసిసి రైస్ మిల్ గోడౌన్ 4796.09 చ॥అ॥లుతో గల మిషనరీ మరియు ప్లాంట్, పుస్తక ఋణములు, నిల్వలు తనఖా ఉంచబడినవి.

కొలేటరల్ ఆస్తి : మొత్తం భూమి మరియు భవనం ఇప్పటికే ఉన్న మరియు / లేదా దాని పై ఈజిమెంటరీ మరియు సులభంగా నిర్మించబడినవి దిగువ చూపబడిన ఎ-షెడ్యూల్ నందు చూపబడినవి.

షెడ్యూల్-ఎ : ఆం.ప్ర, శ్రీకాకుళం జిల్లా, రణస్థలం సబ్-జిల్లా, లావేరు మండలం, లావేరు గ్రామం, లావేరు పంచాయితీ వద్ద గల సర్వే నెం.37/3 నందు విస్తీర్ణం 2032.80 చ॥గ॥లు లేదా 1707.552 చ॥అ॥లులోని కొలతలు తూర్పు నుండి పడమర 26.7 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 12.9 అ॥లు, మొత్తం 344.43 అ॥లుతో ఆర్‌సిసి స్లాబ్డ్ రూమ్, కొలతలు తూర్పు నుండి పడమర 76 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 12.9 అ॥లు, మొత్తం 980.40 అ॥లులోని బాల్కనీతో ఎసిసి రూఫ్, కొలతలు తూర్పు నుండి పడమర 102.7 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 46.7 అ॥లు, మొత్తం 4796.09 అ॥లుతో ఎసిసి రైస్ మిల్ కమ్ గోడౌన్ **శ్రీమతి ఇజ్జు వరలక్ష్మి గారికి** చెందినది. స్థలం హద్దులు : **ఉత్తరం** : రాస్తా, **దక్షిణం** : లంకపల్లి సత్యం గారి భూమి, **తూర్పు** : ఇనకోటి చిన్న గారి భూమి, **పడమర** : రాస్తా. **అమ్మకం దస్తావేజు నెం.2044/2018, తేది.17.07.2018 ప్రకారం శ్రీమతి ఇజ్జు వరలక్ష్మి గారి పేరున కలదు.**

తేది : 17.09.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

18-9pg10.qxd:18-9pg10.qxd 1/1/02 5:44 AM Page 1






# ఓటమి ఎరుగని కెప్టెన్స్

## రోహిత్, ధోనీకి సాధ్యం కాని ఫీట్లు

### ఐపిఎల్‌లో ప్రత్యేక రికార్డు వీరి సొంతం

**ఢిల్లీ:** ప్రపంచంలో అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్‌లలో ఒకటైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కొన్ని సార్లు ఈ లీగ్‌లో ఒక్క బంతి, ఒక్క పరుగు, ఒక్క క్యాచ్ కూడా మ్యాచ్ ఫలితాలను మార్చేస్తుంటాయి. మరి అలాంటి టోర్నీలో ఓటమి ఎరుగని కెప్టెన్‌లు కూడా ఉన్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలో అత్యుత్తమ కెప్టెన్‌లుగా గుర్తింపు పొందిన రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనికి కూడా సాధ్యం కాని ఫిట్‌ని సాధించిన కెప్టెలు ఉండటం విశేషం. వీరిలో నికోలస్ పూరన్, సూర్యకుమార్ యాదవ్, రాస్ టేలర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్‌లుగా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. దీంతో ఐపీఎల్‌లో తమ కంటూ ప్రత్యేక రికార్డును సొంతం చేసుకున్నారు. అటువంటి ఓటమి ఎరుగని కెప్టెన్లలో భారత్ స్టార్ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ ఒక్కడు. ప్రస్తుతం సూర్యకుమార్ టీమిండియా టీ20 కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. టీ20ల్లో మొదటి ర్యాంకుల్లో కొనసాగుతున్న ఈ యంగ్ ప్లేయర్ అంతకు ముందు 2023 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ జట్టుకు కెప్టెన్సీ చేసే అవకాశం వచ్చింది. గతంలో రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేని సమయంలో సూర్య కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఇక సూర్య నాయకత్వం వహించిన మ్యాచ్‌లలో ముంబాయి జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ తన స్ట్రాటజీలతో కాకుండా బ్యాట్‌తో జట్టుకు విజయం అందించాడు.

అలా ఈ గెలుపుతో సూర్యలో మంచి కెప్టెన్ ఉన్నాడనేది రుజువైంది. దీంతో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా ఓడిపోని జాబితాలో సూర్య చేరాడు. అలాగే న్యూజిలాండ్ లెజెండరీ క్రికెటర్ రాస్ టేలర్ కూడా కెప్టెన్‌గా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఓటమి ఎరుగడు. 2013 ఐపీఎల్ సీజనులో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఒకే ఒక్క మ్యాచ్లో టేలర్ పూణె వారియర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ మ్యాచ్‌లో పూణె వారియర్స్ గెలిచింది. టేలర్ ప్రశాంతంగా, అపార అనుభవంతో జట్టును నడిపించాడు. ఐపీఎల్‌లో బలమైన చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధించాడు. ఒక గేమ్‌కు మాత్రమే కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, అతని తెలివైన, సమయానుకూల నిర్ణయాలు జట్టు విజయానికి తోడ్పడింది. ఇక వెస్టిండీస్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ నికోలస్ పూరన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో హార్ట్ హిట్టర్‌గా గుర్తింపు పొందాడు. ఈ విధ్వంసకర బ్యాటర్‌కి 2024 ఐపీఎల్ సీజన్‌లో కెప్టెన్సీ చేసే అవకాశం కూడా లభించింది. లక్నోపూర్ జెయింట్స్‌కు కేవలం ఒక మ్యాచ్‌కు కెప్టెన్‌గా వ్యవహించారు. ఈ మ్యాచ్‌లో లక్నో జెయింట్స్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. పూరన్ కెప్టెన్సీ కూడా అతడి బ్యాటింగ్ మాదిరిగానే దూకుడుగా, వ్యూహాత్మకంగా ఉంది. ఒక్క మ్యాచ్‌లోనే ఒత్తిడిని తట్టుకుని జట్టును సమర్థవంతంగా నడించగలనని పూరన్ నిరూపించాడు.

## చెస్ ఒలింపియాడ్‌లో తొలి సారి..
## టాప్-5లో భారత్
# గ్రాండ్ మాస్టర్లు

**ఢిల్లీ:** చరిత్రలో తొలిసారి ఇద్దరు భారత్ గ్రాండ్ మాస్టర్లు లైవ్ చెస్ ర్యాంకింగ్స్‌లో టాప్-5లో చోటు దక్కించుకున్నారు. చెస్ ఒలింపియాడ్‌లో తజా ప్రదర్శనల అనంతరం ఎ అర్జున్, డి గెకేశ్ లైవ్ ర్యాకింగ్స్‌లో నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. అర్జున్ ఖాతాలో 2788.1 పాయింట్లు ఉండగా, గుకేశ్ ఖాతాలో 2775.2 పాయింట్లు ఉన్నాయి. ఇక 2832.3 పాయింట్లతో మాగ్నస్ కార్లసన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. లైవ్ ర్యాంకింగ్స్ అనేవి రియల్ టైమ్‌లో అప్‌డేట్ అయ్యే రేటింగ్స్. ఫిడే నెలాఖరుల్లో ప్రచురించే రేటింగ్‌కు వీటికి వ్యతస్యాసం ఉంటుంది. కాగా బుడాపెస్ట్ వేదికగా జరుగుతున్న చెస్ ఒలింపియాడ్-2024ల పాల్గొంటున్న భారత్ చెస్ ప్లేయర్లు వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఈ టోర్నీలో భారత్ పురుషులు, మమిఇళల జట్టు 3-1తో ఆతిధ్య హంగేరిని ఓడించింది. ఈ టోర్నీలో అర్జున్ వరుసగా ఆరో విజయాన్ని నమోదు చేయగా, రిచర్డ్‌తో జరిగిన గేమ్‌ను గుకేవ్ డ్రాగా ముగించాడు. మహిళల జట్టు 2.5-1.5 తేడాతే ఆర్మేనియాపై విజయం సాధించింది.



## మహిళల టి20లో.. పాక్ ఘోర ఓటమి

### 10 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా చేతిలో పాకిస్థాన్ మహిళా జట్టు ఘోర ఓటమి పాలైంది. స్వదేశంలో జరిగిన మహిళల టీ20 మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టుకు చుక్కెదురైంది. ముల్తాన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 10 పరుగుల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. తజ్మిన్ బ్రిటన్ 56 పరుగులతో నాటౌట్‌గా అర్ధ సెంచరీ చేసి రాణించింది. సూన్ లస్ 27 పరుగులు, క్లోట్రైయాన్ 15 పరుగులతో నాటౌట్‌గాను, మారిజన్ కాప్ 14 పరుగులు, లారా వోల్వార్ట్ 11 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో సదియా ఇక్బాల్ 3 వికెట్లు, నిదా దార్ ఒక వికెట్‌ను పడగొట్టారు అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 47 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి ఓటమికి బీజాన్ని వేసుకుంది. అలియా రియాజ్ 52 పరుగులతో నాటౌట్‌గాను, కెప్టెన్ ఫతిమా సనా 37 పరుగులుతో నాటౌట్‌గా ఆచితూచి వ్యవహరించారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడినప్పటికీ పాక్‌కు ఓటమి తప్పలేదు. ఆ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికి 5 వికెట్ల నష్టానికి 122 పరుగులు మాత్రమే చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో మారిజన్ కాప్ 2 వికెట్లు, తుమి సెఖూఖునే 2 వికెట్లు పడగొట్టగా, శేషని నాయుడు ఒక వికెట్‌ను తీసుకుని పాకిస్థాన్‌ను దెబ్బకొట్టారు. పాకిస్థాన్ బ్యాటర్లలో గుల్ ఫెరోజా ఒక్క పరుగుకూడా చేయలేక పోయింది. అలాగే మిగిలిన మునీబా అలీ 6 పరుగులు, సదాఫ్ షమాస్ 2 పరుగుల, సిద్రా అమీన్ 4 పరుగులతో సింగిల్ డిజిట్‌కే పరిమితం కాగా, నిదా దార్ 16 పరుగులతో విఫలమయ్యారు. కాగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం దక్షిణాఫ్రికా మహిళా క్రికెట్ జట్టు పాక్‌లో పర్యటిస్తోంది. తొలి టీ20లో గెలుపుతో దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యానికి చేరింది. పాకిస్థాన్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టీ20 ఈ నెల 18న ముల్తాన్ వేదికగా జరగనుంది.



## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్

### ఫైనల్స్‌లో 1-0తో చైనా ఓటమి

**ఢిల్లీ:** భారత్ హాకీ జట్టు చరిత్ర సృష్టించింది. ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీ-2024 విజేతగా భారత్ నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్లో చైనాను 1-0 తేడాతో ఓడించిన భారత్ హాకీ జట్టు వరుసగా రెండోసారి టైటిల్‌ను మద్దాడింది. ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన తుది పోరులో చివరి క్వార్టర్‌లో గోల్ కొట్టిన జుగ్రాజ్ సింగ్ టీమిండియాను ఛాంపియన్‌గా నిలిపాడు. తొలి మూడు క్వార్టర్స్‌లోనూ ఇరు జట్ల డిఫెండర్లు అద్భుతమైన ప్రదర్శన కనపరిచారు. మూడు క్వార్టర్లు ముగిసే సరికి భారత్-చైనా జట్లు కనీసం ఒక్క గోల్ కూడా సాధించలేకపోయారు. చివరికి నాలుగో క్వార్టర్ 51వ నిముషంలో డిఫెండర్ జుగ్‌రాజ్ సింగ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో భారత్‌కు విజయాన్ని అందించాడు. కాగా, టీమిండియా ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీని సొంతం చేసుకోవడం ఇది 5వ సారి కావడం విశేషం. ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీ-2011, 2016, 2018, 2021 టోర్నమెంట్లలో భారతనవిజేతగా నిలిచింది. కాగా చైనా ఫైనల్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. టోర్నీ చరిత్రలోనే తొలిసారిగా అత్యుత్తమంగా ఫైనల్‌కు చేరింది. ఇక భారతన గ్రూప్ దశలో జపాన్‌ను 51 తేడాతో ఓడించింది. చైనాను 30, మలేషియాపై 81, దక్షిణ కొరియాను 31, చిరకాల ప్రత్యర్థి, దాయాది పాకిస్థాన్‌పై ఉత్కంఠ పోరులో 21 తేడాతో విజయం సాధించింది. అలాగే సెమీ ఫైనల్స్‌లో దక్షిణ కొరియాపై 41 తేడాతో భారత్ జట్టు గెలుపొందింది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని జట్టు చరిత్రలో తొలిసారిగా వరుసగా బ్యాక్ టు బ్యాక్ ఎడిషన్స్‌లో టైటిల్‌ను నిలబెట్టుకుంది.

## మహిళా విజేతలకు పురుషులతో
# సమానంగా ప్రైజ్‌మనీ
### ఐసిసి చరిత్రాత్మక నిర్ణయం




**ఢిల్లీ:** మహిళల టోర్నమెంట్లకు సంబంధించిన విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీ విషయంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పురుషులతో సమానంగా మహిళా టోర్నీల్లోనూ ప్రైజ్‌మైనీని అందచేయనుంది. అక్టోబరు నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా జరిగే ఐసిసి మహిళల టీ20 ప్రంచ కప్-2024 నుండి ఈ నిర్ణయాన్ని అమలు చేయనుంది. దీంతో ప్రధాన టీమ్ క్రీడల్లో లింగ వివక్ష లేకుండా సమాన ప్రైజ్ మనీ అందిస్తున్న క్రీడగా క్రికెట్ నిలిచిందని ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. యుఏఈలో జరిగే మహిళల టీ20 వరల్డ్ కప్-2024 విజేతకు ప్రైజ్ మనీ కింద 2.34 మిలియన్ల డాలర్లు (19.60 కోట్ల రూపాయలు) గతంతో పోల్చితే ఇది 134 శాతం ఎక్కువ. గతంలో టీ20 ప్రపంచ కప్ విజేతకు 1 మిలియన్ డాలర్లు (8.37 కోట్ల రూపాయలు) చొప్పున ప్రైజ్ మనీగా ఇచ్చేవారు. అలాగే వీరితో పాటు, తాజా నిర్ణయంతో రన్నరప్ టీమ్‌కు కూడా 1.17 మిలియన్ డాలర్లు (9.80 కోట్ల రూపాయలు) ప్రైజ్ మనీ దక్కనుంది. ఇక సెమీ ఫైనల్లో ఓడిన జట్లకు 225 శాతం మేర పెంచగా, గతంలో 210,000 డాలర్లు ఉండగా, ఇప్పుడది 675,000 డార్లకు చేరుకుంది. కాగా మెగా టోర్నీలో సెమీ ఫైనల్స్‌కు చేరని 6 జట్లకు 31,154 డాలర్ల చొప్పున ప్రైజ్ మనీ అందనుంది. మహిళల క్రికెట్ ఆదరణ పెచాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐసిసి వెల్లడించింది.

# వాణిజ్యం

# పిఎన్ గాడ్గిల్ సాలిడ్ లిస్టింగ్ భేష్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** జ్యుయెల్లరీ రిటైల్ చైన్ పిఎన్ గాడ్గిల్ జ్యుయెల్లర్స్ లిమిటెడ్ మార్కెట్లోకి సాలిడ్ ఎంట్రీ ఇచ్చింది. ఇష్యూ ధర రూ.480 కాగా, 74 శాతం ప్రీమియంతో మార్కెట్లో లిస్టయ్యింది. బిఎస్ఇలో 73.75 శాతం లాభంతో రూ.834 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించింది. తర్వాత 75.79 శాతం లాభంతో రూ.843.80కి చేరింది. అటు ఎన్ఎస్ఇలోనూ 72.91 శాతం లాభంతో రూ.830 వద్ద లిస్టయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.10,950.98 కోట్లకు చేరింది. మొత్తం రూ.1100 కోట్లు సమీకరించేం దుకు ఐపిఒకు వచ్చిన పిఎన్ గాడ్గిల్ జ్యుయెల్లర్స్ ఐపిఒలో భాగంగా ధరల శ్రేణిని రూ.456-480గా నిర్ణయించింది. కనీసం 31 షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అంటే గరిష్ట ధర వద్ద ఒక్కో లాట్ కొనుగోలు ధర రూ.14,880 అవుతుంది. అంటే దాదాపు రూ.15వేలు వెచ్చించి షేర్లు కొన్నవారికి మంచి ప్రతిఫలం ఇచ్చింది. లిస్టింగ్ ధర రూ.830తో ఒక్కో లాట్‌ను గుణిస్తే రూ.25,730 అవుతుంది. అంటే దాదాపు ఒక్కో లాట్‌పై రూ.11వేలు ప్రతిఫలం వచ్చినట్లైతే లెక్క. ఐపిఒలో భాగంగా రూ.850 కోట్ల తాజా షేర్లను రూ.250 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా కంపెనీ విక్రయించింది. 59.41 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఐపిఒలో భాగంగాసమీకరించిన నిధుల్లోకొంతభాగం మహారాష్ట్రలో 12 కొత్త స్టోర్ల ఏర్పాటుకు వినియోగించనుంది. ఇంకొంత మొత్తాన్ని రుణాలు తీర్చేందుకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకూ వాడుకోనుంది. పిఎన్‌జి బ్రాండ్‌తో బంగారం, వజ్రాభరణాలు విక్రయించే ఈ సంస్థకు దేశవ్యాప్తంగా సుమారు 39 రిటైల్ స్టోర్లు ఉన్నాయి. ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు నిర్వహిస్తోంది.




## ట్రాఫిక్సోల్ ఐటిఎస్ ఐపిఒ వాయిదా




**ముంబై, సెప్టెంబర్ 17:** ఇటీవలి కాలంలో వరదలా వస్తున్న అనేక కంపెనీల ఐపిఒలతో చాలా జాగ్రత్తగా ఉండాలని సెబి కూడా ఇటీవలి కాలంలో హెచ్చరించిన విషయం విదితమే. ప్రస్తుతంబిఎస్ఇ ఒక కంపెనీ ఐపిఒను వాయిదా వేయడతో దలాల్ స్ట్రీల్ వ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతోంది. అనాలోచితంగా ఐపిఒలపై గుడ్డిగా బెట్టింగ్ వేస్తున్న ఇన్వెస్టర్లకు ఇది నిజంగా పెద్ద కనువిప్పని చెప్పుకోవచ్చు. ట్రాఫిక్సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ మంగళవారం బిఎస్ఇ లిస్టింగ్‌ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలను పరిష్కరించే వరకు వాయిదా వేసినట్లు బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ స్పష్టం చేసింది. అలాగే తాజా ఇష్యూ ద్వారా వచ్చిన డబ్బును కంపెనీ వినియోగించుకోవడానికి ప్రస్తుతం అనుమతిలేదని తేల్చి చెప్పింది. ఎన్ఎమ్ఇ కేటగిరీలో వస్తున్న ఈ ఐపిఒపైజాగ్రత్తగా మారిన బిఎస్ఇ చివరి నిమిషంలో నిధుల వినియోగాన్ని నిషేధించింది. వాస్తవానికి ఈఐపిఒ మార్కెట్లోకి గ్రాండ్‌ఎంట్రీ ఇవ్వాల్సి ఉంది. కంపెనీపై వచ్చిన ఫిర్యాదులు పరిష్కరింపబడే వరకు ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలో జమచేయాలని బిఎస్ఇ ఆదేశించింది. వాస్తవానికి గ్రేమార్కెట్లో 135 శాతం ప్రీమియం పలకడంతో ఇన్వెస్టర్లు తొలి రోజునే మల్టీ బ్యాగర్ రాబడులను ఆశించారు. కానీ లిస్టింగ్ పోస్ట్‌పోన్ చేసినట్లు వార్త వెలువడిన తర్వాత ప్రీమియం సున్నాకు పడిపోయింది. ఐపిఒలో బెట్టింగ్‌వేసి షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లు ప్రస్తుత పరిణామాలతో ఆందోళనచెందుతున్నారు. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.44.87 కోట్లను సమీకరించాలని లక్ష్యంతో ఇష్యూని ప్రారంభించింది. దీనిలో భాగంగాపెట్టుబడిదారులకు సెప్టెంబర్ 10-12వరకు సబ్‌స్క్రిప్షన్ అవకాశాన్ని కల్పించింది. ఇందుకోసం పూర్తిగా 64.10 లక్షల తాజా ఈక్విటీషేర్లను కంపెనీ జారీచేసింది. లాట్ పరిమాణాన్ని 2000షేర్లుగా ఉంచిన కంపెనీ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.65-70గా ప్రకటించింది. మూడు రోజులబిడ్డింగ్ సమయంలో ఇష్యూ మొత్తం 345.65 సార్లు సాలిడ్ సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఈక్రమంలో రిటైల్ పోర్షన్ 317.66 రెట్లు, నాన్ ఇన్స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగందాదాపు 700 సార్లు, క్యూఐబి భాగం 129.22 సార్లు బిడ్‌లను అందుకుంది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.12.75 కోట్లను అందుకుంది.

## పాత విమానాలకు ఎయిరిండియా కొత్త హంగులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** ప్రపంచ విమానయాన సంస్థల్లో అగ్రగామిగా ఎదగాలని చూస్తున్న దేశీయ ఎయిర్‌లైన్ సంస్థ ఎయిరిండియా తన పాత విమానాలను విలాసవంతమైన సీట్లు, ఆధునిక లైట్లు, ఇతర సదుపాయాలతో అప్‌గ్రేడ్ చేయడానికి సిద్ధమైంది. 67 పాత విమానాలను అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమాన్ని తాజాగా ప్రారంభించింది. దీని కోసం దాదాపు రూ.3,350 కోట్లను కేటాయించింది. మొదట 27 నారో బాడీ ఎయిర్‌బస్ ఎ320నియో విమానాలతో ప్రారంభించి, తర్వాత 40 వైడ్ బాడీ బోయింగ్ విమానాలను అప్‌గ్రేడ్ చేస్తారు. తన ప్రయాణి కులకు మెరుగైన సేవలు అందిం చడమే లక్ష్యంగా విడతల వారీగా విమానాలను అప్‌గ్రేడ్ చేసే పనిని మొదలు పెట్టింది. సీట్లు, కార్పెట్ లు, కర్టెన్‌లు, అప్‌హోల్‌స్టరీలు, ఇతర క్యాబిన్ ఇంటీరియర్స్‌ను ప్రయాణికులకు మరింత మెరుగైన ప్రయాణ అనుభవాన్ని ఇచ్చే విధంగా మారుస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగు నారోబాడీ విమానాలను అప్‌గ్రేడ్ చేసే అవకాశం ఉంది. 2025 మధ్య నాటికి పూర్తి నారోబాడీ ఫ్లీట్ అప్‌గ్రేడ్ పూర్తవుతుంది. మొదటగా ఎ320 నియో ఎయిర్‌క్రాఫ్ట్‌ను అప్‌గ్రేడ్ చేసే పనిని ప్రారంభించారు. దీనిలో బిజినెస్ క్లాస్‌లో ఎనిమిది లగ్జరీ సీట్లు, ప్రీమియం ఎకానమీలో 24 అదనపు లెగ్‌రూమ్ సీట్లు, ఎకానమీలో 132 సౌకర్యవంతమైన సీట్లు, విశాలమైన లెగ్‌రూమ్, ఆధునిక లైటింగ్ ఛార్జింగ్ కోసం యుఎస్‌బి పోర్ట్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఎయిరిండియా తన 40 పాత వైడ్‌బాడీ బోయింగ్ 787, 777 విమానాల ఇంటీరియర్‌లను పూర్తిగా అప్‌గ్రేడ్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. అంతా అనుకున్నట్లు జరిగితే, మొదటి వైడ్‌బాడీ ఎయిర్‌క్రాఫ్ట్ 2025 ప్రారంభంలో అప్‌గ్రేడ్ పనులు ప్రారంభించవచ్చు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో ఓ వైపు ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించినప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి వంటి షేర్ల అండతో సూచీలు స్వల్పంగా లాభపడ్డాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 83వేల ఎగువన, నిఫ్టీ 25,400 స్థాయి ఎగువన రికార్డు గరిష్టాల వద్ద ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 83,084.63 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత కాసేపు నష్టాల్లోకి జారుకున్నా, తిరిగి కోలుకుంది. ఇంట్రాడేలో 82,866.68-83,152.41 మధ్య చలించిన సూచి, చివరికి 90 పాయింట్లు లాభపడి 83,079.66 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 34.80 పాయింట్ల లాభంతో 25,418.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.75గా ఉంది. భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, మహీంద్రాఅండ్ మహీంద్రా, టైటాన్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా లాభ పడ్డాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, ఐటిసి, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.26 డాలర్లు, బంగారం ఔన్సు ధర 2601.70 డాలర్ల వద్ద ట్రేడయింది.



## తగ్గిన ఎగుమతులు, పెరిగిన వాణిజ్య లోటు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** దేశం నుంచి వస్తువుల ఎగుమతులు ఆగస్టు నెలలో క్షీణించాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 9.3 శాతం మేర పడిపోయాయి. గతేడాది ఇదే సమయంలో 38.28 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు ఈ యేడాది 34.71 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం సంబంధిత డేటాను విడుదల చేసింది. అదే సమయంలో దిగుమతులు 3.3శాతం మేర పెరిగాయి. గతేడాది ఆగస్టులో 62.3 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు ఈ సారి 64.36 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఎగుమతులు, దిగుమతుల మధ్య అంతరం కారణంగా వాణిజ్య లోటు 29.65 బిలియన్ డాలర్లకు పెరిగింది.



## 2% దిగువకు టోకు ద్రవ్యోల్బణం

**ముంబై, సెప్టెంబరు 17:** నాలుగు నెలల్లో మొదటిసారిగా ఆగస్టులో టోకు ద్రవ్యోల్బణం 2శాతం దిగువకు పడిపోయిందని మంగళవారం విడుదలైన డేటాలో వెల్లడైంది. కమోడిటీ, ఆహార ధరల్లో తగ్గుదల కారణంగా ఇది సాధ్యమైనట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 17న విడుదల చేసిన గణాంకాల ప్రకారం భారత దేశ టోకు ద్రవ్యోల్బణం జులైలో 2.04శాతంతో పోలిస్తే ఆగస్టులో 1.31 శాతానికి తగ్గింది. ముఖ్యంగా క్రూడాయిల్ ధరలు ప్రస్తుత స్థాయిల వద్ద స్థిరంగా ఉంటే ఈ తగ్గుదల ధోరణి మరికొంత కాలం కొనసాగుతుందని సంబంధిత వర్గాల వారు భావిస్తున్నారు. బ్రెంట్ క్రూడాయిల్ ధరలు మూడేళ్ల కనిష్ట స్థాయి 70 డాలర్లకు చేరువలో ఉన్నాయి. ముడి చమురు ధరలు ఎక్కువ కాలం పాటు తక్కువగా ఉన్నట్లయితే ప్రభుత్వ ఆర్థిక గణనలకు అంత రాయం కలిగించవచ్చు. మరోవైపు వినియోగదారుల ద్రవ్యోల్బణం 3.6శాతం నుంచి 3.65 శాతానికి కొద్దిగా పెరిగింది. కూరగాయలు, పప్పులు, తృణధాన్యాల ధరలు స్వల్పంగా పెరగడం వల్ల ఇది కొంత పెరిగింది. అలాగే సేవా ద్రవ్యోల్బణం పెరుగుదల కూడా దీనికి దోహదపడింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.